
జూన్ - 2018 రూ.15/-

THE LARGEST CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY

# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక



నవయుగ వైతాళికుడు

## కందుకూరి వీరేశలింగం

శత వర్ధంతి


(27.05.1919 - 27.05.2018)

## నూతన విద్యా సంవత్సర శుభాకాంక్షలు

## ఆర్థికశాఖ మంత్రితో



పిఆర్‌సి కమిటీ, అరియర్స్‌కై జెఏసి చర్చలు



హామీ పత్రాల టీచర్ల సమస్య గురించి యుటియఫ్, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు

## ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శితో



పిఆర్‌సి అరియర్స్‌కై జెఏసి చర్చలు



సిఎఫ్ఎంఎస్ సమస్యలపై యుటియఫ్, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు

## విద్యాశాఖ ముఖ్యకార్యదర్శితో




అక్రమ బదిలీలు, ఇతర సమస్యలపై యుటియఫ్, పిడిఎఫ్



మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలపై యుటియఫ్, పిడిఎఫ్





ఐటిడిఏ టీచర్ల, సిఆర్‌టిల సమస్యలపై ఐటిడిఏ డైరెక్టర్‌తో ప్రాతినిధ్యం చేస్తున్న యుటియఫ్, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు





మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలపై పాఠశాల విద్యా కమీషనర్‌తో ఏపిఎంఎస్‌టిఎఫ్, యుటియఫ్ & పిడిఎఫ్ ఎమ్మెల్సీలు

# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

జూన్ - 2018

సంపుటి-44 సంచిక : 06



## సంపాదక వర్గం

టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు
ప్రధాన సంపాదకులు

| | |
|---|---|
| షేక్ సాబ్జీ | సంపాదకవర్గ సభ్యులు |
| పి.బాబురెడ్డి | సంపాదకవర్గ సభ్యులు |
| సిహెచ్.శ్రీహరి | సంపాదకవర్గ సభ్యులు |
| కె.నాగమల్లేశ్వరరావు | సంపాదకవర్గ సభ్యులు |


ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం-అంతర్జాతీయం | - 04 |
| కందుకూరి వీరేశలింగం | - 05 |
| మోడీ పాలనలో పెట్రో మంటలు | - 07 |
| ఇన్‌కంటాక్స్ ఈ-ఫైలింగ్ | - 08 |
| సమగ్ర శిక్షా అభియాన్ | - 09 |
| ఆడపిల్ల (కథ) | - 11 |
| ట్రంప్ జిత్తులమారి తనంతో... | - 13 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | - 15 |
| ప్రశ్నోత్తరాలు | - 19 |
| ఫ్యాప్టో నిరసనలు - ధర్నాలు | - 20 |
| పిఎఫ్ చెల్లింపులకై జిల్లా ... | - 23 |
| సదస్సులు - సమావేశాలు | - 27 |
| సమస్యలపై ప్రాతినిధ్యాలు | - 32 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 34 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ 650-00 |
| సం॥ చందా | : | ₹ 150-00 |
| విడిప్రతి | : | ₹ 15-00 |

Union Bank online
A/c No.346402010025027
IFSC Code : UBIN0534641



**ఐక్య ఉపాధ్యాయ**
యుటిఎఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 9494112533
: 0866-2973763
Website : www.aputf.org.
E-mail : ikyopadhyaya1975@gmail.com


# బడిగంట మళ్లీ మోగింది

నూతన విద్యాసంవత్సరము ప్రారంభం అయింది. మరొక కొత్తతరం సమాజ నిర్మాణానికి వేస్తున్న తొలి అడుగు మొదలవుతోంది. భావి జీవితానికి పునాది కోసం నవతరం ఉత్సాహంగా పాఠశాలలోకి అడుగిడబోతుంది.

నిజంగా పిల్లలు ఉత్సాహభరితంగా చదువుకొనే వాతావరణం పాఠశాలల్లో వుందా? అనేది ప్రశ్న. ఆడుతుపాడుతూ స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్యావ్యాసంగం కొనసాగాల్సిన ప్రభుత్వ పాఠశాలలు భౌతిక వసతుల లేమితో కునారిల్లుతున్నాయి. మరొకవైపు కార్పొరేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మార్కుల కోసం, తమ గ్రేడుల కోసం జరుగుతున్న ఆనారోగ్య పోటీల్లో విలవిలాడి రాలిపోతున్నారు. పిల్లల మానసిక, శారీరక వికాసానికి తోడ్పాటునందించాల్సింది పాఠశాల స్థాయిలోనే. ఆ విధమైన తోడ్పాటునందించడంలో ముఖ్య భూమిక పోషించాల్సిన వాళ్ళు ప్రభుత్వం, ఉపాధ్యాయులు, సమాజం. ఈ ముగ్గురు పాఠశాల మనది, పిల్లలు మన ఆశాజ్యోతులు అనే భావంతో స్పందించాల్సి వుంటుంది. ముగ్గురులో ఏ ఒక్కరు బాధ్యత విస్మరించినా వికసించాల్సిన పుష్పాలు ఒడలిపోయే ప్రమాదం వుంది. పాఠశాలల అభివృద్ధికోసం కాకిలెక్కలు కాదు కావాల్సింది, వాస్తవికంగా ఎన్ని నిధులు కేటాయిస్తున్నావో ప్రభుత్వం ఆలోచించాలి. ప్రభుత్వాలు ఆ ఆలోచనలనుండి పక్కకు వెళితే నిలదీయాల్సింది సమాజమే. పాఠశాలలు సమాజంలో అంతర్భాగమని, వాటి అభివృద్ధితోనే సమాజ అభివృద్ధి ముడిపడి ఉందని ప్రతి ఒక్కరూ గమనించాలి.

ఆత్మ స్థైర్యంతో పాఠశాలలో అడుగిడే అవకాశం ఉపాధ్యాయులకు కల్పించాల్సింది ప్రభుత్వమే. పాఠశాలలు పున:ప్రారంభమైన రోజే పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉన్నాయో లేవో, ఈ సంవత్సరమైనా బోధనేతర పనులనుండి విముక్తి లభిస్తుందా! పాఠశాలలో అశాస్త్రీయ కార్యక్రమాలు చేపట్టాల్సిన ఖర్మ తప్పుతుందా లేదా?, పరీక్షలు సక్రమంగా జరుగుతాయా, తదితర ఆలోచనలతో ఉపాధ్యాయులు పాఠశాలలోకి అడుగిడితే విద్యార్థులకు అందించాల్సిన బోధన సక్రమంగా ఎలా అందుతుంది?

ఏది ఏమైనా పాఠశాలల మనుగడతోనే ఉపాధ్యాయుల సంక్షేమం ముడిపడి వుంది. ప్రభుత్వంలో చిత్తశుద్ధి లోపించినా సమాజాన్ని చైతన్య పరుచుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని నిలదీద్దాం. అందుకొరకు పాఠశాలపై సమాజానికి నమ్మకం కలిగిద్దాం.

విద్యార్థుల నమోదు తక్షణ కర్తవ్యంగా తీసుకుందాం. ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రులు ఆకర్షితులయ్యే విధంగా వారిని వ్యక్తిగతంగా కలిసి వివరిద్దాం. విద్యార్థులను యంత్రాలుగా కాకుండా వారిలో సమగ్ర వికాసాన్ని కల్పించేది ప్రభుత్వ పాఠశాలలే అనే నమ్మకాన్ని కలిగిద్దాం.

పిల్లల కేరింతలతో పాఠశాలలు కళకళ లాడాలి. ప్రశ్నించే తత్వం విద్యార్థులలో పెంపొందించాలి. పాఠశాల నుండి వెళ్ళేటప్పుడు కాదు, పాఠశాలకు వచ్చేటప్పుడు పిల్లల ముఖాలలో ఆనందం తొణికిసలాడే విధంగా పాఠశాలలను తయారు చేద్దాం.

పాఠశాలకు ప్రధాన కేంద్రం విద్యార్థులు, ఆ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి మన లోపం లేకుండా మనవంతు కృషి చేద్దాం. కార్యోన్ముఖులై కదలండి, కదిలించండి.

*నూతన విద్యా సంవత్సర శుభాకాంక్షలతో....*

# జాతీయం అంతర్జాతీయం




**సిహెచ్.శ్రీహరి**
ఐక్యఉపాధ్యాయ
సంపాదకవర్గ సభ్యులు


### హోంవర్క్ ఇస్తే తీవ్ర చర్యలు

### - మద్రాస్ హైకోర్టు ఆదేశాలు

దేశంలో అన్ని పాఠశాలల్లో 1,2 తరగతి విద్యార్థులకు హోంవర్క్ ఇవ్వడాన్ని నిషేధించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మద్రాస్ హైకోర్టు ఆదేశించింది. కోర్టు ఆదేశాలను పాటించాలని, వెంటనే అన్ని పాఠశాలలకు సర్క్యులర్‌లు జారీ చేయాలని తెలిపింది. స్కూల్ బ్యాగ్ మోత తగ్గించే విధంగా స్కూల్ బ్యాగ్ పాలసీ తీసుకురావాలని కూడా సూచించింది. యం.పురుషోత్తమన్ దాఖలు చేసిన పిటీషన్‌పై జస్టిస్ కిరుబరన్ ఇచ్చిన పై తీర్పులో "పిల్లలు దేశ సంపద. వారిని తగిన విధంగా అభివృద్ధి పర్చాలి. వయస్సుకు తగిన విద్యనందించాలి. ఎన్‌సిఇఆర్‌టి నిర్దేశించిన సబ్జెక్టులు మినహా అనవసరమైన ఏ సబ్జెక్టులనైనా విద్యార్థులపై రుద్దే ప్రయత్నం చేస్తే వారి మనస్సుల పైనా, ఆరోగ్యంపైన ప్రభావం చూపుతుంది. వారి మనస్సులో భయం, ఆతృత, ఒత్తిడి నెలకొంటాయి. 2018-19 విద్యా సంవత్సరం నుండి ఈ ఆదేశాలు అమలులోకి వస్తాయి. ఉల్లంఘించితే తీవ్ర చర్యలు వుంటాయి" అని పేర్కొంది. పిల్లలు నేర్చుకొనే వాతావరణం కల్పించాలి. ఐదేళ్ళ వయస్సు వరకు పెన్సిల్ వాడడాన్ని అనుమతించ కూడదు అని కూడా చెప్పింది.

### అమ్మహక్కు గెలిచింది

అమ్మతనం స్త్రీకి ప్రాణాంతకమైనా అబార్షన్ చేయడం కుదరదు అనడం అమానవీయమైనది, అప్రజాస్వామికమైనదీ. ఐర్లాండ్‌లో ఇటువంటి దుర్మార్గమైన చట్టం అమలులో వుంది. ఏ కారణం చేత అయినా ఒక స్త్రీ అబార్షన్ చేయించుకొంటే 14 ఏళ్ళ జైలు శిక్ష అనుభవించాల్సి వుంటుంది. అత్యాచారం వల్ల వచ్చిన గర్భం అయినా, గర్భస్త శిశువులో లోపాలు వున్నా, బలవంతపు గర్భధారణ అయినా అబార్షన్ చేయించుకోవడానికి లేదు. ఎంత దారుణం! దీన్నుంచి బయటపడడానికి ఏటా 3వేలమంది ఐర్లాండ్ మహిళలు ప్రక్కనే ఉన్న బ్రిటన్‌కు వెళ్ళి అబార్షన్ చేయించుకోవాల్సి వస్తోంది. 2012లో భారతీయ సంతతికి చెందిన సవిత అనే డెంటిస్ట్‌కు 17 వారాల గర్భవతిగా వున్నప్పుడు సమస్య తలెత్తి అబార్షన్ చేయకపోతే ఆమెకు ప్రాణాపాయం ఉందని తెలిసినా అబార్షన్ చేయలేదు. తరువాత ఆమె శరీరం సెప్టిక్ అయ్యి బిడ్డతో సహా ఆమె చనిపోయింది.

ఈ సంఘటనతో అనేక సంవత్సరాలుగా చట్ట రద్దుకు జరుగుతున్న పోరాటాలు మరింత ఊపందుకొన్నాయి. చివరకు మే 25వ తేదీన దేశవ్యాప్తంగా రెఫరెండం నిర్వహించడంతో అబార్షన్ నిషేదచట్ట రద్దుకు అనుకూలంగా 66.4% ప్రజలు ఓట్లేశారు. ఇదొక చారిత్రక విజయం. అబార్షన్‌ను సమర్థిస్తూ ఓటువేస్తే అది పాపమని, దానికి ప్రాయశ్చిత్తం చేయించుకోవాలని చర్చి ఆదేశించినా ధిక్కరించి ఓట్లు వేశారు. 65 సం॥లపై బడ్డ వారు పాత చట్టానికి అనుకూలంగా ఓటేయగా, యువతలో 80% అబార్షన్‌కు అనుకూలంగా ఓటేశారు. మధ్యయుగాల భావజాలానికి సమాధి కట్టారు.

### జీతాలకోత నిలవరించుకొన్న ఇరాక్ టీచర్లు

ఇరాక్‌లోని కుర్ధిస్థాన్ ప్రభుత్వం టీచర్ల జీతాల్లో 75% కోత విధించడంతో, పోరాటాలు, సమ్మెలు ద్వారా కోత 30% లోపు ఉండే విధంగా చేసుకోగలిగారు. ఈ ప్రాంతంలో ఐసిస్ తీవ్రవాదం కారణంగా 18 లక్షల జనాభా వలసవెళ్ళిపోవడం, ఆయిల్ ధరలు తగ్గడంతో 2014 నుండి టీచర్ల జీతాలు తగ్గడం మొదలైంది. 2016లో స్థానిక ప్రభుత్వ ఆర్థిక స్థితి సంక్షోభంలో పడడంతో సంక్షేమ పథకాల కోతలో భాగంగా టీచర్ల జీతాలు 25% నుండి 75% తగ్గిపోయాయి. 1600 అమెరికన్ డాలర్లకు సమానంగా జీతం తీసుకొనే టీచరు 500 డాలర్లు తీసుకోవాల్సి వచ్చింది. తీవ్రమైన ఆందోళనలు, సమ్మెలు చేయడంతో ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో 10 నుండి 30% కోతకు పరిమితమయ్యే దశకు ప్రభుత్వం దిగివచ్చింది. అంటే పై టీచరు 1200 డాలర్లు తీసుకొనే స్థితి అన్నమాట. నేటి సామాజిక ఆర్థిక స్థితిలో ఇది సంతృప్తికరమేనని కుర్ధిస్తాన్ టీచర్స్ యూనియన్ అధ్యక్షుడు అబ్ధల్ వాహెచ్ అన్నారు. అయితే 2014కు ముందు స్థితికోసం కృషి కొనసాగుతుందని తెలిపారు.

### ఇరాక్‌లో మొట్టమొదటి మహిళా పార్లమెంట్ సభ్యురాలు

ఫాసిస్టు భావాలతో మహిళలకు కనీస హక్కులు లేకుండా బానిసలుగా చూసే ఇరాక్‌లో ఒక మహిళ పార్లమెంటుకు ఎన్నిక కావడం అద్భుతమే. అందునా కమ్యూనిస్టు పార్టీకి చెందిన వ్యక్తి కావడం ప్రపంచ వ్యాప్తంగా ఒక సంచలనం అయింది. ఇరాక్ ఆక్రమిత ప్రాంతంనుండి ఐసిస్‌ను తొలగించిన తర్వాత జరిగిన ఎన్నికల్లో కామ్రేడ్ సుహాద్ ఆల్ ఖతీబ్ యం.పి.గా ఎన్నికయ్యారు. అక్కడి సాంప్రదాయాలను గౌరవిస్తూనే సుత్తీ కొడవలి గుర్తుగల ఎర్ర బురఖా ధరించి ధైర్యంగా నిలబడ్డ మహిళ ఆమె. సుహాద్ ఆల్ ఖతీబ్ ఒక ఉపాధ్యాయురాలు, పేదరిక నిర్మూలనా కార్యకర్త, అభ్యుదయ వాది. మతవాద నగరం నజాఫ్ నుండే ఈమె యం.పి.గా ఎన్నిక కావడం యావత్ ప్రపంచం పరికించింది. ముస్లీం దేశాలలోని మహిళల్లో ఆలోచనలు రేకెత్తించింది. కొన్ని శతాబ్దాలుగా ఇరాక్ రాజకీయాల్లో మహిళలకు ఎటువంటి స్థానం లేదు. వారి వ్యక్తిత్వాన్ని, అస్థిత్వాన్ని చాటుకొనే అవకాశం ఉండేదికాదు. ఈ పరిస్థితి నుండి బయటపడడాలని అక్కడి ప్రజలు కోరుకోవడంగా ఈ గెలుపును అర్థం చేసుకోవాలి.

ఛాందస సమాజాన్ని నిద్రపోనివ్వని

# కందుకూరి వీరేశలింగం

- వొరప్రసాద్



ఆధునిక దృక్పథంతో తెలుగునాట తిరుగులేని ముద్రవేసిన కందుకూరి వీరేశలింగం శతవర్థంతి ఈ సంవత్సరం మే 27న (16.04.1848 – 27.05.1919)న ప్రారంభమైంది. వచ్చే సంవత్సరం మే 27తో ఈ శతవర్థంతి సంవత్సరం ముగుస్తుంది. ఈ కాలమంతా తెలుగునాట కందుకూరి వీరేశలింగం తన జీవితకాలమంతా చేసిన కృషిని స్మరించుకోవటం మన కర్తవ్యం. సంఘసంస్కరణ ఉద్యమ నాయకుడిగా, అధ్యాపకుడిగా, పలు విద్యాసంస్థల వ్యవస్థాపకుడిగా, వితంతు వివాహాల ఉద్యమకర్తగా, తెలుగు సాహిత్యంలో పలుప్రక్రియలను ప్రారంభించిన ఆద్యుడిగా కందుకూరి చేసిన బహుముఖ కృషి తెలుగు సమాజాన్ని గాఢంగా ప్రభావితం చేసింది. వందేళ్ళ తర్వాత కూడా తెలుగునేలన విశిష్టంగా గుర్తున్న పేరు, మరిచిపోలేని పేరు ఆ మహానుభావుడిది. ఒక సమాజంలో సాటి మనుషులు హీనమైన, అమానవీయమైన పరిస్థితులలో జీవిస్తున్నప్పుడు చైతన్యవంతులైన, ధైర్యవంతులైన వ్యక్తులు స్పందించకుండా ఉండలేరు. ఆనాటి పరిస్థితుల్లో ఒక చారిత్రక కర్తవ్యాన్ని అత్యంత ప్రతిభాసామర్థ్యాలతో నిర్వహించిన మహోన్నతుడు కందుకూరి. బ్రిటీష్ వలస పాలనలో ఇంగ్లీషు చదువులు ఆనాటి యువతకు ఆధునిక భావాలను అందించాయి. అలా అందుకున్న దేశభక్తులు మన సంఘంలో పేరుకుపోయి ఉన్న ఛాందసాన్ని నిర్మూలించడానికి నడుం కట్టారు. పశ్చిమబెంగాల్‌లో కలకత్తా కేంద్రంగా రాజారామ్మోహన్‌రాయ్ నాయకత్వంలో సతీసహగమన దురాచారానికి వ్యతిరేకంగా జరిగిన సంఘసంస్కరణ ఉద్యమం సంచలనం కలిగించింది. రాజారామ్మోహన్‌రాయ్ స్థాపించిన బ్రహ్మసమాజ భావాలతో ప్రభావితుడైన కందుకూరి వీరేశలింగం దక్షిణాదిన ఉక్కు సంకల్పంతో ఆ ఉద్యమాన్ని అందుకున్నాడు.

భారతదేశాన్ని ఆక్టోపస్‌లా చుట్టేసిన కుల,మత ఛాందస సమాజం నుండి కందుకూరికి ఎదురైనా ఆటంకాలు అన్నీ ఇన్నీ కావు. తొలిప్రయత్నాల్లోనే కులం బహిష్కరించింది. ఇరుగు పొరుగు దూరం పాటించారు. కొద్దిమంది మిత్రుల అండదండలతో, తన అధ్యయనం ద్వారా సంపాదించిన అపారమైన ఆధునిక భావాల జ్ఞానంతో ఆ ఛాందస సమాజాన్ని ఎదుర్కొన్న తీరు అసామాన్యమైనది. ఎంతో సాహసంతో కూడుకున్నది కూడా. తొలి వితంతు వివాహం 1881 డిసెంబర్ 11న రాజమహేంద్రవరంలో జరుగుతున్నప్పుడు దేశమంతా అటుచూసింది. జిల్లా మెజిస్ట్రేట్, పోలీస్ సూపరింటిండెంట్, 60 మంది రక్షకభటుల రక్షణలో, వీరేశలింగం మిత్రులు, విద్యార్థుల పర్యవేక్షణలో రంగరంగ వైభవంగా జరిగింది. ఆ తొలి వితంతు వివాహం తర్వాత కందుకూరి ఆ ఉత్తేజం, పట్టుదల, వజ్రసంకల్పంతో తెలుగునాట సంఘసంస్కరణ మహోద్యమాన్ని మరింత ఉధృతం చేసాడు.

కందుకూరి శతవర్థంతి సందర్భంగా కందుకూరి వీరేశలింగం సాధించిన విజయాలను గుర్తుచేసుకోవడం ఒక చారిత్రక ప్రాధాన్యత గల అంశం. అలాగే కందుకూరి కాలంనాటి సమాజానికి ఈనాటి సమాజానికి మధ్య గడిచిన సాంఘిక, ఆర్థిక, సాంకేతిక పరిణామాలను ప్రస్తావించుకోవలసిన అవసరం నేడు చాలా ఉంది. కందుకూరి ఆనాటికే ఒక ఆధునికుడిగా తన చుట్టూ ఉన్న మూఢనమ్మకాలపై, మతమౌఢ్య సమాజంపై సమరం చేశాడు. దురాచారాల పేరుతో మహిళలకు జరుగుతున్న అన్యాయాలను కార్యాచరణతో ఎదుర్కొన్నాడు. మరి ఈ రోజు మన సమాజంలో మహిళల పరిస్థితిని చూస్తే కందుకూరి కాలంనాటి మహిళల కన్నా అన్ని రంగాలలో ఈనాటి మహిళలు ముందున్నారు. ఈనాడు ఆర్థిక, సాంకేతిక రంగాల అభివృద్ధి ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలకు పెద్దయెత్తున దోహదం చేసింది. స్త్రీలకు, దళితులకు సామాజికంగా ముందుకు రావడానికి అనేక అవకాశాలు పెరిగాయి. అదే సమయంలో ఈనాటి విషాదం ఏమంటే స్త్రీలూ, దళితులూ కూడా ఆనాటి ఫ్యూడల్ ఛాందస భావాలను కొత్తరూపాల్లో దారుణంగా ఎదుర్కోవాల్సి రావడం. మహిళలపై హింస, దౌర్జన్యం, హత్యాచారాలు, వివక్ష ఆధునిక వర్తమానకాలంలో కూడా వికృత విన్యాసాలు చేస్తున్నాయి. దళితులపై దాడులు మన దేశ స్వాతంత్ర్యాన్ని అపహాస్యం చేస్తున్నాయి. ఆర్థిక అభివృద్ధి కేవలం వ్యాపారాల చుట్టూ, అమ్మకాలూ, కొనుగోళ్ళ చుట్టూ తిరుగుతూ సమాజ స్వరూపాన్ని అందుకు అనుకూలంగా తయారుచేశారు. ఈ వ్యాపార సమాజంలో మానవ విలువలకు స్థలం లేకుండా పోయింది.

బలహీనులకు, నిస్సహాయులకు ఆత్మగౌరవంతో బతికే అవకాశాలు కుచించుకుపోతున్నాయి. ఆధునిక సమాజం సాంఘిక దృక్పథాన్ని వదిలేసింది. కేవలం వ్యాపారదృక్పథం దేశాన్ని నిర్దేశిస్తుంది. అందుకే ఒక పక్క అద్భుత సాంకేతిక అభివృద్ధి, మరోపక్క ఎప్పుడో కందుకూరి ఎద్దేవ చేసిన బూజుపట్టిన ఛాందస భావాల వ్యాప్తి ఈ రెండూ చెట్టాపట్టాలు వేసుకుని సాగుతున్నాయి. సమాజం సాధిస్తున్న ఆర్థిక ప్రగతి, సాంకేతిక పరిజ్ఞానం సమగ్రంగా సమాజానికి ఉపయోగపడాలంటే సామాజిక సంబంధాలను పట్టించుకున్నప్పుడే సాధ్యమవుతుంది. శాస్త్రీయ భావాలు, వైజ్ఞానిక అవగాహన పెరిగితేనే నిజమైన ప్రగతి సాకారం అవుతుంది. ఆర్థిక అసమానతలతో కునారిల్లుతున్న సమాజం గొప్ప మానవ సంబంధాలతో కూడిన సమాజాన్ని ఎప్పటికీ నిర్మించలేదు. కందుకూరి వీరేశలింగం ఆనాడు నిస్సహాయులైన వితంతువులకు వివాహాలు చేయడం, శరణాలయాలు ఏర్పాటు చేయడం, బాలికలకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటుచేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల సమాజంలో గొప్ప మార్పుకు అవకాశం కలిగింది. ఆనాటి సంఘంలో ఇటువంటి సమస్యల పట్ల అవగాహనలో ఆ కార్యక్రమాలు మార్పులు తీసుకురాగలిగాయి. ఆయన ఇందుకోసం తన సాహిత్య ప్రతిభను కూడా తోడుచేసుకున్నాడు. ఆధునిక తెలుగు సాహిత్యరంగంలో ఆయనది పునాది పాత్ర. తొలి నవల, తొలి ప్రహసనం, తొలి స్వీయ చరిత్ర ఆయనే రాసారు. తన సాహిత్యం నిండా సాంఘిక సంస్కరణ సమస్యలతోటే నిండి ఉంటుంది. సంఘసంస్కరణ ఉద్యమ అవసరం కోసమే ఆయన రాజశేఖర చరిత్ర నవల రాశాడు. కుల ఛాందసాలను ఎండగడుతూ హాస్యభరితమైన ప్రహసనాలను రాశాడు. ఇప్పటికీ ఈ ప్రహసనాలు చదివితే ఈ ఆధునిక తెలుగు సమాజం కూడా సిగ్గుపడుతుంది. ఆనాడు కులవ్యవస్థలో కందుకూరి ప్రశ్నించిన అనేక మౌఢ్యాలు, మూఢనమ్మకాలు, ఛాందసాలు ఈనాటికీ కొనసాగడం మన సమాజానికి సిగ్గుచేటు. మానవ ప్రగతికి ఆటంకమైన వెనుకబాటు భావజాలాన్ని కందుకూరి ఆనాడు ఎంతో తీవ్రంగా వ్యతిరేకించారు. ఈనాడు ఈ నవనాగరిక సమాజంలో ఈ ధోరణి లేకపోవడం చాలా విచారం కలిగిస్తుంది. ముఖ్యంగా విద్యార్థులు, యువత ఈ దిశగా సాంఘిక భావాల చైతన్యం అవసరాన్ని గుర్తించాలి. వర్తమాన సమాజంలో ఎదుర్కొంటున్న అనేక మానవ సంక్షోభాలకు ఛాందస భావాలు, వ్యక్తిపరమైన స్వార్థాలే కారణం. సమాజంలో సమిష్టి దృక్పథం, సంఘ చైతన్యం ప్రాధాన్యత, అవసరాలను కందుకూరి వీరేశలింగం తన ఆచరణలో చూపించాడు.

ఈ రోజు కందుకూరి వీరేశలింగం శతవర్ధంతిని ఇటువంటి అంశాల ప్రాతిపదికగా నిర్వహించుకోవాలి. పెద్దయెత్తున సమాలోచనలు జరపాలి. ఆనాటి కందుకూరి సంఘసంస్కరణ ఉద్యమ కృషి నుండి మనం స్ఫూర్తి పొందాలి. ఆ స్ఫూర్తితో మార్పుకోసం ప్రయత్నించడం ఈనాటి అవసరం. కందుకూరి వీరేశలింగం తన ఉద్యమాలన్నింటినీ విద్యావ్యవస్థ చుట్టూ కేంద్రీకరించారు. తన విద్యారంగంలో ప్రధాన పాత్రధారిగా ఆనాడు రాజమహేంద్రవరంలో ఉండడం వల్ల ఎక్కువగా ప్రభావితం చేయడానికి అవకాశం కలిగింది. ఆనాటి విద్యారంగం సమాజాన్ని జాగృతం చేసింది. ఈనాడు మన విద్యారంగాన్ని గమనిస్తే మనం విద్యావ్యాపారంలో ఎంతలోతుల్లో మునిగిపోయి ఉన్నామో తెలుస్తుంది.

ఏ సమాజంలోనైనా ఆధునిక భావాలతో, సాంఘిక చైతన్యంతో ముందుకు ఉరికేది యువత, విద్యార్థులే. కందుకూరి ధృడసంకల్పం సంఘసంస్కరణ కార్యక్రమాలవైపు ఎందరినో కదిలించింది. తను నిర్వహించే కార్యక్రమాలకు విద్యార్థులు సహకారం ఎంతగానో లభించిందని తన స్వీయచరిత్రలో ఆయన రాసుకున్నారు– "వితంతు వివాహ ప్రారంభదశలో నాకు విశిష్టజనుల కంటె విద్యార్థి జనులే ఎక్కువ సహాయులుగ నుండిరి. అట్లుండుటకు కారణము నా బోధలు వారి మనస్సులకెక్కుటయే. సత్కార్య బీజములను హృదయక్షేత్రముల యందు నాటించి సఫలమగునట్లు చేయుటకయి బాల్యావస్థయే ఉత్తమమైనది." కందుకూరి ఇలా చెప్తుంటే జ్ఞానసముపార్జన చేసి సమాజాన్ని గొప్ప మానవ విలువలతో సుసంపన్నం చేయాల్సిన విద్యార్థులను మనం ఎలా తయారుచేస్తున్నామో ఒక్కసారి చూడండి. జ్ఞానం కోసం కాక గొప్ప ఉద్యోగం కోసం, గొప్ప హోదా కోసం శక్తికి మించిన ఒత్తిడికి గురయ్యి తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారంటే మనం కారణాలను అన్వేషించాల్సిన పనిలేదా? సమాజాన్ని జాగృతం చేయాల్సిన విద్యాధికులు ఈ రోజున ఏ పరిస్థితుల్లో కూరుకుపోయారో ఒక్కసారి ఆలోచించాల్సిన అవసరం లేదా?

కుల,మత వ్యవస్థలు ఇంకా మన సమాజాన్ని సరికొత్త రూపాల్లో పీడిస్తూనే ఉన్నాయి. ఇన్నాళ్ళ మన విద్యావ్యవస్థ ఈ దుర్మార్గ వ్యవస్థలను ఎందుకు అంతం చేయలేదో మనం ఆలోచించాల్సిన అవసరం లేదా? భవిష్యత్తరాలకు మరింత మెరుగైన సమాజాన్ని అందించాల్సిన బాధ్యత ఈనాటి తరంపై తప్పకుండా ఉంది. ఆ దిశగా నడుం బిగించడానికి, కనీసం ఆలోచించడానికి, ప్రేరణ పొందడానికి కందుకూరి వీరేశలింగం శతవర్ధంతి కార్యక్రమాలు ప్రేరణ ఇస్తాయని ఆశిద్దాం. కందుకూరి ఒక ఉపాధ్యాయుడిగా పాఠశాలలకే పరిమితమవ్వలేదు. ఆనాటి తెలుగు సమాజం మొత్తానికి మహోపాధ్యాయుడయ్యాడు. ఈ సమాజంలో మూఢనమ్మకాలున్నంత కాలం, ఛాందసభావాలు వర్ధిల్లుతున్నంత కాలం, మహిళా వివక్ష, దళితులపై, నిస్సహాయులపై, పేదలపై దౌర్జన్యాలు కొనసాగుతున్నంత కాలం ఈ సమాజానికి కందుకూరి వీరేశలింగం గుర్తుకు వస్తూనే ఉంటాడు. ఆయన నుండి గొప్ప సామాజిక స్ఫూర్తిని అందుకోవడానికి ఈ శతవర్ధంతి సందర్భంగా అందరం సంకల్పం తీసుకోవాలి. అదే కందుకూరికి మనందరం ఇచ్చే ఘన నివాళి.

# మోడీ పాలనలో పెట్రో మంటలు



కె.ఎస్.లక్ష్మణరావు
మాజీ శాసనమండలి సభ్యులు

దేశంలో పెట్రోలియం ధరలు మండిపోతున్నాయి. వినియోగ దారుల నెత్తిన పిడుగులై పేలుతున్నాయి. వస్తువుల ధరలు పెరిగి ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం పెట్రోలు, డీజిల్‌పై పన్నులు పిండుకుంటూ ఖజానా నింపు కుంటున్నాయి. పెట్రోలియం ఉత్పత్తుల ధరలను గతంలో ఏడాదికో, ఆరు నెలలకో ఒకసారి పెంచేవారు. తర్వాత దాన్ని 15 రోజులకోసారి సవరించే విధానాన్ని అమలు చేశారు. గత కొంతకాలం నుండి రోజువారీ ధరల సవరణ విధానాన్ని తీసుకువచ్చారు. అప్పటి నుండి రోజు, రోజుకి ధరలు మారుతూ, పెరిగేటప్పుడు రూపాయాలలో, తగ్గేటప్పుడు పైసలలో ఉంటున్నాయి. ఇటీవల లీటరుకు ఒక పైసా తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం దేశ ప్రజలను అపహాస్యం చేయడమే. 15 రోజుల వ్యవధిలో లీటరు పెట్రోలు ధర రూ.83/-లకి, డీసెల్ ధర రూ.75/-లకి చేరుకోవడంతో ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పెట్రో బారాలకు మోడీ ప్రభుత్వ విధానాలే ప్రధాన కారణం.


**తగ్గిన చమురు ధరలు :**

భారత దేశం తన చమురు అవసరాలలో దాదాపు 80% దిగు మతులే తీరుస్తున్నాయి. ముడి చమురు వినియోగంలో భారత్ ప్రపంచంలో మూడో పెద్ద దేశంగా ఉన్నది. 2016-17లో దేశం దాదాపు 194.2 మిలియన్ టన్నుల ముడి చమురును వినియోగిం చినది. భారతదేశం ఎక్కువగా ఇరాన్, సౌదీ అరేబియా తదితర గల్ఫ్ దేశాల నుండి ఎక్కువగా ముడి చమురును దిగుమతి చేసుకుంటున్నది. 2014 నాటికి ముడి చమురు ధర అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్‌కు 110 డాలర్లదాకా ఉండేది. ఈ ధర 2016-17 నాటికి బ్యారెల్ 50 డాలర్లకు తగ్గిపోయినది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రెండేళ్లు ప్రపంచ వ్యాప్తంగా చమురు ధరలు బాగా తగ్గాయి. అప్పట్లో ప్రభుత్వం ఈ ప్రయోజనాన్ని వినియోగదారులకు బదిలీ చేయకుండా తన లోటు బడ్జెట్‌ను భర్తీ చేసుకోవడానికి ప్రాముఖ్యత యిచ్చినది. 2013-14లో కేంద్రానికి పన్నుల ఆదాయం 8.14 లక్షల కోట్లు వచ్చినది. 2017-18 నాటికి అది 11.44 లక్షల కోట్లకు చేరినది. అయినప్పటికి పెట్రోలు, డీజిల్‌పై పన్నులు తగ్గించటానికి కేంద్రం ఇష్టపడలేదు. 2013-14లో పెట్రోలియం ఉత్పత్తులపై కేంద్రా నికి లభించిన ఆదాయం 88, 600 కోట్లు కాగా, 2014-15 నాటికి ఇది 1.05 లక్షల కోట్లకు పెరిగినది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో ఈ పన్నుల ఆదాయం 2.57 లక్షల కోట్లకు పెరుగుతుం దని అంచనా వేస్తున్నారు.

గత మూడు నెలలుగా అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ఉత్పత్తిని తగ్గించా లని ఒపెక్ (పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ) మరియు రష్యా నిర్ణయిం చటంతో ధరలు పెరిగి బ్యారెల్ 80 డాలర్లకు చేరినది. దీనితోపాటు ఇరాన్‌పై అమెరికా ఆంక్షలు విధించ టం కూడ చమురు ధరల పెరుగుదలకు కారణమైనది. గతంలో బ్యారెల్ ధర 110 డాలర్ల నుండి 50 డాలర్లకు తగ్గినప్పుడు వినియోగ దారులకు ప్రయోజనాలు కల్పించని ప్రభుత్వం, ఇప్పుడు 80 డాలర్లకు పెరగగానే చమురు ధరలను విపరీతంగా పెంచినది. కర్నాటక ఎన్నికల సమయంలో 19 రోజుల పాటు చమురు ధరలు పెంచని ప్రభుత్వం గత నెల రోజులుగా వినియోగదారులకు చుక్కలు చూపిస్తున్నది.

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నుల బాదుడు :**

అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గినప్పటికి, దేశీయ మార్కెట్‌లో పెట్రోలు, డీసెల్ ధరలు తగ్గకపోవటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే పన్నులే ప్రధాన కారణం. పెట్రోలియం ధరల్లో దాదాపు 50%పైగా, డీసెల్ ధరల్లో 40%పైగా పన్నులు, డీలర్ కమీషన్లు ఉంటున్నాయి. ఉదా హరణకు విజయవాడలో మే 26 నాటికి పెట్రోలు లీటరు 83.34 రూపాయలు ఉండగా దీనిలో కేంద్రం విధించే ఎక్సైజ్ సుంకం 21.48 రూపాయలు, రాష్ట్రం విధించే వ్యాట్ 21.83 రూపాయలు, డీలర్ కమీషన్ 3.26 రూపాయలు ఉన్నది. పన్నులు లేకుండా లీటరు పెట్రోలు ధర 36.77 రూపాయలు మాత్రమే. దీనిని బట్టి పన్నుల బాదుడు ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. డీసెల్ లీటరు ధర 75.50 రూపాయలు ఉండగా, ఎక్సైజ్ సుంకం 15.75 రూపాయలు, వ్యాట్ 16.52 రూపాయలు, డీలర్ కమీషన్ 2.19 రూపాయ లు అనగా పన్నులు లేకుండా లీటర్ డీసెల్ ధర 41.04 రూపాయలు మాత్రమే. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు 8 రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోలియం ఉత్పత్తులపై దాదాపు 30% వ్యాట్ విధిస్తున్నాయి. లీటరు పెట్రోలు



(తరువాయి 10వ పేజీలో)

# ఇన్‌కంటాక్స్ ఇ-ఫైలింగ్



T.S.L.N.మల్లేశ్వరరావు
ఐక్యఉపాధ్యాయ
ప్రధాన సంపాదకులు

పన్ను విధించే ఆదాయం రూ.2,50,000/-లు కన్నా ఎక్కువగా ఉన్న ప్రతి ఒక్కరు ప్రతి సంవత్సరం జులై 31లోగా ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయాలి. దీనిని ఆన్‌లైన్‌లో దాఖలు చేయవలసి వుంటుంది. అందువలన దీనిని ఇ-ఫైలింగ్ అంటారు. ఫిబ్రవరి మాసంలో సమర్పించిన ఫారం 16ని ఆధారంగా తీసుకోవాలి.

**దాఖలు చేయవలసిన విధానం :**

వేతనం లేదా పింఛను ద్వారా ఆదాయం పొందుచున్నవారు, పెట్టుబడులపై వడ్డీ ఆదాయం పొందేందుకు, ఒక గృహం ద్వారా ఆదాయం ఉన్నవారూ ఐటిఆర్ 1 ఫారం ద్వారా రిటర్న్ దాఖలు చేయాలి.

ఆన్‌లైన్ ద్వారా ఇ-రిటర్న్ ఎలా దాఖలు చేయాలో పరిశీలిద్దాం.

**పేరు రిజిష్టర్ చేసుకోవడం :**

కొత్తగా ఇ-ఫైలింగ్ చేసేవారు ముందుగా పేరు రిజిష్టర్ చేసుకోవాలి. **Incometaxindiaefiling.gov.in** వెబ్‌సైట్‌లోకి ప్రవేశించి Register your self అను ఆప్షన్‌ను ఎంచుకోవాలి. దానిలో పాస్‌వర్డ్ నమోదుచేసి, మిగిలిన వివరాలు పూర్తి చేయాలి. తదుపరి మెయిల్‌కి వచ్చిన లింక్‌ను కాపీచేసి బ్రౌజర్‌లో పేస్ట్ చేసిన తరువాత మొబైల్‌కి వచ్చిన పిన్ నెంబర్ నమోదు చేస్తే రిజిస్ట్రేషన్ పూర్తి అయినట్లే. పాస్‌వర్డ్‌ను జాగ్రత్తగా ఉంచుకోవాలి.

**ఫారం 26AS :**

ఇ-ఫైలింగ్ చేసే ముందు ఫారం 26 AS పరిశీలించుకోవాలి. పైన తెలిపిన వెబ్‌సైట్‌లోకి ప్రవేశించిన అనంతరం View form 26ASని ఎంచుకోవాలి. యూజర్ ఐడి (పాన్ నెంబరు), రిజిస్ట్రేషన్‌లో మనం ఎంచుకున్న పాస్‌వర్డ్ తదితర అంశాలను నమోదు చేసిన తదుపరి ఫారం 26ASను క్లిక్ చేసి, ఎసెస్‌మెంట్ సంవత్సరం సెలక్ట్ చేసుకోవడం ద్వారా ఫారం 26AS ఓపెన్ అవుతుంది. దానిలో ఆ సంవత్సరం మనం చెల్లించిన పన్ను సక్రమంగా నమోదు అయినదీ లేనిది పరిశీలించుకోవచ్చు. సక్రమంగా ఉన్నప్పుడు ఇ-ఫైలింగ్ చేయాలి.

**ఫారం 26AS లో నమోదుల పరిశీలన :**

ఫారం 26AS పరిశీలించుకొని మనం చెల్లించిన పన్ను సక్రమంగా నమోదు కానట్లయితే డిడిఓకు తెలియజేయాలి. సక్రమంగా నమోదు కాకపోవడానికి కారణాలు 1) డిడిఓ త్రైమాసిక రిటర్న్ (Q1,Q2,Q3,Q4,)లను సమర్పించకపోవడం లేదా సమర్పించిన వాటిలో పొరపాటు జరగడం కారణం కావచ్చు. త్రైమాసిక రిటర్న్ దాఖలు చేయవలసిన బాధ్యత డిడిఓ లదే కాబట్టి, వారే దాఖలు చేయడం లేదా తప్పులను సవరించడం చేయాలి. ఫారం 26AS లో ఏదైనా పన్ను చెల్లించాల్సిన ఆదాయం కూడా చూపబడుతుంది. దాని ప్రకారం పన్ను చెల్లించాల్సి వుంటుంది.

**ఇ-ఫైలింగ్ చేయడం :**

ఫారం 26AS లో పన్ను నమోదు సక్రమంగా ఉన్నట్లు సంతృప్తి చెందిన తర్వాత ఇ-ఫైలింగ్ చేయడం ప్రారంభించాలి. **Incometaxindiaefiling. gov.in** వెబ్‌సైట్‌లోకి ప్రవేశించిన అనంతరం Login here క్లిక్ చేసి యూజర్ ఐడి (పాన్ నం.), పాస్ వర్డ్, పుట్టిన తేది తదితర వివరాలను నమోదు చేసి లాగిన్ అవ్వాలి. తదుపరి ఇ-ఫైల్ క్లిక్‌చేసి Income tax Return ఆప్షన్ ఎంచుకొని వివరాలు పూర్తి చేయాలి. తరువాత ఆ పేజిలో క్రింద ఇవ్వబడిన 3 ఆప్షన్స్‌లో ఒకటి ఎంపిక చేసుకొని ఓపెన్ చేయాలి. అనంతరం వివరాలన్నీ పూర్తిచేసి సబ్మిట్ చేయాలి.

**10 E ఫారం :**

10 E ద్వారా ఆదాయపు పన్ను రాయితీ పొందినవారు ఇ-ఫైలింగ్ తోపాటు 10 E ఫారం కూడా అప్‌లోడ్ చేయాలి. అందుకొరకు పై విధంగానే లాగిన్ అయిన తరువాత ఇ-ఫైల్ క్లిక్ చేసి Income Tax Forms ఆప్షన్ ఎంచుకొని దానిలో ఫారం 10 E సెలక్ట్ చేసుకొని వివరాలు పూర్తిచేసి సబ్మిట్ చేయాలి.

**గమనిక :** ఇ-ఫైలింగ్ నెట్‌బ్యాంకింగ్ ద్వారా కూడా చేసుకోవచ్చును. అందుకొరకు నెట్ బ్యాంకింగ్ సౌకర్యం ఉండాలి. మరియు బ్యాంక్ ఖాతాకు పాన్ నెంబర్ జతపరచబడి వుండాలి.

**అకనాలెడ్జ్‌మెంట్ :**

ఆధార్‌తో ఫోన్ లింక్ అయిఉంటే ఆధార్ ఓటిపి ద్వారా అకనాలెడ్జమెంట్ పొంది సిపిసి కి పంపాల్సిన అవసరం లేదు. ఆధార్, ఫోన్ లింక్‌కాకపోతే సిపిసి కి పంపవలసి వుంటుంది.

**ఉపాధ్యాయుల రిక్వెస్ట్ మేరకు కొద్ది మార్పులతో తిరిగి ప్రచురించడం జరిగింది.**


## ఐక్యఉపాధ్యాయ ప్రకటనల రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | - ₹ | 30,000/- |
| 2వ కవర్ పేజీ (కలర్) | - ₹ | 20,000/- |
| 3వ కవర్ పేజీ (కలర్) | - ₹ | 20,000/- |
| లోపలి పేజి (బ్లాక్ & వైట్) ఆప్షనల్ | - ₹ | 11,000/- |

## ఐక్యఉపాధ్యాయ చందా రేట్లు

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | - ₹ | 150/- |
| అర్థ దశాబ్ది చందా | - ₹ | 650/- |
| దశాబ్ది చందా | - ₹ | 1250/- |

# పాఠశాల విద్యారంగంలో వినూత్న పథకం
# సమగ్ర శిక్షా అభియాన్



ఎస్.కుమార్‌రాజా
UTF రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు

పాఠశాల విద్యారంగంలో ఈ విద్యా సంవత్సరం నుండి పెనుమార్పులు చోటు చేసుకోనున్నాయి. దేశ వ్యాప్తంగా పాఠశాల విద్యారంగంలో నాణ్యతను మెరుగు పరిచేందుకు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ 'సమగ్ర శిక్షా అభియాన్' అనే నూతన పథకాన్ని మే 24న ప్రారంభించింది. పూర్వ ప్రాథమిక విద్య నుండి 12వ తరగతి వరకు నిరంతరాయంగా పాఠశాల విద్యా నాణ్యతను మెరుగు పరచడం, అభ్యసన ఫలితాలు పెంపుదల, పిల్లలు మరియు ఉపాధ్యాయులను బలోపేతం చేసేందుకు సాంకేతికతను ఉపయోగించడం లక్ష్యంగా ఈ పథకం అమలు చేయనున్నారు. ఇప్పటికే అమలులో ఉన్న సర్వశిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ), రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ (ఆర్ఎంఎస్ఏ), ఉపాధ్యాయ విద్య (టిఇ)లను ఒక్కటిగా చేసి 'సమగ్ర శిక్షా అభియాన్'గా ఇకపై అమలు చేస్తారు. ఈ పథకం అమలు, లక్ష్యాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించనున్న విధానాలు గురించి తెలుసుకుందాం.

కేంద్ర ప్రభుత్వం పూర్వ ప్రాథమిక విద్య నుండి 12వ తరగతి వరకు పాఠశాల విద్యను సమగ్రంగా నిర్వహించడానికి కేంద్ర బడ్జెట్ 2018-19ని ప్రతిపాదించింది. పాఠశాల విద్యలో సమానమైన అభ్యసన ఫలితాలు రాబట్టేందుకు, పాఠశాల విద్య నాణ్యతను పెంచేందుకు సమగ్ర శిక్ష కార్యక్రమాన్ని రూపొందించింది. సర్వశిక్షా అభియాన్, రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్, టీచర్ ఎడ్యుకేషన్ పథకాలను ఏకీకృతం చేసి రాష్ట్ర, జిల్లా స్థాయిలలో గుణాత్మక విద్యను అందించి అభ్యసన ఫలితాలు పెంపొందించడానికి సమగ్ర వ్యూహరచన ప్రణాళిక రూపొందించడం జరిగింది.

ఇందుకు ఐక్యరాజ్య సమితి పేర్కొన్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్ (ఎస్‌డిజి)లో 4.1 ప్రకారం 2030 నాటికి బాల బాలికలందరూ సంపూర్ణ మరియు సమర్థవంతమైన అభ్యసన ఫలితాలకు దారితీసే ఉచిత మరియు నాణ్యమైన ప్రాథమిక మరియు సెకండరీ విద్యను పూర్తి చేస్తారని, ఎస్‌డిజి 4.5 ప్రకారం 2030 నాటికి విద్యలో లింగ అసమానతలు తొలగి అన్ని స్థాయిల విద్యకు మరియు వృత్తి శిక్షణకు సమాన ప్రాముఖ్యతను కల్పించాలనే లక్ష్య సాధన దిశగా ఈ కార్యక్రమం అమలు ఉంటుంది.

### పథకం ప్రధాన లక్ష్యాలు

నాణ్యమైన విద్యను అందించడం మరియు విద్యార్థుల అభ్యసన ఫలితాలు మెరుగుపరచడం. పాఠశాల విద్యలో సామాజిక మరియు లింగ అసమానతలను తొలగించడం, పాఠశాల విద్యలో కనీస ప్రమాణాలు కల్పించడం, వృత్తి విద్యను ప్రోత్సహించడం, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఉచిత మరియు నిర్బంధ విద్యాహక్కు చట్టం 2009ను అమలు చేయడం మరియు ఉపాధ్యాయుల శిక్షణ కోసం ఎస్‌సిఇఆర్‌టి మరియు డైట్‌లను బలోపేతం చేయడం వాటి స్థాయిని పెంచడం సమగ్ర శిక్షా అభియాన్ లక్ష్యాలు.

### పథకం అమలు

ఈ పథకం రాష్ట్రస్థాయిలో సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్‌గా పాఠశాల విద్యాశాఖ ద్వారా ఒక సొసైటిగా అమలు చేయబడుతుంది. జాతీయ స్థాయిలో మానవ వనరుల అభివృద్ధి శాఖామంత్రి మరియు ప్రాజెక్టు అప్రూవల్ బోర్డు (పిఏబి), పాఠశాల విద్యా మరియు అక్షరాస్యత కార్యదర్శి నేతృత్వంలో ఉంటుంది. పథకం అమలుకు వివరణాత్మక మార్గదర్శకాలను అమలు చేయడానికి, ఆర్థిక మరియు కార్యక్రమ నిబంధనలు సవరించడానికి పాలకమండలికి అధికారం ఉంటుంది. సర్వశిక్షా అభియాన్, రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్, టీచర్ ఎడ్యుకేషన్‌లను విలీనం చేసి పాఠశాల విద్య నాణ్యతకు, సమానత్వముకు, అందుబాటుకు సాంకేతిక మద్దతు అందించడానికి ఎడ్యుకేషనల్ కన్సల్‌టెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (EdCIL) సహకారంతో టెక్నికల్ సపోర్టు గ్రూపు (టిఎస్‌జి) సహాయ పడుతుంది.

### పథక ప్రధాన జోక్యాలు (Interventions)

ఈ పథకం క్రింద ప్రతిపాదించబడిన అన్ని పాఠశాల విద్యా స్థాయిలలో (i) మౌలిక సదుపాయాల అభివృద్ధి (ii) జండర్ ఈక్వాలిటీ (iii) సంఘటిత విద్య (iv) నాణ్యత (v) ఉపాధి కొరకు ఆర్థిక మద్దతు (vi) డిజిటల్ కార్యక్రమాలు (vii) ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫారమ్‌లు (viii) పూర్వ ప్రాథమిక విద్య, (ix) వృత్తివిద్య (x) క్రీడలు మరియు శారీరక విద్య (xi) పూర్వ (xii) పర్యవేక్షణ (xiii) ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ వంటివి అమలు చేస్తారు. విద్యా సంబంధంగా వెనుకబడిన ప్రాంతాలు, జిల్లాలకు ప్రాధాన్యత ఇస్తారు.

### నిధుల కేటాయింపు

పాఠశాల విద్యలో టీచర్ మరియు టెక్నాలజీపై దృష్టి కేంద్రీకరించి తద్వారా పాఠశాల విద్యా నాణ్యతను మెరుగుపరచడంపై సమగ్ర శిక్షా అభియాన్ ప్రాముఖ్యతను ఇస్తుంది. పథక నిబంధనల మేరకు అందుబాటులో ఉన్న వనరులను రాష్ట్రాలకు ఇవ్వాలని ప్రతిపాదించారు. విద్యార్థుల నమోదు, అభ్యసన ఫలితాలు మరియు వివిధ పనితీరు సూచికల ఆధారంగా నిధులు కేటాయించబడతాయి.

ఈ పథకం పాఠశాల విద్య వివిధ స్థాయిల్లో పరివర్తనా రేటు మెరుగు పడటానికి పిల్లలు సార్వత్రిక విద్యను పూర్తి చేయడానికి దోహదపడుతుంది. ఉపాధ్యాయ విద్య ఏకీకరణ, ఏకీకృత శిక్షణా క్యాలెండర్, బోధనా పద్ధతిలో ఆవిష్కరణలు, మార్గదర్శకత్వం మరియు పర్యవేక్షణ వంటి వాటి మధ్య సమన్వయం కల్పిస్తుంది. ఈ సమగ్ర శిక్షా అభియాన్ ఎస్‌సిఇఆర్‌టిను వృత్యంతర శిక్షణా

కార్యక్రమాల అమలు మరియు పర్యవేక్షించే ఒక నోడల్ ఏజెన్సీగా ఏర్పాటు చేయనుంది.

### రాష్ట్రాలలో అమలు

కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ అన్ని రాష్ట్రాలలో ఈ సమగ్ర శిక్షా అభియాన్‌ను అమలు చేయవలసిందిగా కోరుతూ రాష్ట్ర విద్యా శాఖలకు ఏప్రిల్ 5న ఒక నోటిఫికేషన్ పంపింది. ఈ నోటిఫికేషన్‌లో సమగ్ర శిక్షా అభియాన్ ముసాయిదాను పంపి పరిశీలించవలసిందిగా కోరింది. కేరళ, త్రిపుర, పంజాబ్ తదితర రాష్ట్రాలు మే నెలలో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ ఈ పథకాన్ని అంగీకరిస్తూ రాష్ట్రంలో అమలు చేయడానికి మెమో నం. ESE01/12/2/Prog.II/A1/2018, Dt.10.05.2018 ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలో అమలులో ఉన్న సర్వశిక్షా అభియాన్, రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్, టీచర్ ఎడ్యుకేషన్‌లను కలిపి సింగిల్ ఇంప్లిమెంటేషన్ సొసైటీగా రిజిష్టర్ చేయనున్నారు. ఈ సొసైటీని ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షా అభియాన్, అమరావతి(ఏపి ఎస్ఎస్ఏ)గా పిలుస్తారు. పాఠశాల విద్యాశాఖ కార్యక్రమాలు అన్ని ఇకపై ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో అమలు చేస్తారు.

**ముగింపు :** సర్వశిక్షా అభియాన్ పథకం క్రిందగల 1 నుండి 8 తరగతులను, రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ క్రిందగల 9 నుండి 12 తరగతులను మరియు ఉపాధ్యాయ విద్యను విలీనం చేస్తూ సమగ్ర శిక్షా అభియాన్ ఒక కొత్త పథకంగా కేంద్రం ప్రకటించింది. 2018–19 ఆర్థిక సంవత్సరానికి సర్వశిక్షా అభియాన్ మరియు రాష్ట్రీలయ మాధ్యమిక శిక్షా అభియాన్‌లకు కేటాయించిన కేంద్ర బడ్జెట్ కేవలం 30,341 కోట్లు మాత్రమే. ఇప్పుడు అదనంగా పూర్వప్రాథమిక విద్యను, ఉపాధ్యాయ విద్యను ఈ పథకంలో చేర్చడం వలన రాష్ట్రాలకు నిధులు కేటాయింపు తక్కువ అవుతుంది. దీని ప్రభావం రాష్ట్రాలలో సమగ్ర శిక్షా అభియాన్‌పై పడే అవకాశం వుంది. ఇప్పటివరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిధుల భాగస్వామ్యం 60:40గా ఉంది. ఇందుకు భిన్నంగా కేంద్ర బడ్జెట్ నుండి రాష్ట్రాలకు నిధులు కేటాయించనున్నారు.

పలు రాష్ట్రాలలో సమగ్ర శిక్షా అభియాన్‌పై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు వర్క్‌షాప్‌లు నిర్వహించారు. మన రాష్ట్రంలో నూతనంగా ప్రారంభించనున్న సమగ్ర శిక్షా అభియాన్‌పై విద్యారంగ ప్రముఖులు, మేధావులు, ముఖ్యంగా పాఠశాల విద్యారంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో చర్చించకుండా, కనీస అవగాహన కల్పించకుండా పథకాన్ని ఆమోదించడం శోచనీయం. విద్యారంగంలో ముఖ్యంగా పాఠశాల విద్యారంగంలో ఏకపక్షంగా చేస్తున్న ఈ ప్రయోగాలు పాఠశాల విద్యపై తీవ్ర ప్రభావం చూపించే ప్రమాదం లేకపోలేదు. నూతనంగా ప్రవేశపెడుతున్న సమగ్ర శిక్షా అభియాన్ పథకం పట్ల అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన ముందస్తు ప్రణాళికలు సమన్వయంతో రూపొందించుకొని సమర్ధవంతంగా అమలు చేయగలవని ఆశిద్దాం.

(7వ పేజీ తరువాయి )

## మోడీ పాలనలో పెట్రో మంటలు

ఉత్పత్తికి 35 రూపాయలుకంటే ఎక్కువ ఖర్చు కాదు. ఇప్పుడు 83 రూపాయలు అమ్ముతున్నారంటే, అదంతా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వడ్డిస్తున్న పన్నులే.

కేంద్ర ప్రభుత్వం గత నాలుగేళ్ళలో పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని 120%, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని 380% పెంచినది. ఇటీవల కేంద్ర పెట్రోలియం శాఖామంత్రి ధర్మేంద్ర ప్రదాన్ కేంద్రం ఎక్సైజ్ సుంకాలను తగ్గించదని, కావాలంటే రాష్ట్రాలు వ్యాట్ తగ్గించాలని కోరారు. పెట్రోలియం ఉత్పత్తులను జిఎస్‌టి పరిధిలోకి తెస్తే వినియోగ దారుడిపై భారం గణనీయంగా తగ్గుతుంది. జిఎస్‌టి అత్యధిక పన్ను శ్లాబు 28% పరిధిలోకి చేర్చినా పెట్రో ధరలు బాగా తగ్గుతాయి. కాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఉత్పత్తులను జిఎస్‌టి పరిధిలోకి తీసుకోవటానికి యిష్టపడటం లేదు.

### ప్రజాజీవితంపై ప్రభావం :

పెట్రోలియం, డీసెల్ ధరల పెరుగుదల ప్రజా జీవితంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. సాధారణ మనిషి ఒక లీటరు పెట్రోలు కొనుగోలుకు రోజువారీ వేతనంలో దాదాపు 20% ఖర్చు పెట్టవలసి వస్తుంది. ప్రభుత్వాలు పన్నులు తగ్గించుకోవాలని దేశంలోని వ్యాపార, వాణిజ్యా సంస్థలు కోరుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో సరుకు రవాణాకు ఉపయోగించే వాహనాలు 4.5 లక్షలకుపైగా ఉన్నాయి. బస్సులు, మినీ బస్సులు వంటివి మొత్తం కలిపితే 7 లక్షల వరకు వున్నాయి. డీసెల్ ధరలు పెరుగుదల వలన ప్రయాణికులపై అదనపు చార్జీలు వసూలు చేస్తారు. డీసెల్ ధరలు పెరగడంతో లారీలను 20% మేరకు అమ్మేశామని లారీ యాజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులపై నెలకు అదనంగా 500 రూపాయలు, కార్లకు అదనంగా నెలకు వెయ్యి రూపాయల వరకు ఖర్చు కావచ్చు. చమురు ధరల పెరుగుదల ప్రభావం పెట్రోలు డీలర్లపై కూడా పడినది. పెట్రోలియం, డీసెల్ ధరల పెరుగుదల మొత్తం ప్రజానీకం, ఆర్థిక వ్యవస్థపై ప్రభావాన్ని చూపుతున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్నులు తగ్గించుకోవటం ద్వారా వీటిని ధరలను తగ్గించవచ్చు లేదా పెట్రోలియం ఉత్పత్తులను అత్యవసర వస్తువుల జాబితాలోకి తెచ్చి, కేంద్ర ప్రభుత్వమే ధరలను నియంత్రించే విధానాన్ని తిరిగి అమలులోకి తేవాలి. ఆర్థిక సంస్కరణలు అమలులోకి వచ్చిన తరువాత ధరల నియంత్రణను ఎత్తివేశారు. అందువలన ప్రజలకు కలిగే నష్టం ఇప్పుడు బాగా బోధపడుతున్నది.

పెట్రోల్, డీసెల్ ధరలు ఇదే విధంగా పెరిగితే వాటి ధరలు లీటరు 100 రూపాయలకు పెరగవచ్చు. 2019 ఎన్నికలలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం నేర్పుతారు.

# ఆడపిల్ల

ఈతకోట సుబ్బారావు
9440529785

ముక్కనుమ దాటి మూడోరోజు. సరిగ్గా స్కూళ్లకి సెలవులు ముగిసి తిరిగి ప్రారంభమౌతున్న రోజు. గంగ, గోమతి స్నానాలు గట్రా పూర్తి చేసుకొని రెడీ అయిపోయారు. గోమతి స్కూలుకి, గంగ వెటర్నరీ హాస్పిటల్‌కీను. ముక్కనుమనాడు గంగను చెరువుకి తీసుకెళ్ళి ఎండుగడ్డితో వళ్లంతా తోమి ప్రత్యేకంగా అలంకరించాడు హనుమంతప్ప. దీపోత్సవంలో గంగ అలంకారం చూసి ముచ్చట పడని వాళ్ళు లేరు. కాని ఈ రోజు మాత్రం సర్ఫ్‌నీళ్లతో శుభ్రంగా స్నానం చేయించాడు. గుమ్మం ముందు గంగను నిల్చోపెట్టి ఓసారి పరిశీలనగా చూశాడు. గంగ పరిశుభ్రంగా గంగానదిలా ఎంతో దివ్యంగా కనిపించింది. పైతుండు అందుకొని కళ్లపైన కుంకుమ పొడిని వాటంగా తుడిచేశాడు. యముని మహిషపు పట్ట మహిషిలా వుంది గంగ యిప్పుడు.

"ఏంటి పెదనాన్నా! గంగను పెళ్ళికూతురు చేశావు. సంతకు తీసుకెళ్తున్నావేంటి?" స్కూలు బ్యాగ్ భుజానికేసుకుంటూ అడిగింది గోమతి.

"సంతకి కాదురా, కన్నతల్లీ! ఆస్పత్రికి తీసుకెళ్తున్నాను" యథాలాపంగా అన్నా మనసెక్కడో చివుక్కుమంది.

నిన్నటేడాదే పెద్దమనిషైంది గోమతి. చెప్పకూడనిది చెప్పాడేమో అనిపించక పోలేదు. కాని ఈ కాలం పిల్లలకి అన్నీ తెలిసి పోతున్నాయి. ఈ మధ్య స్కూళ్లలో కూడా పిల్లలు ఎదగటానికి ముందే అన్ని విషయాలు సమగ్రంగా బోధించాలనే రచ్చ కూడా కొనసాగింది చాన్నాళ్ళు.

"ఏం – నిన్నటిదాకా పాలు బాగానే యిచ్చిందిగా" గోమతి సందేహం.

"పాలకోసం కాదులేరా! నువ్వు స్కూలుకెళ్ళు" వీలైనంత క్లుప్తంగా సమాధానం యిచ్చాడు హనుమంతప్ప. గోమతి తలపైన చెయ్యేసి సాదుతూ "ఇంకెన్ని సార్లు తల్లివౌతావమ్మా తల్లీ! ఇప్పటికిది నాలుగోసారి. ఏంటో, మీకు మాత్రం కుటుంబ నియంత్రణ వర్తించదు" అంటూ వెళ్ళిపోయింది.

కూతురు వెళ్లిపోయిన చాలాసేపటి తర్వాతకాని బోధపడలేదు హనుమంతప్పకి. ఆరిందాలా మాట్లాడి వెళ్ళిపోతున్న గోమతి వైపు అలాగే చూస్తూ వుండిపోయాడు చాలాసేపు.

గోమతి తమ తమ్ముడి కూతురు. తనకు పెళ్లై పద్నాలుగేళ్లు దాటినా సంతాన యోగం కలగలేదు. పిల్లల్ని గురించి ఆలోచించటం మానేశాక తల్లి దీర్ఘాలు తీయటం ప్రారంభించింది. ఎలాగూ లక్ష్మికి తల్లయ్యే అదృష్టం లేదు కాబట్టి కొడుక్కి మరో పెళ్లి చేయాలని నిశ్చయించుకుంది. పిల్లలు పుట్టక పోయినా లక్ష్మికి సవితిని తేవాలనే వూహనే తట్టుకోలేక పోయాడు హనుమంతప్ప. వెంటనే తమ్ముడి కూతురు గోమతిని ఆర్నెల్ల పసిపాపగా వున్నప్పుడు తీసుకొచ్చి లక్ష్మి వళ్లో వేశాడు. తల్లి రామదేవమ్మ అయిష్టంగా అయినా ఆ చర్యని



అంగీకరించక తప్పలేదు. గోమతి చురుకుదనం, నిత్యం నవ్వుతూ ఉండే తత్వం రామదేవమ్మనీ అలరించింది. సొంత మనవరాలు, పైగా వొకేరక్తం పంచుకున్న అన్నదమ్ముల బిడ్డ కావడం కూడా వొక కారణం కావచ్చు. ప్రాణం కన్న మిన్నగా చూసుకుంటుంది గోమతిని.

ఎవరి పోలిక వచ్చిందో తెలియదు కాని గోమతి లక్ష్మిని 'అమ్మా'! అంటుంది. హనుమంతప్పని మాత్రం పెదనాన్నా అనే పిలిస్తుంది. స్కూలు నుండి తిరిగొచ్చిన అరగంట లోపల అమ్మ కనిపించకపోతే యిల్లు పీకి పందిరేస్తుంది. అమ్మకేమయిందో అన్న ఆందోళన. రామదేవమ్మ సర్దిచెప్పబోతే తోక తొక్కిన తాచులా రయ్యిన ఎదురు తిరిగి 'ముసల్దానా! నోరు కుట్టేసుకో. నీ కాకమ్మ కబుర్లు కట్టిపెట్టి, అమ్మ ఎక్కడికెళ్లిందో చెప్పు" అంటూ నిలదీస్తుంది. నానమ్మకి గోమతి గోమతి కోపమన్నా ప్రేమే. ఎంతో ముచ్చటపడి పోతుంది. ఆ చిందుల్ని చూస్తూ ఇంట్లో లేగదూడ చేసే అల్లరిని తలచుకుంటుంది.

"అమ్మా! ఓ సారి గంగకి ఎదురు రావే..." అన్నాడు హనుమంతప్ప బైల్దేరబోతూ.

'మొగుడు సచ్చిన ముండని. నే నెదురావటం దేనికి? నీ పెళ్లాన్ని పిలు..." రామదేవమ్మ అంటానికి అన్నదేకాని కోడలు గొడ్రాలన్న విషయం చటుక్కున గుర్తుకొచ్చి తనే లేచి నిలుచుంది.

''మొగుడు సచ్చినా ముగ్గురు పిల్లల తల్లివి నువ్వు. ఇలాంటప్పుడు నీలాంటోళ్లే ఎదురావాలి" సమర్థించుకొచ్చాడు హనుమంతప్ప.

గంగ రెండో అడుగు వేస్తున్నప్పుడు పరుగు పరుగున గుమ్మం బైటకొచ్చి భళ్లున వాంతి చేసుకుంది లక్ష్మి. హైరానా పడ్డాడు హనుమంతప్ప. ఆశ్చర్యంగా కోడలివైపు చూసింది రామదేవమ్మ. నెమ్మదిగా లక్ష్మి చెవులు మూస్తూ.. "ఏంటే కోడలు పిల్లా! ఎన్నో నెల?" అంటూ వాకబు చేసింది.

సిగ్గు పడుతూ మూడు వేళ్ళని చూపింది లక్ష్మి. అప్పటికి ఆవిడ వాంతి కూడా ఆగిపోయింది.

"సరే, నువ్వెళ్లరా పెద్దోడా! ముందు గంగకి ఇంజిక్షన్లు వేయించి తీసుకురా. సాయంత్రం కోడల్ని డాక్టరి దగ్గరకి తీసుకెళ్లొచ్చు". మాటలో, స్వరంలో అధికారం ధ్వనించింది. తల్లివైపు గమనింపుగా చూస్తూ గంగని ముందుకు అదిలించాడు.

ఆ క్షణంలో హనుమంతప్ప మొహం జేవురించింది. పద్నాలుగేళ్ళ తర్వాత, ఒక దీర్ఘకాల నిరీక్షణ ఫలించి లక్ష్మి తల్లికాబో తుంటే రామదేవమ్మలో ఏ కోశానా ఆనందపు ఛాయ కనిపించలేదు. నామమాత్రంగా నైనా ముఖంలో చిరునవ్వు చోటుచేసుకోలేదు. తండ్రే గనక బతికి వున్నట్టయితే ఈ పాటికి వీధి వీధంతా ఎంత ఆనందంగా గంతులేస్తూ తిరిగేవాడో! కనిపించిన ప్రతి ఒక్కరి చెవిలో ఈ వార్త వేసి, ఎంత హంగామా సృష్టించేవాడో! దురదృష్టం ఇప్పుడాయన లేదు.

అందుకే వరమిచ్చిన దేవుడికి థ్యాంక్స్ చెపుతున్నట్టుగా ఓసారి ఆకాశం కేసి చూసి, ముందుకు కదిలాడు.

"రేయ్ పెద్దోడా! బెంగ్లూరు నుండి ఇంజిక్షన్ తెప్పించావా గంగకోసం?" అంటూ ముంగిట్లో నిలబడి కేక పెట్టి అడిగింది రామదేవమ్మ.

"ఆ... ఆ.... వచ్చేసిందొచ్చేసింది. అందుకే కదా, యివాళ తీసుకెళ్తున్నా!" తల వెనక్కి తిప్పి చెప్పినప్పుడు గమనించాడు... లక్ష్మి మళ్ళీ వాంతి చేసుకుంటుంది. కొడుకు వెనక్కి వస్తాడేమో అన్న అనుమానం కొద్దీ రామదేవమ్మ వెళ్ళమన్నట్టు సైగ చేసింది. తిరిగి తిరిగి చూస్తూ గంగతో పాటు కదిలాడు హనుమంతప్ప.

ప్రతి తడవా గంగ ఎదకొచ్చినప్పుడల్లా బెంగుళూరు నుండి గేద దూడ పుట్టడం కోసం పదిహేను వందలు పెట్టి స్పెర్మ్ యింజక్షన్ తెప్పిస్తుంటాడు హనుమంతప్ప. గత మూడు ఎదలకు అలాగే జరిగింది. గేదె దూడలే పెట్టాయి. అవీ యిప్పుడు పాలిస్తున్నాయి. పాడి మీద బతికేవాళ్లకి దున్నలు పుడితే కలిసిరావటం కష్టం. కాబట్టే తన గేదెలు ఎప్పుడు ఎదకొచ్చినా స్పెర్మ్ యింజెక్షన్లు తెప్పిస్తుంటాడు. ప్రస్తుతం యింట్లో ఒకటికి పన్నెండు గేదెలున్నాయంటే కారణం అదే.

♦♦♦

దేవుడు వరమిచ్చినా ఒక్కోమారు పూజారి కరుణ లభించటం గగనం – అనటానికి ప్రత్యక్ష ఉదాహరణగా మారిపోయింది హనుమంతప్ప పరిస్థితి. గొడ్డు చెట్టు పైన వసంతం ప్రవహించి ఓ కాయ కాపు కొస్తే, ఇంటికి పెద్దదిక్కైన కన్నతల్లే దాన్ని అర్థాంతరంగా కోసేయ మంటోంది.

అటు భార్యను అనునయించలేక, ఇటు తల్లి మాటని కాదనలేక అడ్డకత్తెరలో పోకచెక్కై పోయాడు హనుమంతప్ప.

అసలు గొడవ ప్రారంభమైంది లక్ష్మిని డాక్టరమ్మ దగ్గరికి తీసుకెళ్ళిన క్షణాన్నుంచే. తీసుకెళ్ళక పోయినా బావుణ్ణు. కాని ఆత్రుత హనుమంతప్పని క్షణం ఆగనీలేదు. ఆ డాక్టరమ్మకి సంబంధించిన ల్యాబ్‌లోనే శంకరప్ప టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు.

ఇప్పుడు నాలుగు మాసాల కడుపు తీయించేయమంటుంది రామదేవమ్మ. ఆడపిల్ల తనకు అక్కర్లేదని పంతం పట్టుక్కూచుంది.

ఎంతసేపూ తన మాటేకాని లక్ష్మి వైపు నుంచి క్షణం ఆలోచించదు. సరిగ్గా తనకి పదిహేనేళ్ల వయసులో ఇంటికి కోడలిగా వచ్చింది లక్ష్మి. ఆ రోజు లగాయితు ఈ క్షణం వరకూ అత్తగారి మాటకు ఎదురు చెప్పింది లేదు. ఏనాడైనా తనకిది కావాలని అడిగిందీ లేదు. నలభై మూడేళ్ళ వయసులో తల్లి కాబోతున్నా ఆ కోరికా తీరేటట్టు లేదిప్పుడు.

"వరే చిన్నాడా! నువ్వేం చేస్తావో, ఏ మాత్తర్లు యిస్తావో నాకనవసరం. వచ్చే ఆదివారానికంతా అంతా శుభ్రంగా ముగిసిపోవాల" కరాకండిగా రామదేవమ్మ చెప్తుంటే పాలల్లో తోడుపెడుతున్న లక్ష్మి కళ్లలోంచి నాలుగు చుక్కలు కూడా పాలగిన్నెలో ఒలికిపోయాయి.

"అదేమంత పెద్ద విషయం కాదు. కాని ఒప్పుకోవలసిన వాళ్ళు ఒప్పుకోవాలి కదా" అన్నవైపు చూస్తూ ఆయన అంగీకారమే మిగిలిపోయిందన్నట్టుగా అన్నాడు శంకరప్ప.

హనుమంతప్ప కళ్లు లక్ష్మిపైనే వున్నాయి. ఆమె పాలలో తోడు వేయటం, దాంతో పాటు నాలుగు కన్నీటి చుక్కలూ తోడుకు తోడు కలవటమూ నిశితంగా గమనిస్తూనే వున్నాడు.

"ఏరా పెద్దోడా! నువ్వే మంటావు' అవునా? కాదా?"

రామదేవమ్మ గొంతులో వేయి పిడుగులు ఒక్కసారిగా వురుముతున్నట్టనిపించింది హనుమంతప్పకు. మౌనంగా తల్లికేసి చూస్తు వుండిపోయాడు.

వాస్తవానికి సమస్య తనదికాదు. అత్తా కోడళ్ల పరిధిలోనిది. అత్తకి కోడలంటే లెక్కలేదు.

"ఏరా అవునా? కాదా?" తల్లి స్వరం మరింత పెంచి అడిగింది. ఆ స్వరానికి యిల్లంత మారుమోగిపోయింది. ఆ అరుపుకా అన్నట్టు గోమతి లోపలిగదిలోంచి యివతలికి వచ్చింది.

"ఏంటీ మహాసభ....?" ఆమె ప్రశ్న విని ముందుగా శంకరప్ప వులికి పడ్డాడు. తర్వాత రామదేవమ్మ చురచురా చూస్తూ "పిల్ల పిచ్చుకవి. పెద్ద విషయాలు నీకెందుకు? వెళ్లి బుద్ధిగా చదువుకో పో" అనటం. గోమతికి పౌరుషం ముక్కు మీదికి ఎగబాకటం ఒక్కసారిగా జరిగిపోయాయి.

"పెద్ద విషయాలంటే ఏంటే ముసిలీ! వయసులో పెద్ద చిన్న చిన్న విషయాలు, చిల్లర విషయాలు మాట్లాడితే అవి పెద్ద విషయాలైపోతాయా? అమ్మ కడుపుతో వుంది. పెదనాన్నకి తండ్రిని కావాలన్న కోరిక తీరకుండా నీవు, శంకరం నాన్నా అడ్డు పడుతున్నారు. అంతేనా?" వాళ్ల మధ్యలోకి నడుస్తూ "అంతే లేదు. ఇంతే లేదు. ముందు నువ్విక్కణ్ణుంచి వెళతావా? లేదా?" మీది మీదికి వచ్చేసింది రామదేవమ్మ.

వాళ్ళ నలుగురి మధ్యలో చక్కు ముక్కులేసుకుని కూచుంటూ "వెళ్లను. ఏం? నన్నుకూడా అమ్మ కడుపులో పెరుగుతున్న ఆడపిల్లని చంపేయాలనుకున్నట్టు ఏ మందో మాకో శంకరం నాన్నతో పెట్టించి చంపేస్తావా? నేను రెడీ. చంపెయ్" అంది గోమతి.

రామదేవమ్మ స్థాణువైపోయింది. ఆమాట విన్నాక శంకరం ముఖంలో కవళికలన్నీ మారిపోయాయి. లక్ష్మి పరుగులాంటి నడకతో వచ్చి గోమతిని ఆమాంతం కౌగలించుకుంది.

చాలా సేపటికి కాని తేరుకోలేక పోయింది రామదేవమ్మ. శంకరంతో అంది – "చూశావారా! నిన్నగాక మొన్న పుట్టిన పేగు ముక్క ఎన్నెన్ని మాటల మూటలు నేర్చిందో! దీన్ని కడుపులో పెట్టుకొని పెంచానురా. దీని బుద్ధి పెరగాలని అప్పుడే పితికిన

**(తరువాయి 14వ పేజీలో)**

# ట్రంప్ జిత్తులమారి తనంతో రోజు ఉద్రిక్తంగా ప్రపంచం

2016లో అమెరికాలో డోనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి రోజుకొక తీవ్ర ప్రకటనతో ప్రపంచ దేశాలతో సంబంధాలు వెడెక్కడం ప్రారంభించాయి. 2008 సంక్షోభం నుంచి కోలుకోని అమెరికా ఆర్థిక వ్యవస్థ రోజురోజుకీ ఊబిలోకి కూరుకు పోతున్నట్లుగా కనిపిస్తున్నది. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశాలలో మితిమీరిన లాభార్జనతో కూడిన దురాశ, చివరికి ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలనే సర్వనాశనం చేస్తుందనే దానికి అమెరికానే ప్రత్యక్ష ఉదాహరణ. ఏ దేశ ఆర్థిక వ్యవస్థనైనా బలంగా నిలబెట్ట గలిగేది ఆ దేశ ప్రజల కొనుగోలు శక్తే. దీనికి ఆర్థిక శాస్త్ర సూత్రాలు పెద్దగా తెలుసుండాల్సిన అవసరం లేదు. అయితే ప్రపంచీకరణ పేరుతో అడ్డూ అదుపూ లేకుండా ఏదో ఒక పేరుతో 3వ ప్రపంచ దేశాలను కొల్లగొట్టే పనిలో తీరిక లేకుండా గడిపిన అమెరికా తమ దేశ ప్రజలకు ఉపాధి కల్పించడంలో బొక్కబోర్లా పడింది. దానికి తోడు ఇతర దేశాలను భయపెట్టి తమ చెప్పుచేతుల్లో పెట్టుకోవడానికి రక్షణరంగం మీద పెట్టిన ఖర్చు, నేలవిడిచి సాము చేసినట్లు ఉత్పత్తితో ఏ మాత్రం సంబంధం లేకుండా పేక మేడలలాగా కట్టు కుంటూ వెళ్ళిన షేర్ మార్కెట్ వ్యవస్థ, విష సంస్కృతి ఆర్థిక వ్యవస్థ దివాలాకు కొన్ని కారణాలు. ఈ పరిస్థితులను పెద్దగా అధ్యయనం చేయని ప్రజలు, ఇలాంటి పరిస్థితులు తలెత్తిన సందర్భాలలో మిత వాదం వైపు మొగ్గు చూపడం చారిత్రక కాలం నుంచి మొదలు పెడితే చాలామంది దగ్గరికి వెళ్తుంది. ప్రస్తుతం భారత పాలకులు దీనికి మినహాయింపుకాదు. ఈ నేపథ్యంలో "అమెరికా అమెరికా ప్రజల కోసమే" అనే నినాదంతో, "అన్నింటా అమెరికానే ఫస్ట్" అంటూ ట్రంప్ అనూహ్య విజయం సాధించినప్పటి నుంచీ వాణిజ్య పోరాటానికి తెరలేపాడు. అసలు ఈ వాణిజ్య పోరాటానికి అసలు కారణం ఎన్నికల సమయంలో ప్రజలకు తాను పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పిస్తాన్న హామీనే ప్రధాన కారణం. దానిని సాధించ లేని పరిస్థితులలో యుద్ధ వాతావరణం నెలకొల్పడం వారికి అవసరమైనది. ఏతావాతా (అమెరికా) ట్రంప్ ప్రస్తుతం చేస్తున్న మొత్తం హడావిడి వ్యూహాత్మకమైనది. అమెరికా ప్రయోజనాలే లక్ష్యంగా చేయబడుతున్నది.



కె.నాగమల్లేశ్వరరావు
ఐక్యఉపాధ్యాయ
సంపాదకవర్గ సభ్యులు

ఇప్పటికే ట్రంప్ చైనా దిగుమతులపై దిగుమతి సుంకాలను భారీగా పెంచుతున్నట్లు ప్రకటించారు. ముఖ్యంగా ఉక్కు, అల్యూమినియం లాంటి దిగుమతులపై ఈ సుంకాలను విధించడానికి అమెరికా సిద్ధపడింది. దీనికి ధీటుగా చైనా కూడా స్పందించింది. దాదాపు 128 రకాల అమెరికా ఉత్పత్తులపై 25శాతం వరకూ సుంకాలను పెంచేటందుకు చైనా నిర్ణయం తీసుకుంది. అమెరికా నిర్ణయం వెనుక యూరోపియన్ దేశాల ఆలోచనలు కూడా ఉండే అవకాశం లేకపోలేదు. ఎందుకంటే ఏ ఒక్క యూరప్‌దేశ ఆర్థిక వ్యవస్థ సజావుగాలేదు. రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యమే "బ్రెగ్జిట్"ను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఇక్కడ వాస్తవంగా గమనించాల్సిన విషయాలేమంటే ప్రపంచీకరణ పేరుతో గత 25 సం॥లుగా అమలు చేయబడిన ఆర్థిక విధానాల పర్యవసానంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆవిష్కరిస్తూ, వాటి యాజమాన్య హక్కులను తాము కలిగి ఉండి, ఉత్పత్తి పద్ధతులను తృతీయ ప్రపంచ దేశాలకు విక్రయిస్తూ సంపదను పోగేసిన పాశ్చాత్య దేశాలు, ఉత్పత్తికి దూరమై ఉపాధి అవకాశాలను కోల్పోయాయి. ఇంకపైన పెట్టుబడికి సరిహద్దులు చెరిపేసి లాభాల వేటలో ఆర్థిక అరాచకం సృష్టించాయి. ఒక ప్రముఖ కవి చెప్పినట్లు "అలజడి అరంభం ప్రజలందరిలోనా! పెట్టుబడి కట్టుకథ గుట్టు తెలిసిపోయింది. అగ్రరాజ్య ఉగ్రవాదం బట్టబయలైంది" అన్నట్లు వాస్తవాలు సంక్షోభాల రూపంలో బయటపడ్డాయి. దీని నివారణ చర్యగా అమెరికా చైనాతో వాణిజ్య యుద్ధానికి తెరలేపింది. వాస్తవానికి వీటిని అమలు చేయడం అమెరికాకు అంత తేలిక వ్యవహారం కాదు. ఎందుకంటే అనేక రకాల ఉత్పత్తులపై అమెరికా చైనాపైనే ఆధారపడి ఉంది. కొన్ని రకాల వస్తువులను అసలు ఉత్పత్తి చేయడమే మానేసింది. పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలు సరుకులను చైనా నుండి దిగుమతి చేసుకొని ప్రపంచవ్యాప్తంగా తమ షాపింగ్ మాల్స్‌లో అమ్ముతున్నారు. అనేక అమెరికా దిగుమతు లపై చైనా సుంకాలు పెంచితే అమెరికా మరింత ప్రమాదంలో పడే అవకాశం ఉంది. అందువల్ల అమెరికా ఆంక్షలు, సుంకాల ద్వారా లేవనెత్తిన ఈ వాణిజ్యయుద్ధం చైనాకంటే అమెరికాకే ఎక్కువ నష్టాన్ని కలిగిస్తుంది.

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ) పేరుతో ఆయా దేశాల అంతరంగిక వ్యవస్థల్లోకి జొరబడి, ఆధార్, ఫేస్‌బుక్ లాంటి సాంకేతిక, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల యొక్క గోప్యతను హరించడం మనం చూశాము. అంతేకాక సామాజిక భద్రత, సంక్షేమాలను దెబ్బతీయం, ఉద్యోగులు, కార్మికులు, ఉపాధ్యాయుల బేరమాడే శక్తిని దెబ్బతీయడం వంటివన్నీ ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను సర్వనాశనం చేశాయి. "ఎవడు తీసిన గోతిలో వాడే పడతాడన్నట్లు" పరిణామాలున్నాయి.

ఇటీవల భారత దేశం అమెరికా, ఇజ్రాయెల్ లాంటి దేశాలకు బాగా దగ్గరకావడం మనం చూస్తున్నాము. ఇది మన దేశ ప్రజల స్వభావానికే విరుద్ధమైనది. హెచ్-1బి వీసాల పేరుతో భారత విద్యా ర్ధులను, ఉద్యోగార్ధులను వదలించుకునే పని అమెరికా చేసింది. తాత్కాలికంగా కొన్ని మినహాయింపులు ఇచ్చినట్లుగా కనిపించినా, ఏ లాభం లేకుండా అమెరికా మనతో స్నేహం చేయదన్నది మన పాలకులు గ్రహించాలి. ఎందుకంటే ఐటి రంగ సంక్షోభ ప్రభావంతో లక్షలాది మంది భారతీయులు ఉద్యోగాలు కోల్పోయారు. చాలా తక్కువ వేతనాలకు దారుణమైన శ్రమదోపిడీకి గురవుతున్నారు.

మొత్తంగా చూసినప్పుడు అది బ్రెగ్జిట్ అయినా, అమెరికా వాణిజ్య ఆంక్షలైనా ప్రపంచీకరణ, సరళీకరణ విధానాలను ఆయా దేశాల ప్రజలు తిరస్కరించారు అనేది సత్యం. దీన్ని ఇలా చూస్తేనే స్పష్టంగా అర్ధమవుతుంది. దీనికి పరిష్కారం వాణిజ్య యుద్ధాలు కాదు. ఉద్యో గులు, కార్మికుల హక్కులు కాపాడబడడం, ఉద్యో గాల కల్పన. వాస్తవ ఉత్పత్తిని పెంచడమే తప్ప మరో మార్గం లేదు.

(12వ పేజీ తరువాయి )

## ఆడపిల్ల (కథ)

పాలల్లోంచి తీసిన తెరపివెన్నముద్దలు తినిపించాను. ఇన్నిన్ని మాటలు నేరుస్తుందని అనుకోలేదు".

"అది యింకా చిన్నపిల్ల. దానికేం తెలుసు మన బాధలు. దాని మాటలు పట్టించుకోకు" శంకరప్ప మాటలకి అడ్డొస్తూ... "శంకరం నాన్నా ! నిజమే. నేను చిన్నపిల్లనే. కాని ఆడపిల్లని. ఆడ పిల్లకి పుట్టే హక్కులేనప్పుడు. నాన్నమ్మకీ పుట్టే హక్కులేదు. అమ్మకీ పుట్టే హక్కులేదు. నాక్కూడ లేదు" అంటూ మూడు చిన్నపాటి సీసాలు ముందు పెట్టింది.

హనుమంతప్పకి అనుమానం వచ్చింది "అమ్మా! ఏవిట్రా అవి?" అని అడిగాడు

"యాసిడ్ బాటిళ్ళు..." అంది ముక్తసరిగా...

"అవి దేనికమ్మా" హనుమంతప్ప గొంతు వణికింది.

"పుట్టే హక్కులేని వాళ్లు చావటానికి. మీకు అంతా వ్యాపారమే. పాలకి బర్రెలే కావాలి. కాయలు కాసే చెట్టే కావాలి. గుడ్లు పెట్టే కోళ్లే కావాలి. అవన్నీ నేను, నాన్నమ్మ అమ్మ చేయలేం. అందుకే ఏయ్! ముసిలీ! రా. తాగేద్దాం" అంటూ ఓ బాటిల్ మూత తీసింది.

హనుమంతప్ప అదాటున కూతుర్ని కౌగలించేసుకున్నాడు. "అమ్మా! అంతపని చేయొద్దురా, గోమతీ!" అంటూ పెనుగులాడి బాటిల్‌ని దూరంగా విసిరికొట్టాడు. లక్ష్మి కూడా ఏడుస్తూ వచ్చి "నువ్వు లేకుంటే నాకు ఈ బతుకొద్దురా" అంది బిడ్డని బాహువుల్లో పొదువుకుంటూ.

రామదేవమ్మ, శంకరప్ప మంచు శిల్పాలైపోయారు. ఇద్దరి మనస్సుల్లో వొకే ప్రశ్న - "పుట్టాల్సిన ఆడపిల్లల్ని చంపేస్తున్నాం. అంతకు ముందే పుట్టిన ఆడపిల్లల్ని ఏం చేయాలి? అని.

(సాహిత్య ప్రస్థానం మాసపత్రిక ఏప్రిల్ 2018 సౌజన్యంతో)

## కవిత నేల రాలుతున్నపసి మొగ్గలు

- కుప్పిలి కామేశ్వరరావు, శ్రీకాకుళం

ముక్కు పచ్చలారని పసి కూనలు
ముద్దులొలికే వయసులోనే
కామాంధుల కాటుకు బలైపోతుంటే
నిర్భయ చట్టాలు నీచపు వృత్తిని
నియంత్రించలేకపోతుంటే
బాబాలు బరితెగిస్తుంటే
చట్టాలు చేసే పాలకులే
అత్యాచారులకు అభయమందించి
అందల మెక్కిస్తుంటే
అబల ఆప్యాయతలను అలసత్వంగా భావించి
తల్లి, చెల్లి అక్క అత్త కుమార్తె అనే
బంధుత్వాలు బధిర పదాలౌతుంటే
ప్రతి అంశం రాజకీయ అస్త్రాలౌతుంటే
రాక్షస క్రీడాకారులు పక్షాన
రక్తబంధువులై నిలుస్తుంటే
ఓట్లు, సీట్లు ఎత్తులతో
మానవ విలువలు మరణ శాసనాలౌతుంటే
అబల మాన ప్రాణాలు అవసర వస్తువులౌతుంటే
ప్రాచీన సంస్కృతికి వారసులమని
చంకలు చరిసి మురిసిపోతుంటే
మా "నవ" సంస్కృతి కన్న పసు
సంస్కృతే మిన్నగా భావిస్తుంటే?
అబల సబలగ నిలువనంతకాలం
మృగ రాయళ్ల ఆగడాలు పేచ్చు మీరుతునే ఉంటాయి
పసి మొగ్గలు నేల రాలుతునే ఉంటాయి

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

ఐక్యఉపాధ్యాయకు కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపిస్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండటం వలన ప్రచురించడం ఇబ్బందిగా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు.

సంపాదకవర్గం
ఐక్యఉపాధ్యాయ

### సిఎఫ్ఎంఎస్ సమస్యలపై

సిఎఫ్ఎంఎస్ ద్వారా జీతాలు చెల్లించుటలో ఏర్పడిన సమస్యలు పరిష్కారం చేయాలని ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి యం.రవిచంద్ర గారికి ప్రాతినిధ్యం చేయడంతో పాటు మే 14వ తేదీన ఆందోళనలకు పిలుపునివ్వడం జరిగింది.

1. పెండింగ్‌లో వున్న పిఎఫ్ లోన్లు వెంటనే చెల్లించాలి. రిటైర్ అయిన వారికి ఫైనల్ పేమెంట్స్ ఇవ్వాలి.
2. 2018 తర్వాత రిటైర్ అయిన వారికి పెన్షన్, గ్రాట్యుటీ చెల్లింపులకు సిఎఫ్ఎంఎస్‌లో తగిన ఏర్పాటు చేయాలి.
3. ఎయిడెడ్, ఏపి మోడల్ స్కూల్ టీచర్స్ జీతాలు సిఎఫ్ఎంఎస్ ద్వారా చెల్లింపుకు ఏర్పాట్లు చేయాలి.
4. సిఎఫ్ఎంఎస్‌లో ఎదురైన సమస్యలు ఆన్‌లైన్‌ల ద్వారా తెలిపిన వారికి పరిష్కారం చేయుటకు ప్రత్యేకంగా టీమ్ ఏర్పాటు చేయాలి.

ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి పై సమస్యల గురించి సిఎఫ్ఎంఎస్ సిబ్బందితో చర్చించి పరిష్కారానికి తగు ఆదేశాలు ఇవ్వడమైనది.

### శ్రీకాకుళం జిల్లా - హిందీ పండిట్ జీతాలు చెల్లించాలి

శ్రీకాకుళం జిల్లాలో ట్రిబ్యునల్ ఉత్తర్వుల ద్వారా నియమించబడిన హిందీ ఉపాధ్యాయులు (2002 డిఎస్‌సి)కు సుమారు 9 నెలలుగా జీతాలు లేనందున వెంటనే జీతాలు చెల్లింపు ఉత్తర్వులు ఇవ్వాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ఆదిత్యనాధ్‌దాస్ గారికి, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర గారికి ప్రాతినిధ్యం చేయడమైనది. ఆర్థిక శాఖ అనుమతి కొరకు ఫైలు వెళ్ళినది. ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి త్వరలో తగిన ఉత్తర్వులు ఇస్తామని హామీ ఇచ్చారు.

### 2008 డిఎస్‌సి (హామీ పత్రాలు) ఉపాధ్యాయుల వేతన సవరణ ఉత్తర్వులు ఇవ్వాలి

2008 డిఎస్‌సిలో సెలక్టు అయి హామీ పత్రాల ద్వారా 2012లో పోస్టింగ్స్ పొందిన ఉపాధ్యాయులు గత పిఆర్‌సి వేతన స్థిరీకరణ జూనియర్స్ కంటే తక్కువ వేతనాలు పొందుతున్న కారణంగా వేతన సవరణ ఉత్తర్వులు ఇవ్వాలని ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి మరియు ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు గారితో ప్రాతినిధ్యం చేయడమైనది. ఆర్థికశాఖ మంత్రి అధికారులతో చర్చించి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

### స్పెషల్ టీచర్స్ నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి

1984 నుండి కేవలం రూ.398/-ల జీతంతో స్పెషల్ టీచర్స్‌గా నియమించిన వారికి స్పెషల్ టీచర్స్‌గా పనిచేసిన కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని ఆర్థికశాఖ కార్యదర్శి, ఆర్థికశాఖ మంత్రిగారికి ప్రాతినిధ్యం చేయడమైనది.

విద్యాశాఖ నుండి ప్రతిపాదనలు అందిన వెంటనే పరిశీలించి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. నోషనల్ ఇంక్రిమెంట్స్ ఫైలు ప్రభుత్వానికి పంపేదశలో ఉన్నది.

### నెలవారీ ప్రమోషన్స్ ఇవ్వాలి



పి.బాబురెడ్డి

ఉమ్మడి సర్వీస్ రూల్స్ ఉత్తర్వులు కోర్టు పరిధిలో ఉన్నందున ఆగస్టు 2017 తర్వాత రాష్ట్రంలో ప్రమోషన్స్ నిలిచిపోయాయి ఫలితంగా అనేకమంది సీనియర్ ఉపాధ్యాయులు ప్రమోషన్స్ పొందకనే రిటైర్ అయినారు. ప్రమోషన్ పోస్టులు భర్తీ కానందున పాఠశాలల్లో విద్యా బోధనకు ఆటంకంగా ఉన్నది.

కావున పాత పద్ధతిలో ప్రమోషన్స్ ఇవ్వాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి మరియు విద్యాశాఖమంత్రి గంటా శ్రీనివాసరావు గారికి ప్రాతినిధ్యం చేయడమైనది.

త్వరలో ప్రమోషన్స్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు, మంత్రి హామీ ఇవ్వడమైనది. ఫైలు న్యాయశాఖ అభిప్రాయం కొరకు పంపబడి ఉంది.

### జూన్ 12వ తేదీకి పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు ఇవ్వాలి

2018-19 విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే జూన్ 12 నాటికి అన్ని పాఠశాలల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందించాలని, రాష్ట్ర బడ్జెట్‌లో ప్రకటించినట్లుగా 8,9 తరగతుల బాలికలకు సైకిళ్ళు పంపిణీ చేయాలని, ఎయిడెడ్ పాఠశాలలు, ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్సులోని ఇంటర్ విద్యార్థులతోసహా అందరికి యూనిఫాంలు అందించాలని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఆదిత్యనాధ్‌దాస్ గారికి ప్రాతినిధ్యం చేయడమైనది.

### డయాలసిస్ పేషెంట్స్‌కు ప్రత్యేక సెలవు ఇవ్వాలి

కిడ్నీ సమస్యలతో దీర్ఘకాలంగా బాధపడుతున్న ఉపాధ్యాయులు ఉద్యోగులు డయాలసిస్ ద్వారా జీవనం కొనసాగిస్తున్నారు. వారు ప్రతి వారం, లేదా వారంలో రెండు రోజులు డయాలసిస్ చేయించుకోవలసి ఉన్నందున మానవతా దృక్పథంతో డయాలసిస్ కోసం ఆసుపత్రికి వెళ్ళేందుకు ప్రత్యేక సెలవు అనుమతిస్తూ ఉత్తర్వులు ఇవ్వవలసిందిగా విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి ప్రాతినిధ్యం చేయడమైనది.

### సిఆర్‌టిలను రెన్యువల్ చేయాలి

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సిఆర్‌టిలు 1920 మందిని 2018-19 విద్యా సంవత్సరానికి రెన్యువల్ చేయాల్సిందిగా గిరిజన సంక్షేమశాఖ కమీషనర్ మరియు ముఖ్యకార్యదర్శికి ప్రాతినిధ్యం చేయడమైనది.

గురుకుల ఉపాధ్యాయులవలె సంవత్సరమునకు 15 రోజులు సాధారణ సెలవులు ఇవ్వాలని ప్రాతినిధ్యం చేయగా అందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు ఇవ్వడమైనది. రెన్యువల్ ఉత్తర్వులు అందరికి అందాల్సి ఉంది.

### మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ అమలు చేయాలి

1) ఉపాధ్యాయ బదిలీలకు కనీసం సర్వీస్ 2 అకడమిక్ సం॥ గరిష్టం సర్వీస్ 5/8 అకడమిక్ సం॥లుగా మార్పుచేయాలి.

లేదా

మినిమ్ సర్వీస్ 2 సం॥లుగాను కటాఫ్ తేది.30.6.2018గా మార్చాలి.

2) ఉపాధ్యాయుల మొత్తం సర్వీస్‌కు సంవత్సరానికి 0.5 చొప్పున ప్రిఫరెన్షియల్ పాయింట్లు కేటాయించాలి.

3) హెచ్‌ఆర్‌ఏ 20%, హెచ్‌ఆర్‌ఏ 14.5% మరియు 12.5% పొందుతున్న ఉపాధ్యాయులకు వేరువేరుగా అనగా 0.5 (20%), 1 (14.5%), 2 (12.5%) చొప్పున సంవత్సరానికి స్టేషన్ సర్వీస్ పాయింట్లు కేటాయించాలి.

4) ఎస్ఎస్‌సి - 2018 ఫలితాలలో సబ్జెక్ట్స్ వారీగా 100% ఉత్తీర్ణత సాధించిన వారికి 2 పాయింట్లు ఇచ్చారు. 90% ఉత్తీర్ణత సాధించిన వారికి కూడా 1 పాయింట్ కేటాయించాలి.

5) సాధారణ బదిలీల కౌన్సిలింగ్ ఆర్.డి పరిధిలో మాన్యువల్ పద్ధతిలో కౌన్సిలింగ్ జరపాలి.

6) ఫేస్ - 2 బదిలీలు నిర్వహించిన తర్వాత మాత్రమే ఫేస్ - 1 బదిలీలు నిర్వహించాలి.

7) కమీషనర్ పూల్‌లో ఉన్న ఉపాధ్యాయులకు పర్మినెంట్ ప్లేస్‌మెంట్ కేటాయించాలి.

8) డిఎస్‌సి 2000కి పూర్వం మున్సిపాలిటీ / కార్పొరేషన్ నందు నియమింపబడిన ఉపాధ్యాయుల్లో 5/8 సం॥లు నిండిన వారికి అదే మునిసిపాలిటీ / కార్పొరేషన్ నందు స్థానం లభించని పక్షంలో వారి ఇచ్చికంమేరకు వారిని అదే స్థానంలో కొనసాగించాలి.

9) బదిలీ కొరకు ఆన్‌లైన్‌నందు ఉంచిన దరఖాస్తునందు పన్నిమెంట్‌కు గురి అయిన కాలంనందు నాట్ ఆప్లికబుల్ ఆప్షన్ (ఎన్ఏ) చేర్చాలి.

10) జి.వో ఆర్‌టి 210 ద్వారా రేషనలైజేషన్ ద్వారా బదిలీ కాబడిన అనివార్యముగా బదిలీ చేయబడిన / కమీషనర్ పూల్‌లో ఉంచిన ఉపాధ్యాయులకు వారి పూర్వపు స్థానం తేదీనుండి పాయింట్లు కేటాయించాలి.

11) తెలుగు / ఇంగ్లీష్ మీడియంలు విడి విడిగా పోస్టులు కేటాయించి ట్రాన్స్‌ఫర్స్ నిర్వహించాలి.

12) కేడర్ మారిన ఉపాధ్యాయులు అదే పాఠశాల యందు పనిచేయుచున్నచో కేడర్ మారిన తేదీ నుండి 5/8 సం॥ సర్వీస్ నిండిన వారిని పరిగణనలోకి తీసుకోవాలి.

### కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్లను కొనసాగించాలి

పశ్చిమగోదావరి జిల్లా ఎస్ఎస్ఏ పరిధిలో ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న 283మంది కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్లను 2018-19 విద్యా సంవత్సరం కొనసాగిస్తూ ఉత్తర్వులు ఇవ్వవలసిందిగా విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి ప్రాతినిధ్యం చేయడమైనది.

### తూ॥గో॥ జిల్లాలో ఉపాధ్యాయులను రిలీవ్ చేయుట గురించి

తూర్పుగోదావరి జిల్లా ఏజెన్సీ ప్రాంత మండలాల్లో పనిచేస్తూ బదిలీ పొంది రిలీవ్‌కాని ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని విద్యాశాఖ కమీషనర్ మరియు ముఖ్యకార్యదర్శి గారికి ప్రాతినిధ్యం చేయడమైనది. పాఠశాలలు మూతపడని విధంగా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసి రిలీవ్ చేస్తామని హామీ ఇచ్చారు.

## యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గం ఆమోదించిన భవిష్యత్ కర్తవ్యాలు

జూన్ 1న ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) రాష్ట్ర కార్యవర్గ సమావేశం యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ప్రవేశపెట్టిన నివేదికలపై చర్చించి ఈ క్రింది భవిష్యత్ కర్తవ్యాలను నిర్ణయించడమైనది.

1. జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు - జూన్ 11లోగా పూర్తి చేయాలి.
2. **క్యాంపెయిన్స్ :** సభ్యత్వం మాసోత్సవంగా నెల రోజుల్లో పూర్తి చేయాలి. (జూన్ 15 నుండి జులై 15)
3. జూన్ 8వ తేదీన ఎస్‌టిఎఫ్ఐ, ఏఐఎస్‌జిఇఎఫ్ పిలుపు మేరకు జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించాలి.
4. ఆగస్టు 10 యుటియఫ్, 12న ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాలు
5. ఆగస్టు 11,12 రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు
6. జిల్లా / మండల మధ్యంతర కౌన్సిల్‌లోగా మధ్యంతర ఆడిట్‌లు పూర్తి చేయాలి.
7. సిపిఎస్ జాతా జులై 21 నుంచి ప్రారంభించి ఆగస్టు 5తో ముగించాలి.
   - అనంతపురం, చిత్తూరు, శ్రీకాకుళం నుండి మూడు జాతాలు ప్రారంభించాలి.
   - అనంతపురం-3, కర్నూలు -3, కడప-3 రోజులవంతున జరగాలి. ఈ జాతా గుంటూరు జిల్లాలో కలవాలి.
   - చిత్తూరు-3, నెల్లూరు-3, ప్రకాశం-3 ఒక రోజు వంతున జరగాలి. ఈ జాతా గుంటూరు జిల్లాలో కలవాలి. రెండు జాతాలు కలిపి గుంటూరు జిల్లాలో మూడు రోజులు జరగాలి.
   - శ్రీకాకుళం-2, విజయనగరం-2, విశాఖ-3, తూర్పు గోదావరి-3, పశ్చిమగోదావరి-3 ఈ జాతా కృష్ణా జిల్లాలో కలవాలి. కృష్ణా జిల్లాలో మూడు రోజులు జరగాలి.
8. మహిళా టీచర్లకు ఒక రోజు క్లాసులు జరపాలి.
9. రాష్ట్రస్థాయి ఉమెన్ వర్క్‌షాప్ జులై మొదటివారంలో జరగాలి.
10. జిల్లా భవన నిర్మాణాలు పూర్తి చేయాలి.
11. స్థానిక సమస్యలపై పోరాటాలను మండల / జిల్లా స్థాయిలో రూపొందించాలి.

ఈ సమావేశంలో రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శులు గొంటి గిరిధర్, బి.లక్ష్మిరాజా, జి.ప్రభాకరవర్మ, కె.సురేష్‌కుమార్, వి.కనకదుర్గ, సిహెచ్. పద్మావతి, ఎన్.గుణశేఖరరెడ్డి, ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎం.అరుణకుమారి, ఆడిట్ కన్వీనరు కె.సత్తిరాజు, ఐక్య ఉపాధ్యాయ ప్రధానసంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు 13 జిల్లాల జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చర్చలలో పాల్గొన్నారు.

## సకాలంలో వార్తలు పంపండి

ఐక్యఉపాధ్యాయకు పంపే వార్తలు, ఫోటోలు ప్రతినెల 30/31 తేదీలలోపు పంపగలరు. ఆ తదుపరి వచ్చినవి ప్రచురణకు తీసుకొనుట సాధ్యపడదు. **సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

# మోడల్ స్కూల్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలి



ఎన్.బోసుబాబు
రాష్ట్ర ప్రధానకార్యదర్శి
APMSTF

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013లో 355 మోడల్ స్కూల్స్‌ను ప్రారంభించారు. 2012లో స్పెషల్ డిఎస్‌సి ద్వారా ఉపాధ్యాయులను భర్తీ చేశారు. రాష్ట్ర విభజన అనంతరం మోడల్ స్కూల్స్ పరిస్థితి అస్తవ్యస్థంగా తయారైన నేపథ్యంలో యుటియఫ్‌కి అనుబంధంగా 2014మే 10వ తేదీన ఏపిఎంఎస్‌టిఎఫ్‌ని ఏర్పాటుచేసి పాఠశాలల పరిస్థితులను చక్కబరిచే ప్రయత్నాలు ప్రారంభించడం జరిగింది.

ఏపిఎంఎస్‌టిఎఫ్ ఏర్పడిన తరువాత ఉపాధ్యాయులకు లీవ్ రూల్స్‌లో స్పష్టత, మధ్యంతరభృతి జిఓ, బకాయిలు విడుదల చేయించడం, 163 మోడల్ స్కూల్స్‌లో ఒకేషనల్ విద్యను ప్రవేశ పెట్టడం జరిగింది. వీటిలో 10వ తరగతి వరకు 48,730మంది విద్యార్థులు, ఇంటర్ 17,686మంది విద్యార్థులు ఉన్నారు. 78మంది ప్రిన్సిపాల్స్, 1442 పిజిటిలు, 577 టిజిటిలు పనిచేస్తున్నారు. ఇంకా 929 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటి భర్తీకి నోటిఫికేషన్ సిద్ధంగా ఉంది.

అయితే 10వ పిఆర్‌సి తాలూకు బకాయిలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ అలసత్వం వలన 2017 ఫిబ్రవరి నుండి జీతాలు విడుదల కాలేదు. వీటిని సాధించడానికి అనేక రూపాలలో పోరాటాలు చేశారు. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం జీతాలు చెల్లించుట జరిగింది.

పాఠశాలల చుట్టూ ప్రహరీగోడలు, ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం చేయగలిగారు. మహిళా టీచర్లను హాస్టల్ వార్డెన్లుగా నియమించకుండా విజయం. 2018-19 రాష్ట్ర బడ్జెట్‌లో 377 కోట్లు కేటాయించే విధంగా కృషి.

మోడల్ స్కూల్స్‌ని రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకొని, సర్వీస్ రూల్స్ విడుదల చేయాలి, ప్రమోషన్లు చేపట్టాలి, బదిలీలు చేయడం, హెల్త్‌కార్డులు అమలు, కారుణ్య నియామకాల కోసం పోరాటం. ఏపిఎంఎస్‌టిఎఫ్‌కు యుటియఫ్ సహకారం, పిడిఎఫ్ ఎమ్మెల్సీల సహాయ సహకారాలు అందించారు.

# విద్యాశాఖలో విలీనం జరగాలి



బి.సురేష్
జిల్లా ప్రధానకార్యదర్శి
APMSTF శ్రీకాకుళం జిల్లా

ఆంధ్రప్రదేశ్‌లోని మోడల్ స్కూల్స్‌ను కేంద్రం నుండి వచ్చే నిర్ణయానికి లోబడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018-19 సంవత్సరానికి బడ్జెట్ కేటాయిస్తున్నామని ఆర్థికశాఖ మంత్రిగారు ప్రకటించారు. 2015లోనే ఈ పాఠశాలలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాయని, ఈ నిర్ణయంపై కేంద్రం తమ వైఖరిని స్పష్టం చేసింది. కేంద్రం నిర్ణయంలో ఎటువంటి మార్పు ఉండదు అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, విద్యాశాఖకు లేఖలు పంపడం జరిగింది. అంతేకాకుండా ఇటువంటి పథకాలను అమలు చేస్తున్న ఆర్ఎంఎస్ఏ వంటి సొసైటీలను కూడా ఒకే గొడుగు క్రింద సమగ్ర శిక్షా అభియాన్ అనే సమీకృత విధానానికి దాకా మొత్తం అమలులోకి తెచ్చేవిధంగా కేంద్ర విద్యాశాఖ ఆదేశాలకనుగుణంగా ఆవైపు రాష్ట్రాలు అన్ని కేంద్రం ఆదేశాలను పాటిస్తుంది. ఇటువంటి కీలక సమయంలో మళ్ళీ మోడల్ స్కూల్స్‌ను చేపట్టబోయే అంశాన్ని కేంద్రం పరిశీలించే అవకాశం లేదు. కనుక ఆంధ్రప్రదేశ్ మోడల్ హైస్కూల్స్‌ను మరియు ఇందులో పనిచేసే సిబ్బందిని విద్యాశాఖలో విలీనం చేయాలని డిమాండ్ ఎక్కువుగా వినిపిస్తుంది. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖామంత్రి కూడా మోడల్ హైస్కూల్స్ సమస్యలపై తగు చర్యలు తీసుకుంటామని ప్రకటించడం, తదనుగుణంగా విద్యాశాఖ అధికారులలో, ఎమ్మెల్సీలతో కమిటీ ఏర్పాటు చేయడం, ఈ ప్రభుత్వ కమిటీలో వివిధ విద్యాపరమైన సమస్యలతోపాటు మోడల్ స్కూల్స్ సమస్యలను కూడా పరిష్కరించాలని అజెండాలో చేర్చడం జరిగింది.

ఈ కమిటీలో ఉండే సభ్యులు అందరూ ఏకాభిప్రాయంతో ఈ మోడల్ హైస్కూల్స్ వ్యవస్థపై సరైన నిర్ణయం తీసుకోవల్సిన ఆవశ్యకత ఉందని తెల్చి చెప్పడం జరిగింది. ఈ కమిటీ నిర్ణయం ప్రకారం ఇందులో పనిచేస్తున్న రెగ్యులర్ టీచర్లను విద్యాశాఖలో విలీనం చేయాలని, మోడల్ స్కూల్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకుని, సిబ్బందికి ప్రభుత్వ ఉపాధ్యాయుల మాదిరిగా అన్ని ప్రయోజనాలు కల్పించి సర్వీసు నిబంధన లు అమలు చేయాలని కమిటీ సభ్యులు ప్రభుత్వానికి సిఫార్సులు చేశారు. ఇప్పటి వరకు ఇదే వ్యవహారంపై మూడుసార్లు కమిటీ భేటీ అయ్యింది. మోడల్ స్కూల్స్‌పై విధాన నిర్ణయాన్ని ప్రకటించాలి అని స్పష్టం చేసినప్పటికి ప్రభుత్వం నుండి స్పందన ఆలస్యమవుతుంది. 2018-19 విద్యా సంవత్సరం కూడా ప్రారంభమయ్యింది. విద్యాశాఖలో విలీన అంశంపై తాత్సారం చేయకుండా ప్రభుత్వం తగు నిర్ణయాన్ని ప్రకటించాలి. ఈ నిర్ణయం వలన ప్రభుత్వం మీద ఎటువంటి అదనపు భారం ఉండదు. ఎలాగూ ఇంగ్లీషు మీడియంలో ప్రభుత్వ పాఠశాలలో బోధన జరగాలనే తల్లిదండ్రుల ఆకాంక్షకను గుణంగా ప్రభుత్వం తమ పాలసీని ప్రకటించాలి. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్‌లో 164 ఆదర్శ పాఠశాలలో విద్యాబోధన 74,416మంది విద్యార్థులు ఇంగ్లీషు మీడియంలో విద్యను అభ్యసిస్తున్నారు.

6వ తరగతిలో ఈ విద్యాసంవత్సరానికి ప్రవేశాలతోపాటు ఇంటర్‌లో ప్రవేశాలు పూర్తి అయ్యాయి. ఆదర్శ పాఠశాలలకు అనుబంధంగా బాలికల విద్యను ప్రోత్సహించేందుకు బాలికల వసతి గృహాలు కూడా అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులకు అదనంగా వృత్తి విద్యను కూడా బోధిస్తున్నారు. అన్ని రకాల సౌకర్యాలు ఉన్నప్పటికి ప్రభుత్వం నుండి నిర్ణయం రావడానికి ఆలస్య మవుతుంది. మెజార్టీ వర్గాల అభిప్రాయం ప్రకారం ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్‌ను విద్యాశాఖలో విలీనం చేసే ప్రక్రియకు మంత్రిమండలి ఆమోదం తెలిపి శాశ్వత నిర్ణయం తీసుకుని ఉత్తర్వులు విడుదల చేయాల్సిన అవసరం ఉంది.

# నిరసనలు - ధర్నాలు

**విజయనగరం జిల్లా**

### ఆసిఫాపై అత్యాచారాన్ని, హత్యను ఖండిస్తూ నిరసనలు

కాశ్మీర్‌లో చిన్నారి ఆసిఫాను అత్యాచారం చేసి, హత్య చేయడాన్ని తీవ్రంగా నిరసిస్తూ విజయనగరం కోట జంక్షన్ వద్ద కొవ్వొత్తుల ర్యాలీ జరిగింది. ఇందులో యుటియఫ్‌తో పాటు జెఏసి, ఫ్యాప్టో ఇతర ఉద్యోగ సంఘాలు పాల్గొన్నాయి.

**బొబ్బిలి :** ఇతర ప్రజా సంఘాలను కలుపుకొని స్థానిక గాంధీ బొమ్మ కూడలివద్ద యుటియఫ్ నిరసన.

**పార్వతీపురం :** బోసుబొమ్మ జంక్షన్‌లో యుటియఫ్ నిరసన ప్రదర్శన. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ఇటువంటి దారుణ సంఘటనలు పెరిగాయని యుటియఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు అన్నారు.

**చిత్తూరు జిల్లా**

### జిల్లా వ్యాప్తంగా ఈషా శిక్షణా తరగతుల బహిష్కరణ



ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మే 21న ప్రారంభమైన ఈషా శిక్షణా కార్యక్రమాన్ని బహిష్కరించారు. బహిష్కరణ సందర్భంగా ఫ్యాప్టో అధ్యక్ష, కార్యదర్శులు సహదేవ నాయుడు, సోమశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ శక్తులు చొరబడకుండా ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఈషా ప్రచురించిన పుస్తకాలు ఎస్ఇఆర్‌టికి వ్యతిరేకమన్నారు. సంఘాల నాయకులు చంద్రశేఖర్ నాయుడు, హైదర్‌బాషా, సరోత్తమరెడ్డి, ఆంజనేయులు, మునిఫ్, సెల్వపాండ్యన్, పురుషోత్తం, జి.వి.రమణ, బాలచంద్రారెడ్డి, శేఖర్, మధు, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పలమనేరు, గంగ వరం, బైరెడ్డిపల్లె, బంగారు పాళ్యం, పెద్ద పంజాణి, సత్యవేడు, చిత్తూరు, గుడిపాల, పూతలపట్టు, చౌడేపల్లి, మదనపల్లె, సోమల, రొంపిచెర్ల, పిలేరు, తంబళ్ళపల్లె, పెనుమూరు, ఏర్పేడు, రేణిగుంట, పుంగనూరు, నారాయణవనం, సదుం, తొట్టంబేడు కేంద్రాలలో శిక్షణా తరగతులను బహిష్కరించి ఎంఇఓలకు వినతి పత్రాలు అందజేశారు.

**అనంతపురం జిల్లా**

### విద్యాశాఖలో పెరిగిన అవినీతి

రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖలో అవినీతి పెరిగిపోయిందని, పొరుగు సేవల విధానంలో కొత్త పంథాకు తెరతీశారని ఎస్ఎస్ఏ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో యుటియఫ్ నాయకులు విమర్శించారు. స్థానికంగా ఉన్న అధికారులకు సంబంధం లేకుండా పూర్తిగా పొరుగు సేవల ఏజెన్సీలకు అప్పగించారన్నారు.




ఏజెన్సీల ప్రతి ఉద్యోగానికి రేటు కట్టి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని విమర్శించారు. వెంటనే ఏజెన్సీలను రద్దుచేసి పాత విధానమే కొనసాగించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం. సుధాకర్, ఎస్.వి.వి. రమణయ్య, జిల్లా గౌరవాధ్యక్షులు సి.కె.నాగేంద్ర బాబు, ఉషారాణిలు కోరారు.

### మార్చినుంచీ పెండింగ్ జీతాలు చెల్లించండి




మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి మార్చి నెల నుంచీ పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎన్.బోసు బాబు డిమాండ్ చేశారు. మే 10న విజయవాడలోని యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఎస్.మురళీ అధ్యక్షతన జరిగిన ఏపి ఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

మోడల్ స్కూల్స్ రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలని, సర్వీస్‌రూల్స్ విడుదల చేయాలని కోరారు. అలాగే పిఆర్‌సి అరియర్స్ చెల్లించాలని, ప్రమోషన్లు చేపట్టాలని, సాధారణ బదిలీలు చేపట్టాలని, హిందీ పిజిటి పోస్టు కేటాయించాలని, పాఠశాలల చుట్టూ ప్రహరీలను నిర్మించాలని, యూనిఫాం పంపిణీ చేయాలని, అకడమిక్ క్యాలెండర్ ను ముందుగానే విడుదల చేయాలని, హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని పలు తీర్మానాలు చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని, లేదంటే భవిష్యత్తులో పోరాటాలకు సన్నద్ధమవ్వాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ:టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు
ఐక్యఉపాధ్యాయ ప్రధానసంపాదకులు
Mail: ikyopadhyaya1975@gmail.com

**ప్రశ్న :** 1. నా వేతన స్కేలు ప్రకారం నేను చెల్లించాల్సిన జిఐఎస్ నెలకు రూ.120/-లు కాని ఒక నెల రూ.60/-లు మినహాయించారు. ఏమి చేయాలి?
2. నా సేవా పుస్తకంలో పదవ తరగతి, ఇంటర్ నమోదు కాలేదు. ఇప్పుడు ఏమి చేయాలి?

**– పి.రవి, శ్రీకాకుళం**

**జవాబు :** 1. ఆ రూ. 60/-లకి చలానా ద్వారా చెల్లించండి.
2. మీ పాస్ సర్టిఫికెట్‌లను ప్రస్తుత కార్యాలయాధిపతికి ఇచ్చి నమోదు చేయమని కోరండి.

**ప్రశ్న :** ఒక సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు ఇన్-కం-టాక్సులో త్రైమాసిక రిటర్న్ ఎలా దాఖలు చేయాలి.

**– ఎం.మాణిక్యరావు,చిత్తూరు**

**జవాబు :** త్రైమాసిక రిటర్న్ దాఖలు చేయవలసినది ఉపాధ్యాయుడు కాదు. ఆ బాధ్యత డిడిఓ ది.

**ప్రశ్న :** జూనియర్ అసిస్టెంట్ లేని హైస్కూల్‌లో వేసవి సెలవుల లో విధులు మొదటి అసిస్టెంట్ నిర్వహించాలా? ఎవరైనా నిర్వర్తించవచ్చా?

**– బి.నర్సింహారావు, విజయనగరం**

**జవాబు :** జూనియర్ అసిస్టెంట్ లేనప్పుడు సీనియర్ ఉపాధ్యాయుడు ఆ బాధ్యతలు నిర్వహించాలి. ఆయన అంగీకారం లేకపోతే తదుపరి ఉపాధ్యాయుడు ఆ విధులు నిర్వర్తించవచ్చు.

**ప్రశ్న :** ప్రస్తుతము నేను రెండున్నర సంవత్సరములు సర్వీస్ పూర్తి చేశాను. నాకు 50 రోజుల అర్థజీతపు సెలవుకు అర్హత ఉంటుందా?

**– బి.కె.నెల్సన్, గుంటూరు**

**జవాబు :** ఉండదు. ఆం.ప్ర. సెలవు నిబంధనలు నందలి రూల్ 13ఏ ప్రకారం పూర్తి అయిన సంవత్సరమునకు మాత్రమే అర్థజీతపు సెలవు జమ చేయబడుతుంది. మీకు 40 రోజులు జమ చేయబడుతుంది.

**ప్రశ్న :** ఏపిజిఎల్ఐ ప్రీమియంగా సంబంధిత ప్రీమియంని మించి చెల్లించవచ్చా? రూ.2000/-లు కన్నా ఎక్కువ చెల్లించవచ్చా?

**– ఎం.విష్ణుప్రియ, నెల్లూరు**

**జవాబు :** చెల్లించవచ్చు. అందుకొరకు గుడ్‌హెల్త్ సర్టిఫికెట్ జత చేయవలసి వుంటుంది. రూ.2000/-కన్నా ఎక్కువ ప్రీమియం కూడా చెల్లించవచ్చును.

**ప్రశ్న :** మా డిడిఓ క్వార్టర్లీ రిటర్న్ దాఖలు చేయడం లేదు. అయినా మేము ఇ-ఫైలింగ్ చేసుకోవచ్చా? ఆయన చేయనంటున్నారు. ఏమి చేయాలి.

**– ఎస్.రవికాంత్, విజయవాడ**

**జవాబు :** క్వార్టర్లీ రిటర్న్ (Q1,Q2,Q3,Q4,) దాఖలు చేయకపోతే సదరు మొత్తం ఆదాయపన్ను శాఖకు జమకాదు. కావున మీరు ఇ-ఫైలింగ్ చేస్తే నోటీసు వచ్చే అవకాశం వుంది. అయితే క్వార్టర్లీ రిటర్న్ డిడిఓ తప్పనిసరిగా చేయాలి. ఆయన చేయనప్పుడు ఐటి మరియు విద్యా శాఖాధికారులకు ఫిర్యాదు చేయండి.

**ప్రశ్న :** విదేశాలకు వెళ్ళాలంటే అనుమతి తీసుకోవాలా? ఎవరు ఇస్తారు?

**– ఎన్.గోవర్ధన్, విశాఖ**

**జవాబు :** అవును. తప్పనిసరిగా తీసుకోవాలి. 3 నెలలకు సిఎస్ఇ ఇస్తారు. ఆపై కాలానికి ప్రభుత్వ అనుమతి పొందాలి.

**ప్రశ్న :** వేసవి సెలవుల ముందురోజు పాఠశాలకు హాజరయ్యాను. వేసవి సెలవుల అనంతరం పున: ప్రారంభం రోజున హాజరు కాకపోతే ఆ రోజుకు సిఎల్ పెట్టవచ్చా?

**–ఎల్‌విఎస్ఎస్ శర్మ, అనంతపురం**

**జవాబు :** సిఎల్‌కు అనుమతించరు. అర్హతగల సెలవు పెట్టుకోవాలి. అంటే అర్థవేతన, జీత నష్టపు, సంపాదిత సెలవులలో ఏదో ఒకటి పెట్టుకోవాలి.

**ప్రశ్న :** సిఎఫ్ఎంఎస్‌లో హెల్త్ స్కీమ్ చలానా ఏ విధంగా చెల్లించాలి.

**– పి.కె.నాయుడు, కడప**

**జవాబు :** సిఎఫ్ఎంఎస్ హోంపేజిలో సిటిజన్ సర్వీసెస్ అని వుంటుంది. దానిలో Receipt Links క్లిక్ చేసి Employee challan ని సెలక్ట్ చేయాలి. అప్పుడు డిపార్ట్‌మెంట్ సెలక్టు చేసుకోవాలి.(స్కూల్ ఎడ్యుకేషన్‌కి సిఎస్ఇ 02) తర్వాత సర్వీస్ ఆప్షన్‌లో ఎంప్లాయి హెల్త్‌స్కీమ్ ఎంప్లాయి కంట్రిబ్యూషన్ (5122) సెలక్ట్ చేసుకొని వివరాలన్నీ పూర్తిచేసి ఆన్‌లైన్ చెల్లింపు చేయవచ్చు.

**ప్రశ్న :** వేసవి సెలవుల ముందునుండి సెలవులో ఉన్నవారు వేసవి సెలవుల మధ్యలో జాయిన్ కావచ్చునా? సఫిక్స్ ఎలా మంజూరు చేస్తారు?

**– రామిరెడ్డి, కనిగిరి**

**జవాబు :** వేసవి సెలవుల మధ్యలో జాయిన్ కావటం వుండదు. వేసవి సెలవుల అనంతరం చేరవలసివుంటుంది. వేసవి సెలవులను సఫిక్స్‌గా వాడుకోవచ్చు. ★

# ఫ్యాప్టో నిరసనలు - ధర్నాలు

**తూర్పుగోదావరి జిల్లా**

### ప్రభుత్వ అక్రమ బదిలీలను అరికట్టాలి



ఈ సంవత్సరానికి ఉపాధ్యాయులకు సాధారణ బదిలీలు ఉండవని పేర్కొన్న విద్యాశాఖాధికారులు కౌన్సిలింగ్ విధానానికి తూట్లు పొడుస్తూ అక్రమ బదిలీలకు తెరదీశారని, వీటిని అరికట్టాలని తూర్పుగోదావరి జిల్లా ఫ్యాప్టో చైర్మన్ డి.వి.రాఘవులు అన్నారు. మే 30వ తేదీన జిల్లా కలెక్టరేట్ వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగిన ధర్నాకు ఆయన అధ్యక్షత వహించారు. డి.వి.రాఘవులు మాట్లాడుతూ అడహాక్ రూల్స్ ద్వారా పదోన్నతులు కల్పించాలని, అప్‌గ్రేడ్ అయిన పండిట్, పిఇటి పోస్టులు నూరుశాతం పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు పాఠ్యపుస్తకాలు, సైకిళ్ళు, ఏకరూప దుస్తులు విద్యార్థులకు ఇవ్వాలని, బోధనేతర పనులను రద్దు చేయాలని, ఫ్యాప్టోకి ఇచ్చిన హామీలన్నింటికీ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ధర్నాలో పాల్గొన్న జిల్లా జెఏసి కన్వీనర్ మరియు యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు మాట్లాడుతూ డిఎస్‌సిలో అన్ని పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని, పెండింగ్ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో యుటియఫ్ జిల్లా బాధ్యులు జోగా అప్పారావు, టి.వి.జి.జి. ఆర్.ఆర్.చక్రవర్తి, ఇ.చైతన్యకిరణ్, నల్లి విశ్వనాథ్, చలపతి, సోనీ, ఆర్.వి.రమణమూర్తి, యం.వి.సాయిరామ్, యస్.వీరబాబు, ఐ.ప్రసాదరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.వి.నరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

### ఉపాధ్యాయుల దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై ఫ్యాప్టో ధర్నా




ఏలూరు కలెక్టరేట్ వద్ద ఫ్యాప్టో ధర్నా మే 30న జిల్లా చైర్మన్ బి.గోపీమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ ధర్నానుద్దేశించి ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలపై ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అవసర మైతే ఉపాధ్యాయులకు మద్దతుగా ధర్నా చేస్తానన్నారు. జెఏసి జిల్లా సెక్రటరీ జనరల్ చోడగిరి శ్రీనివాస్ ధర్నానుద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు న్యాయమైనవి అని అటువంటి సమస్యలను ప్రభుత్వం ఫ్యాప్టో రాష్ట్ర కమిటీని చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరిం చాలన్నారు. ఎపిటిఎఫ్-1938 రాష్ట్ర అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నెలవారీ పదోన్నతులు ఇవ్వాలని, అక్రమ బదిలీలు నిలుపుదల చేయాలన్నారు. ఫ్యాప్టో జిల్లా చైర్మన్ బి.గోపీమూర్తి మాట్లాడుతూ పాఠశాలలు తెరిచే నాటికి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్, సైకిల్స్ ఇవ్వాలని పండిట్ పిఈటి అప్‌గ్రేడ్ పోస్టులు 100 శాతం ప్రమోషన్స్ ద్వారా భర్తీ చేయాలని అన్నారు. ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ బి.ఏ సాల్మన్‌రాజు మాట్లాడుతూ ఉన్నత పాఠశాలల్లో స్టాఫ్ పాటరన్ ప్రకారం ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలని గతంలో మానవ వనరుల శాఖా మంత్రి ఫ్యాప్టో రాష్ట్ర నాయకత్వంకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఎపిఎన్‌జివో ఏలూరు తాలుకా అధ్యక్షులు ఐవిఎస్ఎన్ రాజు, జి.కృష్ణ, ఎన్.శ్రీనివాస రావు, వి.ధర్మరాజు, టి.రాజబాబు, గుంపుల వెంకటేశ్వరరావు, పి.ఎస్.సుధాకర్, ఎల్.సాయి శ్రీనివాస్, పి.జయకర్, కె.హరిప్రియ, జి.రవి చంద్ర మోహన్, రెడ్డి దొర, ఆర్.వి.ఎం.శ్రీనివాస్, ఎం.అత్యుత రావు, రాజేంద్ర ప్రసాద్, రమేష్ పల్లయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

### బదిలీలను నిలుపుదల చేయాలని ధర్నా



**మచిలీపట్నం :** ఉపాధ్యాయుల అక్రమ బదిలీలను నిలుపుదల చేయాలని ఫ్యాప్టో జిల్లా అధ్యక్షుడు కొమ్ము ప్రసాద్ డిమాండ్ చేశారు. ఫ్యాప్టో ఆధ్వర్యంలో మే 30న కలెక్టరేట్ వద్ద ఉపాధ్యాయ సంఘాలు ధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 450మంది ఉపాధ్యాయులను అక్రమంగా బదిలీ చేయాలని చూస్తున్నారని... దీనిని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఏకీకృత సర్వీస్‌రూల్స్‌కు సంబంధించి హైకోర్టులో స్టేటస్‌కో ఉన్నందున పాత పద్ధతిలోనే ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలన్నారు. పాఠశాలలకు ఇంతవరకు విద్యార్థుల పాఠ్య పుస్తకాలను సరఫరా చేయలేదని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

నారాయణ విద్యాసంస్థల ద్వారా మున్సిపల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఐఐటి ఫౌండేషన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని ఆ సంస్థ ద్వారా కొంతమంది అధ్యాపకులను ఏర్పాటు చేసేందుకు సిద్ధం చేసిందని, ఈ విధానం సరికాదన్నారు. ఉపాధ్యాయ సంఘ నాయకులు పి.పాండురంగవరప్రసాద్, చేబ్రోలు శరత్‌చంద్ర, మండలి శ్రీనివాస రావు, ఎస్.పి.మనోహర్‌కుమార్, లెనిన్‌బాబు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

## ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం ఉధృతం చేస్తాం




గతంలో విద్యాశాఖ మాత్యులు సమక్షంలో చర్చలు జరిగి వ్రాత పూర్వక హామీలు పొందిన, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించకపోతే పోరాట కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని ఏపి జెఏసి సెక్రటరీ జనరల్ సిహెచ్.జోసఫ్ సుధీర్‌బాబు హెచ్చరించారు. మే 30న జిల్లా ఫ్యాప్టో ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఫ్యాప్టో చైర్మన్ యం.హనుమంతరావు అధ్యక్షతన జరిగింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైన సుధీర్‌బాబు మాట్లాడుతూ అనేక పోరాట కార్యక్రమాల ద్వారా సాధించుకొన్న కౌన్సిలింగ్ ప్రక్రియకు భిన్నంగా అక్రమ బదిలీలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అడహాక్ రూల్స్ రూపొందించి, నెలవారీ పదోన్నతులు కల్పించాలని, పాఠశాలలు తెరిచేనాటికి పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ అందిం చాలని, సైకిళు ్ళ సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు కోసం పెద్దఎత్తున పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, సర్వీస్‌రూల్స్ లోని లోపాలు సవరించి, పదోన్నతులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ప్రతినెల 1వ తేదీన విధిగా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రూ.398/- సర్వీస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, అర్థజీతపు సెలవు నగదుగా మార్చుకొనే ఉత్తర్వులు 2010 నుంచి అమలు చేయాలని తెలిపారు. డిఎస్‌సి-2008 వారికి వేతన వ్యత్యాసం సవరించాలని తెలిపారు.

రాష్ట్ర ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు బి.కరీముల్లారావు మాట్లాడుతూ అప్‌గ్రేడ్ అయిన బాషా పండితుల, పిఇటి పోస్టులు 100 శాతం పదోన్నతులు ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో ఫ్యాప్టో కో-చైర్మన్లు కె.బసవలింగారావు, ఎం.వి.ప్రసాద్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ కె.కాంతారావు, జిల్లా కోశాధికారి పి.సాంబయ్య, జిల్లా ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ వి.వి. శ్రీనివాసరావు, ఫ్యాప్టో సంఘాల నాయకులు ఎమ్.సుబ్బారావు, కె.వీరాంజనేయులు, వై.నేతాంజనేయ ప్రసాద్, వై.విజయచంద్, ఎస్. రామచంద్రరావు, ఎస్‌డి చాందభాషా, కె.నరసింహారావు, పి.ప్రేమ్ కుమార్, సిపిఎస్ నాయకులు తిరుమల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ప్రకాశం జిల్లా**

## అక్రమ బదిలీలు నిలిపివేయాలి

ఉపాధ్యాయ బదిలీల కౌన్సిలింగ్ విధానానికి తూట్లు పొడిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చాటుమాటుగా ఉపాధ్యాయుల అక్రమ బదిలీల విధానానికి తెరలేపిందని, డిడివోల సంఖ్యను కుదింపు చేస్తుందని దీన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని ఒంగోలులో మే 30న జరిగిన ఫ్యాప్టో ధర్నాలో యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి కె. శ్రీనివాసరావు కోరారు. ప్రమోషన్‌లు అడహాక్ పద్ధతిలో వెంటనే ఇవ్వాలని కోరారు. అంతకుముందు ఈ ధర్నా శిబిరానికి యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు డి.వీరాంజనేయులు స్వాగతం పలుకగా, ధర్నాకి ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ సిహెచ్.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.

ఈ ధర్నాలో మాట్లాడినవారు సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని, పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు అందజేయలని కోరారు. వివిధ సంఘాల నాయకులు ప్రసంగించారు. డి.రఘుబాబు కో-చైర్మన్ (ఏటిఎఫ్), ఎస్.మాధవరెడ్డి (ఏపిటిఎఫ్ 1938), డి.చిరంజీవి ఎస్‌సి, ఎస్‌టి సంఘం, ఎం.శరత్ చంద్ర బాబు (బిటిఏ), కె.రజియా (పిఇటిఏ), నాయకులు పాల్గొన్నారు.

**నెల్లూరు జిల్లా**

## అక్రమ బదిలీలను రద్దు చేయాలి ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలి

ఫ్యాప్టో ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఫ్యాప్టో పిలుపు మేరకు 'అక్రమ బదిలీలను రద్దు చేయాలి - ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలి' అని మే 30న ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు నెల్లూరు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఎన్.నవకోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే దొడ్డిదారి బదిలీలను ఆపి వేయాలని అలా చేయని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఫ్యాప్టో చైర్మన్ పి.బాబురెడ్డి మాట్లాడుతూ ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఫ్యాప్టో రాష్ట్ర పరిశీలకులు పి.ఆది నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యల పట్ల మొండివైఖరితో అనుసరిస్తుందని, ఇలా చాలా సిగ్గుచేటని సమస్యల న్నింటిని వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో ఉపాధ్యాయులు ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ ఎస్.చిరంజీవి, కో-చైర్మన్‌లు ఎస్.వలిరాజ, వి.ఉదయభాస్కర్, డిప్యూటి సెక్రటరీ జనరల్స్ ఎస్.శ్రీనివాసులు, చిట్టి రమేష్, కోశాధికారి ఎస్.విక్టర్‌లు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**చిత్తూరు జిల్లా**

## కలెక్టర్ కార్యాలయం వద్ద ఫ్యాప్టో ధర్నా




రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఫ్యాప్టో ధర్నా విజయవంతమైందని ఫ్యాప్టో చైర్మన్, సెక్రటరీ జనరల్ ఆర్.సహదేవనాయుడు, ఎం.సోమశేకర్ నాయుడు తెలిపారు. ప్రభుత్వం స్పందించి అక్రమ బదిలీలు వెంటనే ఆపాలని, రాష్ట్ర పరిశీలకులు మరియు స్కూల్ అసిస్టెంట్ రాష్ట్ర నాయకులు నరోత్తమ రెడ్డి డిమాండ్ చేశారు. నెలవారీ ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. బోధనేతర కార్యక్రమాల నుండి ఉపాధ్యాయులను తప్పించాలని విద్యార్థులకు పాఠశాల ప్రారంభం లోపే పాఠ్యపుస్తకాలు, సమదుస్తులు పంపిణీ చేయాలని ఫ్యాప్టో చైర్మన్ ఆర్.సహదేవనాయుడు తెలిపారు.

మానవ వనరుల శాఖ మాత్యులు ఫ్యాప్టోతో జరిగిన చర్చలలో అంగీకరించిన అంశాలన్నిటిపైన ఉత్తర్వులు ఇవ్వాలని యుటియఫ్ నాయకులు ముత్యాలరెడ్డి, జి.వి.రమణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆంజనేయు లు, గంటా మోహన్, తులసీనాధం నాయుడు , సుబ్రహ్మణ్యం, పురుషోత్తం, వెంకటరత్నం, రవీంద్రరెడ్డి, బాలచంద్రారెడ్డి, రాధాకృష్ణ, శేఖర్, కుమారస్వామి, సెల్వపాండ్యన్, మావుళ్ళయ్య, రఘుపతిరెడ్డి, సుధాకరరెడ్డి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

**కలెక్టరు కార్యాలయం ఎదుట ధర్నా**




ఫ్యాప్టో పిలుపుమేరకు కడప జిల్లాలో కలెక్టరు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడమైనది. ధర్నానుద్దేశించి జిల్లా యుటియఫ్ ప్రధానకార్యదర్శి యస్.వి.సుబ్బరాజు మాట్లాడుతూ ప్రభుత్వం కౌన్సిలింగ్ విధానం అమలు చేసింది తామే అనుగొప్పలు చెప్పుకుంటూ బదిలీలకు సంబంధించి ప్రకటన చేయకుండా దొడ్డి దారిన అక్రమ బదిలీలు జరుపుటకు రంగం సిద్ధం చేసుకుంటున్న దని ఆరోపించారు. సర్వీసురూల్స్ సాధనకు ప్రయత్నించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉపాధ్యాయుల పదోన్నతులను హరిస్తున్న దన్నారు. ఫ్యాప్టో నిర్ణయం మేరకు నెలవారి పదోన్నతులు చేపట్టి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు.

ఉపాధ్యాయులను బోధనేతర పనులు రద్దు, స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు, సిపిఎస్ విధానం రద్దు మొదలైన సమస్యల పట్ల స్పందించి నిర్ణయం తీసుకోవాలన్నారు. పండిత, పిఇటి పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలన్నారు. ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు టీచర్లను నియమించాలన్నారు. పిల్లలకు ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూపదుస్తులు, సైకిళ్ళు సకాలంలో ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో కో-చైర్మను నారాయణ రెడ్డి, ఫ్యాప్టో చైర్మన్ ఎం.రఘునాధరెడ్డి, యుటియఫ్ గౌరవాధ్యక్షులు పి.చంద్రశేఖర్, కోశాధికారి బి.హరిప్రసాద్, జిల్లా కార్యదర్శులు పి.మహేష్‌బాబు, శ్రీనివాసులు ప్రేమ్‌కుమార్, రామాంజనేయులు, రవీంధ్రుడు వివిధ మండలాల నాయకులు జి.వెంకటసుబ్బయ్య, ఎస్.జయచంద్రరాజు, నాగేంద్ర, మురళి, చెన్నకేశవులు, కంచిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

**ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం**

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఫ్యాప్టో నాయకులు విమర్శించారు. కర్నూలు కలెక్టరేట్ ఎదుట మే 30న చేపట్టిన ధర్నానుద్దేశించి ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ జి.హృదయరాజు, ఫ్యాప్టో కో-చైర్మన్ షేక్ సాబ్జీ మాట్లాడారు. విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా రాష్ట్రంలో 23వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయాలని, పాఠశాలలు తెరిచే జూన్ 12 నాటికి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేయాలని, అలాగే యూనిఫాం సైతం ఇంతవరకు జిల్లా కేంద్రానికి చేరలేదని ప్రతిపాదనలకే పరిమితమైందని, అపరిష్కృతంగా వున్న ఉపాధ్యాయ సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్ళినా పరిష్కారానికి నోచుకోలేదని అందుకే ధర్నా చేస్తున్నామని వారు తెలిపారు.

11వ పిఆర్‌సి కమీషనర్‌ను తక్షణమే నియమించాలని, 10వ పిఆర్‌సి బకాయిలు చెల్లించాలని, రెండు విడతల డిఏ బకాయిలు చెల్లించాలని, రూ.398/- వేతనంతో పనిచేసిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, అర్ధవేతన సెలవులను నగదుగా మార్చుకొనే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే అసెంబ్లీని ముట్టడిస్తామని వారు చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో చైర్మన్ తిమ్మన్న, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.ఎల్లప్ప, జె.సుధాకర్, జిల్లా నాయకులు జయరాజు, హేమంత్, మారెడ్డి, ఖాశీం, మాణిక్యం, నాగమణి, రాణికుముదినదేవి, ముర్తు జావళి, సుబ్బారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, క్రిష్ణమూర్తి, జనార్దనరావు తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

**కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగిన ధర్నా విజయవంతం**

ఫ్యాప్టో పిలుపుమేరకు అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మే 30న ధర్నా జరిగింది. ఈ కార్యక్రమానికి ఫ్యాప్టో సభ్య సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ధర్నా అనంతరం కలెక్టర్ కార్యాలయంనందుగల డిఆర్‌ఓకి వినతిపత్రం సమర్పించడమైనది. ఈ ధర్నా శిబిరానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కౌన్సిలింగ్ విధానాన్ని తెచ్చిన ప్రభుత్వమే కౌన్సిలింగ్ విధానాన్ని తూట్లు పొడుస్తూ అక్రమ ప్రభుత్వ బదిలీలకు తెరతీస్తున్నదని దీన్ని అడ్డుకోవాలని, లేకపోతే సీనియర్లు నష్టపోయే ప్రమాదముందన్నారు. వెంటనే సిపిఎస్‌ను రద్దు చేయాలని, లేకపోతే అన్ని డిపార్ట్‌మెంట్లలోని సిపిఎస్ ఉద్యో గులను కలుపుకొని పెద్దఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. అలాగే స్పెషల్ టీచర్లుగా పనిచేసినవారికి వెంటనే నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలన్నారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి. రమణయ్యలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేయు ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించి వారి బోధనా సమయాన్ని హరిస్తూ, విద్యా ప్రమాణాలు లేవని విమర్శిస్తున్నది ఈ ప్రభుత్వమేనని, అలాగే పిల్లలు తక్కువ వున్నారనే నెపంతో పాఠశాలలను మూసివేసి, కార్పొరేట్ రంగానికి తివాచిపరచి విద్యావ్యవస్థను వారికి వశపరిచే విధంగా ప్రభుత్వ నిర్ణయాలు వుంటున్నాయని, ఆ విధానాన్ని మానుకోవాలని, లేని పక్షంలో పోరాటాల ద్వారా వారికి తగిన బుద్ధి చెబుతామని అన్నారు.

ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు గోవిందరాజులు, జిల్లా కార్యదర్శులు కోటేశ్వరప్ప, అనిల్‌కుమార్, రామప్పచౌదరి, నాయకులు చౌడప్ప, ఖాన్, శ్రీనివాసులు, నారాయణప్ప, బసవరాజు, మారుతీ, నాగేంద్ర, రామకృష్ణ, వెంకటేశునాయక్, లింగమయ్య, శివరుద్ర, జితేంద్ర, ఎస్ఎస్ రెడ్డి, శేషప్ప, ప్రకాష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిఎఫ్ చెల్లింపులకై జిల్లా కేంద్రాలలో ధర్నాలు

**శ్రీకాకుళం జిల్లా**

### పిఎఫ్ చెల్లింపులో జాప్యం తగదు

జిల్లాలో పిఎఫ్ చెల్లింపులో జాప్యం తగదని, వెంటనే చెల్లించాలని యుటియఫ్ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పిఎఫ్ చెల్లింపులు నిలిచిపోవడంతో యుటియఫ్ రాష్ట్ర కమిటీ ధర్నాకు పిలుపునిచ్చింది. ఈ మేరకు మే 14న జిల్లా కేంద్రంలో యుటియఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ, జిల్లాలో సుమారు రూ. 13కోట్ల ఉద్యోగుల భవిష్యనిధి నుంచి పెన్షన్ లోన్లు, పార్ట్ ఫైనల్స్ చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చెల్లింపులు వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. 2002 డిఎస్సిలో నియామకమైన 82మంది హిందీ పండిట్లకు 9 నెలలుగా జీతాలు చెల్లించకుండా వారితో వెట్టిచాకిరీ చేయిస్తున్నారని మండి పడ్డారు. సిఎఫ్ఎంఎస్‌లో లోపంతో రాజాం, సంతకవిటీ తదితర మండలాల్లో నేటివరకూ జీతాలు చెల్లించలేదని, దీనిని వెంటనే పరిష్కరించాలని కోరారు.

ఈ ధర్నా శిబిరాన్ని రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రారంభిం చారు. ధర్నాలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డి మోహన రావు, చౌదరి రవీంద్ర, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు ఎస్.కిశోర్ కుమార్, గౌరవాధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు, సహాధ్యక్షులు బమ్మిడి శ్రీరామ్మూర్తి, కోశాధికారి పొందూరు అప్పారావు, జిల్లా కార్యదర్శులు జగదీశ్వరరావు, ధర్మారావు, చిట్టిబాబు, ప్రకాశరావు, శారద, వైకుంఠరావు, రామారావు, చినబాబు, కోదండరావు, రాష్ట్ర కౌన్సిలర్లు సురేష్, ఎల్‌పి చలం, శ్రీనివాసరావు, వైకుంఠరావు, అన్ని మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, జిల్లా నలుమూలల నుంచి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**విజయనగరం జిల్లా**

### పిఎఫ్ లోన్లు, పార్ట్ పేమెంట్లు వెంటనే చెల్లించాలి



పిఎఫ్ లోన్లు, పెన్షన్లు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ ఆధ్వర్యంలో మే 14న జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.శివవర్మ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పిఎఫ్ లోన్లు, పార్ట్ పేమెంట్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శేషగిరి మాట్లాడుతూ సిఎఫ్ఎంఎస్ విధానం ఉద్యోగులు ఉపా ధ్యాయుల వేతనాల చెల్లింపు ప్రక్రియను పూర్తిగా కేంద్రీకరిస్తు న్నదని ఇది రానున్న రోజుల్లో అనేక దుష్పరిణామాలకు దారితీస్తుం దన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల జీతాలపై కేంద్రీకరణే కాకుండా వారి పొదుపు మొత్తాలపై కూడా ప్రభుత్వ పెత్తనమేమిటని ప్రశ్నించారు.

అనంతరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, సిఇఓకి మెమోరాండమ్ సమర్పించారు. జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన తెలియజేసి కలెక్టర్‌కు వినపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు జి.నిర్మల, కోశాధికారి జె.రమేష్ చంద్ర పట్నాయక్, జిల్లా కార్యదర్శి జెఎవిఆర్‌కె ఈశ్వరరావు, ఎ.సత్యశ్రీనివాస్, పి.శ్రీనివాసరావు, పి.మధుసూధనరావు, పి.లక్ష్మణ, సిహెచ్.భాస్కర రావు, ఎ.కుసుమన్న, జి.రాజారావు బి.బంగారురాజు, జివివి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### సిఎఫ్ఎంఎస్ పద్ధతిలో జీతాల చెల్లింపులో జాప్యాన్ని నిరసిస్తూ ధర్నాలు




సిఎఫ్ఎంఎస్ పద్ధతి పేరుతో 8వ తేదీన వచ్చినా జీతాలు చెల్లించక పోవడాన్ని నిరసిస్తూ యుటియఫ్ ఆధ్వర్యంలో విజయనగరం, చీపురు పల్లి, కొత్తవలస, గజపతి నగరం, సాలూరు, బొబ్బిలి, పార్వతీపురం, పార్వతీపురం సబ్‌ట్రెజరీ కార్యాలయాల వద్ద నిరసన తెలియజేసి ఎస్‌టిఓలకు, అనంతరం డిటిఓలకు వినతి పత్రాలు అందించడం జరిగింది. లోపాలను సరిచేసి సత్వరం జీతాలు చెల్లించకపోతే పోరాటాన్ని తీవ్రతరం చేస్తామన్నారు.

**విశాఖపట్నం జిల్లా**

### పిఎఫ్ చెల్లింపులకు చర్యలు తీసుకోవాలి

రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు గత నాలుగు నెలలుగా రిటైర్ అయిన వారికి ప్రావిడెంట్ ఫండ్ (పిఎఫ్), గ్రాట్యుటీ, పెన్షన్‌లు, పిఎఫ్ లోన్లు, పార్ట్ ఫైనల్ చెల్లింపునకు తక్షణమే చర్యలు తీసుకోవాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.రాము డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నిలిచిపోయిన సుమారు 150 కోట్ల రూపాయల పిఎఫ్ చెల్లింపులో నాలుగు నెలలుగా జరుగుతున్న జాప్యానికి నిరసనగా మే 14న జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద రాష్ట్ర శాఖ పిలుపు మేరకు యుటియఫ్ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది.



రాము మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ జీతాల నుండి దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్‌ను అత్యవసరాల నిమిత్తం లోన్లు రూపంలో వినియోగించుకుంటారని తెలిపారు. తాము దాచుకున్న సొమ్ము తమకు చెల్లించకపోవడంపై ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. ఫిబ్రవరిలో ఫ్రీజింగ్ పేరుతో మార్చి నుండి సిఎఫ్ఎంఎస్ పేరుతో చెల్లింపులు నిలిపివేశారన్నారు.

యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కెకె జాజులు, వైఏఆర్‌కె ప్రసాద్ మాట్లాడుతూ విశాఖపట్నంకు సంబంధించి 4.57 కోట్ల రూపాయలు నాలుగు నెలలుగా చెల్లించడం లేదన్నారు. తక్షణమే పిఎఫ్ సొమ్మును చెల్లించడానికి తగిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు.

సిఎఫ్ఎంఎస్‌లో లోపాలను సవరించి జీతాల చెల్లింపులో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని డిమాండ్ చేశారు. సాంకేతిక కారణాల సాకుతో జీతాలు చెల్లించలేదని తెలిపారు. సకాలంలో జీతాల చెల్లింపు జరగకపోవడం వలన ఉద్యోగులు, ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.

**తూర్పుగోదావరి జిల్లా**

### సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా



**కాకినాడ :** ఉద్యోగ, ఉపాధ్యాయులకు నూతన జీతాలు చెల్లింపు విధానం సిఎఫ్ఎంఎస్‌లో ఎదురౌతున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యుటియఫ్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో జిల్లా ట్రెజరీ కార్యాలయం వద్ద మే 14న ధర్నా చేశారు. ధర్నాకు అధ్యక్షత వహించిన యుటియఫ్ జిల్లా అధ్యక్షులు డివి రాఘవులు మాట్లాడుతూ నాలుగు నెలలుగా పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపు చేయకపోవడం శోచనీయమన్నారు. స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి ధర్నా శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ పిఎఫ్‌లో తాము దాచుకున్న సొమ్ము, అవసరార్థమై విత్‌డ్రా చేసుకునేందుకు కూడా లేకపోవడంతో ఉద్యోగులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యుటియఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు, ఆఫీస్ బేరర్ జె.అప్పారావు, పెంకే వెంకటేశ్వర్లు, ఇ.చైతన్యకిరణ్ పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

### పి.ఎఫ్ లోన్లు, పెన్షన్‌లు చెల్లించాలని యుటియఫ్ ధర్నా




పి.ఎఫ్ లోన్సు మంజూరు, సిఎఫ్ఎంఎస్ సమస్యలు పరిష్కరించాలని యుటియఫ్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మే 14న ఏలూరు జిల్లా ఖజానా కార్యాలయం ముందు యుటియఫ్ పశ్చిమ గోదావరి జిల్లా కమిటి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు శ్రీ పి.జయకర్ అధ్యక్షతన ధర్నా జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపీమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులుకు నాలుగు నెలలుగా పదవీ విరమణ పొందిన వారి పిఎఫ్ ఫైనల్ సెటిల్‌మెంట్ గ్రాట్యూటీ పెన్షన్‌లు చెల్లించుట లేదని, ఉద్యోగులు వివిధ అవసరాల నిమిత్తం ఋణాలుకు దరఖాస్తు చేసుకుంటే మంజూరు చేయడం లేదన్నారు. సిఎఫ్ఎంఎస్ పద్ధతి వల్ల ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు ఇన్‌చార్జులు ఉన్న పాఠశాలలకు, ఎయిడెడ్ పాఠశాలకు జీతాలు అందలేదన్నారు. వెంటనే జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అధ్యక్షులు పి.జయకర్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపుగా 10.68 కోట్లు ఋణాలు పెండింగ్ ఉన్నాయన్నారు. సిఎఫ్ఎంఎస్ సమస్యలను పరిష్కరించాలన్నారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి.నరసింహరావు మాట్లాడుతూ ఎపిజిఎల్ఐ, మెడికల్ రియింబర్స్‌మెంట్ బిల్లులు కూడా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు ఎ.కె.వి. రామభద్రం, కోశాధికారి జి.వి.సూరపరాజు, జిల్లా కార్యదర్శులు ఆర్.రవికుమార్, బి.సుభాషిణి, ఎస్.రత్నరాజు, కె.శ్రీదేవి, సి.హెచ్ పట్టాభి రామయ్య, సి.హెచ్.శిరీష, ఈ.శివశంకర్ టి.జె.జయ కుమార్, రవీంద్ర తదితరులు మాట్లాడారు. ధర్నా అనంతరం డిటివో కార్యాలయపు ఎడికి వినతి పత్రం అందించారు.

**కృష్ణా జిల్లా**

### పిఎఫ్ ఋణాలు కోసం ధర్నా

**చిలకలపూడి (మచిలీపట్నం) :** ఉపాధ్యాయులు ఎన్నో అవసరాల నిమిత్తం పిఎఫ్ ఖాతాల నుంచి ఋణం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి చెల్లింపులు నిలిపివేశారని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్పి మనోహర్‌కుమార్ తెలిపారు. సంఘం ఆధ్వర్యంలో మే 14న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు పిఎఫ్ ఖాతాలో పొదుపుచేసిన సొమ్ములో ఋణాలు పొందేందుకు పార్ట్, ఫైనల్ పేమెంట్లు, పెన్షన్లు, గ్రాట్యూటీలు చెల్లించకుండా నాలుగు నెలలుగా జాప్యం చేస్తున్నారన్నారు. ఫ్రీజింగ్ పేరుతో ఖజానా శాఖలో చెల్లింపులు చేయకుండా నిలుపుదల చేశారన్నారు. సిఎఫ్ఎంఎస్ పేరుతో చెల్లింపులను జాప్యం చేయడం

వలన ఉపాధ్యాయులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసిన చెల్లింపులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.




యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కెఏ ఉమామహేశ్వరరావు, సంఘ నాయకులు జీవి తాతారావు, జి.రమేష్, జె.లెనిన్‌బాబు, కె. భగీరథీ పాల్గొన్నారు. ఐసీఈయూ నాయకులు జి.కిషోర్‌కుమార్, సిపిఎం నాయకులు కొడాలి శర్మ, సిఐటియు నాయకులు సిహెచ్.రవి సంఘీ భావం తెలిపారు.

**గుంటూరు జిల్లా**

**పిఎఫ్ లోన్లు, క్లోజర్లు, పెన్షన్లు వెంటనే చెల్లించాలి**



పిఎఫ్ లోన్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మే 14న కలెక్టర్ ఆఫీస్ ఎదురు ధర్నా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వర రావు అధ్యక్షత వహించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ భవిష్యత్తు అవసరాలకోసం భవిష్యనిధి ఖాతాలో దాచుకొన్న డబ్బును ప్రభుత్వం ఫ్రీజింగ్ పేరుతో, సిఎఫ్ఎంఎస్ పేరుతో చెల్లింపులు నిలుపుదల చేయడం వల్ల ఉపాధ్యాయులు అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల విషయంలో మాత్రమే లోటు బడ్జెట్ సాకు చూపుతూ, మిగిలిన అన్ని విషయాల్లో చెల్లింపులు చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని, ఉపాధ్యాయులను వారి డబ్బును వారు తీసుకోకుండా ఆంక్షలు పెట్టడం సరైన పాలనా విధానం కాదని, వెంటనే చెల్లింపులు చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి మాట్లాడుతూ వేసవిలో ఉపాధ్యాయులు పిల్లల పెళ్ళిళ్ళు, ఇళ్ల నిర్మాణం, రిజిస్ట్రేషన్ లాంటి కార్యక్రమాలకు ప్లాన్ చేసుకుంటే మూడు నెలల నుంచి చెల్లింపులు నిలిపివేయడం ఆందోళనకరం అన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి యం.హనుమంతరావు మాట్లాడుతూ జిల్లా పరిషత్‌లో లోన్లు మంజూరు చేయబడినా, ఎప్పుడు చెల్లింపు చేయబడతాయో తెలియని పరిస్థితులు నెలకొన్నాయని, వెంటనే చెల్లింపులు చేయాలని డిమాండ్ చేశారు.

ధర్నా అనంతరం ఉపాధ్యాయులు ప్రదర్శనగావెళ్ళి, జిల్లా పరిషత్‌లో గ్రీవెన్స్‌లో ఉన్న కలెక్టర్‌ని కలిసి వినతిపత్రం అందించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే చెల్లింపులు చేసేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.డి.గౌస్, సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, కోశాధికారి ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు జిల్లా**

**సమస్యలు పరిష్కారించాలని ధర్నా**




**నెల్లూరు అర్బన్ :** పిఎఫ్ ఋణాలు, పెన్షన్ చెల్లింపులు కోరుతూ యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మే 14న డిటిఓ ఆఫీసు ఎదుట యుటియఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. సుమారు 150మంది ఉపాధ్యాయులు ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నవకోటేశ్వరరావు మాట్లాడుతూ నాలుగు నెలల నుంచి పిఎఫ్ లోన్లు, రిటైర్ అయిన తర్వాత వచ్చే నగదుకు సంబంధించిన సుమారు 8 కోట్లు ప్రభుత్వం ఇప్పటివరకూ మంజూరు చేయలేదన్నారు. ఏపిజిఎల్ఐసి సంబంధించిన చెల్లింపులూ నిలిచిపోయాయన్నారు. డిటిఓ కార్యాలయంలో 11మంది ఎయిడెడ్ ఉపాధ్యాయులకు సంబంధించిన వివరాలు అప్‌లోడ్ చేయనందున వారికి చెల్లించాల్సిన వేతనాలు నిలిపివేశా రన్నారు.

అనంతరం డిటిఓకు, కలెక్టరుకు వినతి పత్రాలు అందజేశారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి, జిల్లా అధ్యక్షులు మస్తానయ్య, ఎస్వి సుబ్బారావు, శేషులు, శ్రీహరి, రమాదేవి పాల్గొన్నారు.

**చిత్తూరు జిల్లా**

**పిఎఫ్ ఋణాలు, పెన్షన్ బకాయిలు వెంటనే చెల్లించాలి**

యుటియఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు పిఎఫ్ రుణాలు, పెన్షన్ చెల్లింపులు కోరుతూ మే 14న జిల్లా ఖజానా కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గుణశేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ముత్యాలరెడ్డి, జి.వి.రమణ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పిఎఫ్ ఋణాలు, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు పిఎఫ్, పెన్షన్ చెల్లింపులు గత 5 నెలలు జరగపోవడం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.



ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఈ ధర్నాలో రాష్ట్ర నాయకులు సోమచంద్రారెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు రాధాకృష్ణ, కోశాధికారి పి.రమేష్‌నాయుడు, జిల్లా కార్యదర్శులు వి.మధు, పి.ఆర్. మునిరత్నం, దండు రామచంద్రయ్య, కె.శేఖర్, ఎన్.చంద్రారెడ్డి, అక్రమ్ భాషా, సాంబశివన్ తదితరులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

## పిఎఫ్ లోన్లపై ఫ్రీజింగ్ ఎత్తివేయాలి




ప్రావిడెంట్ ఫండ్ లోన్లపై ఫ్రీజింగ్ ఎత్తివేయాలని ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు పొదుపు చేసుకున్న మొత్తాన్ని తిరిగి ఇవ్వడానికి ప్రభుత్వం వివిధ కారణాలతో ఆలస్యం చేయడం సరైంది కాదన్నారు. పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు వారి అవసరాల నిమిత్తం ఋణాలకు దరఖాస్తు చేసుకున్నా వారికి ఇవ్వడం లేదన్నారు. తక్షణమే పిఎఫ్ లోన్లపై ఫ్రీజింగ్ ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ మే 14న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.

తదనంతరం యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.విజయకుమార్ మాట్లాడుతూ జీతం నుంచి మినహాయించిన పిఎఫ్ డబ్బులను చెల్లించకుండా విశ్రాంత ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేయడం విడ్డూరంగా ఉందన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్‌వి సుబ్బరాజు మాట్లాడుతూ ప్రభుత్వ ఫ్రీజింగ్ పేరుతో విశ్రాంత ఉద్యోగుల డబ్బులను సకాలంలో అందకుండా చేస్తున్న తీరుపై మండిపడ్డారు. కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కోశాధికారి బి.హరిప్రసాద్, కార్య దర్శులు చెంగల్‌రాజు, శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, రమణ, రవి కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

## భవిష్యనిధి ఋణాల చెల్లింపులో జాప్యాన్ని సహించము

భవిష్యనిధి ఋణాల చెల్లింపులో జరుగుతున్న జాప్యాన్ని సహించేది లేదని, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ అన్నారు. జిల్లా పరిషత్, జిల్లా ట్రెజరీ కార్యాలయాల ఎదురుగా యుటియఫ్ ఆధ్వర్యంలో మే 14న జరిగిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు భవిష్యత్ అవసరాల కోసం దాచుకొన్న డబ్బులు తమ అవసరాల కోసం కావాలని అడిగితే ఇవ్వటం లేదని, 6 నెలల నుంచి కాలయాపన చేస్తున్నారని సిఎఫ్ఎంఎస్‌లో లోపాలు వున్నాయని చెబుతున్నారని అన్నారు. అలాంటప్పుడు పాత విధానంలో ఋణాలు చెల్లించాలని అన్నారు. వెంటనే సమస్యను పరిష్కరించకపోతే మరిన్ని ఆందోళనలు చేస్తామని ఆయన అన్నారు.




ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి జె.సుధాకర్, జిల్లా అధ్యక్షులు జె.ఎల్లప్ప, జిల్లా కార్యదర్శులు బి.మాణిక్యంశెట్టి, నాగమణి, జయరాజు, రవికుమార్, జాకీర్, రామశేషయ్య, నరసింహుడు, లతీఫ్, హేమంత్, రాఘవేంద్ర, శంకరరెడ్డి, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

## పిఎఫ్, పెన్షన్ చెల్లింపులకై జిల్లా కేంద్రాలలో ధర్నాలు




ఉపాధ్యాయులకు నాలుగు నెలలుగా పిఎఫ్ రుణాలు, రిటైర్మెంట్ చెల్లింపులు, పెన్షన్లు చెల్లింపు నిలిపివేసి ఇబ్బంది పెడుతోందని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ అన్నారు. రాష్ట్రశాఖ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలో మే 14న జరిగిన ధర్నాలో ఆయన పాల్గొని ప్రసంగించారు. జిల్లాలో సుమారు 550మంది ఉపాధ్యాయులను 9.5 కోట్లు చెల్లించాల్సి వుందని ఫిబ్రవరి, మార్చిలో ఫ్రిజింగ్ పేరుతో, ఏప్రిల్ నుండి సిఎఫ్ఎంఎస్ సాకుతో చెల్లింపులు నిలిపివేశారని వెంటనే చెల్లింపులు జరపాలని డిమాండ్ చేశారు.

అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.సుధాకర్, ఎస్.వి.వి. రమణయ్య, గౌరవాధ్యక్షులు సి.కె.నాగేంద్రబాబు, జిల్లా నేతలు రామప్పచౌదరి, అనిల్‌కుమార్, నాగేంద్ర, సలాఉద్దీన్, రామకృష్ణ, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సదస్సులు - సమావేశాలు

**శ్రీకాకుళం జిల్లా**

### ఉద్యోగుల భవిష్యనిధిపై నిర్లక్ష్యం తగదు

ఉద్యోగుల భవిష్యనిధిపై ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదని యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కెఎస్ఎస్ ప్రసాద్ ధ్వజమెత్తారు. పిఎఫ్ లోన్‌లు, పార్ట్ ఫైనాన్స్ గత మూడు నెలలుగా చెల్లింపులు చేయనందుకు నిరసనగా యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 14న శ్రీకాకుళం డిటిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ మేరకు మే 12న జరిగిన యుటియఫ్ ఆఫీస్ బేరర్ల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భవిష్యనిధి చెల్లింపులు రాష్ట్ర వ్యాప్తంగా రూ.170 కోట్లు నిలిచిన నేపథ్యం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర మాట్లాడుతూ పలాస మున్సిపాల్టీలో ఎనిమిది కిలోమీటర్ల పరిధిలో గ్రామాలను నోటిపై చేసి 14.5% ఇంటి అద్దె ఎలెవెన్స్ వర్తింప చేయాలని కోరారు. 82మంది హిందీ పండితుల జీతాల చెల్లింపులకు అనుమతి ఇవ్వాలని సమావేశం తీర్మానించింది.

యుటియఫ్ జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు ఎన్.కిశోర్ కుమార్, గౌరవాధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు, సహాధ్యక్షులు బి. శ్రీరామమూర్తి,, కోశాధికారి అప్పారావు, జిల్లా కార్యదర్శులు జగదీశ్వర రావు, చిట్టిబాబు, ఎల్వీ చలం ఉన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

### ఉపాధ్యాయులు మెరుగైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి



**కాకినాడ :** ఉపాధ్యాయులు మారుతున్న కాలమాన పరిస్థితులలో మెరుగైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ పిలుపునిచ్చారు. మే 28వ తేదీన కాకినాడ యుటియఫ్ హోమ్‌నందు జరిగిన ఈ-ఫైలింగ్, సిఎఫ్ఎంఎస్, ఆన్‌లైన్ దరఖాస్తు విధానం మొదలగు అంశాలపై జరిగిన క్లాస్‌నందు పాల్గొని సందేశమిచ్చారు. ఈ క్లాసులలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.వి.నరసారెడ్డి ఈ-ఫైలింగ్, సిఎఫ్ఎంఎస్ అంశాలపై హాజరైన ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. జిల్లా కార్యదర్శి యస్.వీరబాబు మెడికల్ రీయింబర్స్‌మెంట్, పాస్‌పోర్ట్, అబ్రాడ్ పర్మిషన్ ఆన్‌లైన్‌లో చేసే విధానంపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డి.వి.రాఘవులు, టి.కామేశ్వరరావు, కార్యదర్శులు జోగా అప్పారావు, పెంకే వెంకటేశ్వరరావు, యం.ఆర్.సి.మోహన్, చక్రవర్తి, చలపతి, కె.వి.వి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**అమలాపురం :** మే 25వ తేదీన అమలాపురం ఎంప్లాయిస్ హోమ్‌నందు ఈ-ఫైలింగ్, సిఎఫ్ఎంఎస్, ఆన్‌లైన్ దరఖాస్తు విధానం మొదలగు అంశాలపై జరిగిన క్లాస్ జరిగింది. ఈ క్లాసులలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.వి.నరసారెడ్డి ఈ-ఫైలింగ్, కుసంప డైరెక్టర్ బి.వి.ప్రసాద్ సిఎఫ్ఎంఎస్, బిళ్ళ శ్రీనివాస్ మెడికల్ రీయింబర్స్ మెంట్, పాస్‌పోర్ట్ అబ్రాడ్ పర్మిషన్ ఆన్‌లైన్‌లో చేసే విధానంపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వర రావు, నల్లి విశ్వనాథ్, జి.వి.రమణ, కె.సురేష్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బేతినీడి శ్రీనివాసరావు, జె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### కుటుంబ సంక్షేమ నిధి నుండి రూ.2.5 లక్షల చెక్కు



యుటియఫ్ కుటుంబ సంక్షేమ సంఘం తూర్పుగోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కన్నపులంకలో కాశి ఉదయభాస్కర్ సంస్మరణ సభ రేవు అప్పలస్వామి అధ్యక్షతన మే 30న జరిగింది. ఉదయ భాస్కర్ తల్లి డీలా భాయికి సీనియర్ నాయకులు జి.చిట్టిబాబు, యుటియఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, సీనియర్ నాయకులు పి.కృష్ణంరాజు చేతులమీదుగా 2 లక్షల 50వేలు చెక్కు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, యానాం రిపబ్లికన్ పార్టీ అధ్యక్షులు మోకా మోహనరావు, యుటియఫ్ జిల్లా కార్యదర్శులు కె.నగేష్, రాష్ట్ర కౌన్సిలర్ జనుపల్లి సత్యనారాయణ, సంక్షేమ సంఘం కార్యదర్శి సిహెచ్.వి.రమణ, సంయుక్త కార్యదర్శి పి.సురేంద్ర, బోర్డు డైరెక్టర్స్ వి.శాస్త్రి, బి.బి.ఆర్.ప్రసాద్, ఐ.పోలవరం మండల యుటియఫ్ బాధ్యులు జి.సూర్యచంద్రరావు, కె.శ్రీనివాస రావు, ఎం.శ్రీనివాసరావు, ఎన్.నాగేశ్వరరావు, మొర్తా శ్రీనివాసరావు, పి.ఏడుకొండలు, బి.జగన్నాధరాజు, శీలం శ్రీనివాసరావు, జె.రాజు, కె.శివరామకృష్ణ, వి.కె.దుర్గారావు మరియు ఉదయభాస్కర్ కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### డిపార్ట్‌మెంట్ టెస్ట్‌పై అవగాహన

**అమలాపురం :** మే 31వ తేదీన అమలాపురం ఎంప్లాయిస్ హోమ్‌నందు డిపార్ట్‌మెంట్ టెస్ట్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ క్లాస్‌నందు యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు డి.వి. రాఘవులు పెన్షన్ రూల్స్, జిల్లా కార్యదర్శి యస్.యస్.వి.చలపతి ట్రెజరీ కోడ్, ఫైనాన్స్ కోడ్, బడ్జెట్ మాన్యువల్, అక్కౌంట్స్ మరియు ఆడిటింగ్, యస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి, ఇన్‌స్పెక్షన్ కోడ్, ఆర్‌టిఇఓ యాక్ట్, జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు సిసిఏ రూల్స్, సర్వీస్‌రూల్స్ తదితర అంశాలను బోధించారు. క్లాస్‌నందు యుటియఫ్ జిల్లా బాధ్యులు పెంకే వెంకటేశ్వరరావు, జి.వి.రమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

### ఉద్యమ స్ఫూర్తిని నింపిన యుటియఫ్ శిక్షణా తరగతులు




కృష్ణా జిల్లా ఉద్యమ తరగతులు విజయవాడ మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో 27,28 తేదీలలో జరిగాయి. జిల్లా ప్రధానకార్యదర్శి కె.ఏ.ఉమామహేశ్వరరావు ఈ తరగతులకు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. జిల్లా అధ్యక్షులు ఎస్‌పి మనోహర్ కుమార్ ఈ క్లాసులను ప్రారంభించారు.

మొదటి రోజు ఉదయం క్లాసు "ప్రస్తుత రాజకీయ పరిణామాలు" అనే క్లాసును సిఐటియు నాయకులు ఆర్.రఘు బోధించారు. ప్రస్తుత రాజకీయాలు పూర్తిగా వ్యాపారమయమై పోయాయని, విలువలులేని విధంగా తయారయ్యాయని, అభ్యుదయ, ప్రగతిశీల శక్తులపై దాడులు రాజకీయాలలో ఒక భాగమయ్యాయమని చెప్పారు. మధ్యాహ్నం "సంఘ నిర్మాణం-పని పద్ధతులు" క్లాసును రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి చెప్పారు. గత 43 సం॥లు యుటియఫ్ పని పద్ధతులను, ఉపాధ్యాయ ఉద్యమంలో యుటియఫ్ నిర్వహించిన పాత్రను చెప్పారు. "ఆడిట్ విధానం"పై గుంటూరు జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ రవిచంద్రశేఖర్ చెప్పారు.

రెండవ రోజు క్లాసుల్లో ఉదయం "ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రను రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ బోధించారు. మధ్యాహ్నం క్లాసు "కేంద్ర రాష్ట్ర విద్యా విధానం కార్పొరేటీకరణ"ను రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు చెప్పారు. అనంతరం "సర్వీస్‌రూల్స్ - నిబంధనలు" అనే క్లాసును ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్. మల్లేశ్వరరావు చెప్పారు. కార్యకర్తల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపేవిధంగా జరిగిన ఈ క్లాసుల్లో యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.జి.రమేష్, సహాధ్యక్షులు భగీరధి, లెనిన్‌బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.విశ్వ మోహన్, ఎ.లీల, జిల్లా కార్యదర్శులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వివిధ మండల ప్రధాన బాధ్యులు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

### ఉపాధ్యాయులు డిపార్ట్‌మెంట్ పరీక్షలపై అవగాహన పెంచుకోవాలి



డిపార్ట్‌మెంట్ పరీక్షలపై యుటియఫ్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో మే 21,22 తేదీలలో గుంటూరు జిల్లా కార్యాలయంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. మొదటి రోజు ఇఓ, రెండవ రోజు జిఓ పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మొదటి రోజు జరిగిన ప్రారంభ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు మాట్లాడుతూ డిపార్ట్‌మెంట్ పరీక్షలపై ఉపాధ్యాయులు అవగాహన కలిగి ఉండాలన్నారు.

రెండవ రోజు కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ డిపార్ట్‌మెంట్ పరీక్షలలో నెగిటివ్ మార్కుల విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఉపాధ్యాయు లు పాఠ్యాంశములతో పాటు సర్వీసు విషయాలతో కూడా అవగాహన పెంచుకోవాలన్నారు.

శిక్షణా తరగతులకు రిసోర్స్‌పర్సన్‌గా ప్రకాశం జిల్లా యుటియఫ్ నాయకులు కేశవరాజు, హనుమంతరావు, యుటియఫ్ కృష్ణా జిల్లా అధ్యక్షులు ఎస్‌పి మనోహర్‌కుమార్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎమ్‌డి గౌస్. కోశాధికారి పి. ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శి ఎమ్.కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

### డిపార్ట్‌మెంట్ టెస్ట్ అవగాహనా తరగతులు

**తెనాలి :** యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో మే 31, జూన్ 1వ తేదీలలో రెండు రోజులు డిపార్ట్‌మెంట్ టెస్ట్‌పై అవగాహనా తరగతులు నిర్వహించడం జరిగింది. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు తరగతులను ప్రారంభిస్తూ డిపార్ట్‌మెంట్ టెస్ట్‌లపై ఉపాధ్యాయులు పూర్తి అవగాహన పెంచుకోవాలని కోరారు. జిల్లా కార్యదర్శులు ఎం.డి.గయాసుద్దౌలా, జి.శాంతారావు మాట్లాడుతూ 50 సం॥ల వయస్సునిండిన వారికి టెస్ట్‌ల నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు.

అనంతరం మొదటి రోజు ఇఓ టెస్ట్ అవగాహనలో భాగంగా ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు పెన్షన్ నిబంధనలు, కృష్ణా జిల్లా యుటియఫ్ అధ్యక్షులు ఎస్‌పి

మనోహర్‌కుమార్ ఫారాలు, పద్దులు, ఇతర అంశాలు వివరించారు. రెండవ రోజు జిఓ టెస్ట్‌పై ప్రకాశం జిల్లా బాధ్యులు సిహెచ్ హనుమంత రావు అవగాహన కల్పించారు. పిఎల్‌జి సూర్య ప్రకాశరావు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. అమర భాస్కర్, అహ్మద్ హుస్సేన్, రవికుమార్, మరియదాసు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు జిల్లా**

**గణితంలో కనీస సామర్థ్యాల సాధనకై**
**యుటియఫ్‌చే శిక్షణా తరగతులు**



గణితంలో కనీస సామర్థ్యాలు సాధించడానికి యుటియఫ్ శిక్షణా తరగతులు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో మే 23న నిర్వహించింది. ఈ విషయమై అనేక పరిశోధనలు చేసిన "వందేమాతరం ఫౌండేషన్" వారిచే శిక్షణ ఇప్పించడం జరిగింది. ఫౌండేషన్ ప్రతినిధి శ్రీపతి మాట్లాడుతూ విద్యార్థి కేంద్రిత బోధన అమలు ద్వారా పిల్లల్నే టీచర్లుగా తయారుచేసి బోధించడం మంచి ఫలితాల్ని ఇచ్చిందన్నారు. 3 నుండి 9 తరగతులకు రెమిడియల్ టీచింగ్ ద్వారా ఈ పద్ధతి అమలు చేయగా అద్భుత ఫలితాలు వచ్చాయన్నారు. ఇప్పటికే ఎస్‌సిఇఆర్‌టి ద్వారా కొన్ని పాఠశాలలు, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలు ఈ పద్ధతిని అమలుపర్చి ప్రగతి సాధించాయన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికే మన జిల్లాలో 5 జిల్లా పరిషత్ హైస్కూళ్ళు, 5 కస్తూర్బా స్కూళ్ళు రెమిడియల్ టీచింగ్ అమలు చేయబోతున్నాయని, యుటియఫ్‌గా జిల్లాలో ప్రాథమిక మరియు హైస్కూళ్ళలో విస్తృతంగా అమలు చేయబోతున్నా మన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు యం.మస్తానయ్య ప్రిన్స్‌పాల్‌గా వ్యవహరించారు. ఐక్యఉపాధ్యాయ సంపాదవర్గ సభ్యులు సిహెచ్.శ్రీహరి, జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.వి.సుబ్బారావు, జిల్లా నాయకులు మధుసూదన్, అచ్చయ్య, నూమాయిష్, సుభాషిని, గోపాల్, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

**డిపార్ట్‌మెంట్ పరీక్షలకు శిక్షణ**



జిల్లా కార్యాలయంలో డిపార్ట్‌మెంట్ పరీక్షల శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగింది. 90మంది పరీక్షార్థులు హాజరై సందేహాలను నివృత్తి చేసుకోవడం జరిగింది. వారందరికీ అవసరమైన మెటీరియల్‌ను ఇవ్వడం జరిగింది. కృష్ణా జిల్లా శాఖ అధ్యక్షులు ఎస్.పి.మనోహర్‌కుమార్, ప్రకాశం జిల్లా అకడమిక్ కమిటీ కన్వీనర్ హనుమంతరావులు శిక్షణను ఇచ్చారు. వారికి జిల్లాశాఖ పక్షాన ఉద్యమాభినందనలు.

**చిత్తూరు జిల్లా**

**ఇషా ఫౌండేషన్‌తో కుదుర్చుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలి**



చట్టబద్ధత కలిగిన, రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎస్‌సిఇఆర్‌టిని నిర్వీర్యం చేసే విధంగా ప్రైవేట్ సంస్థ అయిన ఇషా ఫౌండేషన్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం వలన విద్యలో వ్యాపారం, ప్రైవేట్ పెత్తనం మరింత పెరగడానికి దారితీస్తుందని ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ ఎం.సోమశేఖరనాయుడు, యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి జి.వి. రమణ, గౌరవాధ్యక్షులు జి.రాధాకృష్ణ అన్నారు.

జిల్లా విద్యాశాఖాధికారి కె.పాండురంగస్వామి జిల్లా ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో కో-ఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేసిన సందర్భంగా ఇషాకంటే నిష్ణాతులైన ఉపాధ్యాయవర్గం మన దగ్గర ఉన్నారు. ఇషా, తరళ్, ప్రథమ్ లాంటి కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడడానికి సిద్ధంగా అన్ని ఉపాధ్యాయ సంఘాలు ఉన్నాయని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో కె.శేఖర్, సాంబశివన్, చంద్రారెడ్డి, సుధాకర్‌రెడ్డి, కనకాచారి తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ విద్యను బలోపేతం చేద్దాం - మెరుగైన విద్యను అందిద్దాం - ప్రైవేట్ సంస్థల చొరబాటును నివారిద్దాం**

**తిరుపతి** యుటియఫ్ భవనంలో ప్రభుత్వ విద్యలో కార్పొరేట్ల చొరబాటు అనే అంశంపై విద్యా వికాస వేదిక మరియు యుటియఫ్ చిత్తూరు జిల్లాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.గుణశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జూన్ 3న రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు విఠపు బాలసుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో వెనుకబడిన విద్యార్థుల కోసం రెమిడియల్ టీచింగ్ (సవరణాత్మక బోధన) ఉండడం తప్పనిసరి అని, అయితే ప్రభుత్వం ఆ బాధ్యతల నుంచి తప్పుకొని ప్రైవేట్ సంస్థలకు కోట్లాది రూపాయలు చెల్లించి కార్యక్రమాలు చేపట్టడం అభ్యంతరకరమని, ఎస్‌సిఇఆర్‌టి (రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ) ద్వారా విద్యా రంగమునకు సంబంధించి పరిశోధనలు చేసి శాస్త్రీయంగా అధ్యయనం చేసి బోధనా పద్ధతులను సూచిస్తున్నారు. ఆ మేరకు పాఠ్య పుస్తకాలు తయారు చేస్తున్నారన్నారు. నేడు పాఠకులు

ఎస్‌సిఇఆర్‌టిని నిర్వీర్యం చేస్తూ ఇషా, తరళ్, ప్రథమ్ లాంటి ప్రైవేట్ శక్తులకు బాధ్యతనిస్తూ ప్రభుత్వం తన బాధ్యతనుంచి తప్పించుకోవడమేనని తెలిపారు. ఇప్పుడు సాంకేతిక అభివృద్ధి దేశంలో మొదటి స్థానంలో ఉన్న విద్యాభివృద్ధిలో 29వ స్థానంలో ఉండడం విద్యారంగం పట్ల పాలకుల నిర్లక్ష్య వైఖరి స్పష్టం అవుతున్నది. కావున ప్రభుత్వం బాధ్యత వహించి ఎస్‌సిఇఆర్‌టి ద్వారా మాత్రమే సవరణాత్మక బోధన అమలు చేయాలని ప్రైవేట్ సంస్థల విద్యారంగ కార్యక్రమాలపై నిపుణులతో కమిటీ వేసి, అధ్యయనం చేసి నివేదికలు తెప్పించి మార్పులు చేయాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.ముత్యాలరెడ్డి, జి.వి.రమణలు మాట్లాడుతూ విద్యారంగంలో ఇషా, తరల్, ప్రథమ్ లాంటి ప్రైవేట్ సంస్థల చొరబాటు ద్వారా ఇచ్చే బోధన కంటే నిష్ణాతులైన ఉపాధ్యాయులు మరింత మెరుగైన ప్రణాళికతో బోధించడానికి ఉపాధ్యాయులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఏపిటిఎఫ్ నాయకులు వెంకటముని, ఎస్‌టియు నాయకులు జగన్నాథం, రుక్మాంగద, హెచ్‌టియు జిల్లా అధ్యక్షులు టి.విశ్వనాథంలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలపై ప్రైవేటు పెత్తనాన్ని సహించబోమని అవసరమైతే రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ఎస్.ఎస్.నాయుడు, డి.నిర్మల, ఎ.పద్మజ, పి.ఉదయలక్ష్మి, మనిగండన్, మునిరామయ్య, జి.సాంబిరెడ్డి, సోమశేఖర్, డా॥ కుప్పయ్య పెద్దఎత్తున ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

**అవినీతి సిబ్బందికి జిల్లా విద్యాశాఖాధికారి వత్తాసు**



**బద్వేలు :** ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అవినీతికి పాల్పడుతున్న సిబ్బందికి జిల్లా విద్యాశాఖాధికారి వత్తాసు పలుకుతూ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారిని వెనకేసుకు వస్తున్నారని యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్ విమర్శించారు. మే 10న స్థానిక ఎన్జీఓ హోంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతకాలంగా జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం అవినీతికి నిలయంగా మారిందని ఆయన ఆరోపించారు. ముడుపులు ముట్ట చెప్పందే ఏ సమస్యా పరిష్కారం కావడం లేదన్నారు. ఉపాధ్యాయుల మెడికల్ రీయింబర్స్‌మెంట్ మంజూరులో తీవ్ర నిర్లక్ష్యం చోటు చేసుకున్నదని, సంవత్సరాలపాటు బిల్లు మంజూరు కావడం లేదన్నారు. లంచం ఇవ్వని కొంతమంది ఉపాధ్యాయుల బిల్లులను సిబ్బంది ఏకంగా మాయం చేశారని ఆరోపించారు. సమస్య పరిష్కారానికి డిఇఓ హామీ ఇచ్చి రెండు నెలలు కావస్తున్నా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అవినీతిలో జిల్లా విద్యాశాఖాధికారికి వాటా ఎంతో తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు.

ఎయిడెడ్ ఉపాధ్యాయుల పదోన్నతులతో వసూలు చేసిన ముడుపులపై విచారణ చేపట్టాలని, జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సర్వీస్‌ను రెగ్యులరైజేషన్ ప్రక్రియను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు శశిధర్ కుమార్, జి.శ్రీనివాసులు, స్థానిక మండల అధ్యక్ష, కార్యదర్శులు తిరుపాల్‌రెడ్డి, డి.గురుప్రసాద్, గోపవరం మండల అధ్యక్షుడు వీరదాసరి, క్రిష్టఫర్, మస్తాన్‌వల్లి తదితరులు పాల్గొన్నారు.

**ఉపాధ్యాయుల పదోన్నతులు చేపట్టాలి**



**బద్వేలు :** ఉపాధ్యాయులకు తక్షణమే పదోన్నతులు కల్పించాలని బద్వేలులోని ఎంఆర్‌సి కార్యాలయంలో జరిగిన యుటియఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో యుటియఫ్ కడప జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్ డిమాండ్ చేశారు. గత 14 నెలలుగా పదోన్నతులు ఇవ్వని కారణంగా అనేక ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల సర్వీస్‌రూల్స్ వల్ల ఏమీ ఒరిగింది లేకపోగా అసలుకే మోసం వచ్చినట్లుగా తయారైందని విజయకుమార్ అన్నారు. బదిలీలను అక్రమంగా చేస్తే చూస్తూ ఊరుకోమనీ, కౌన్సిలింగ్ ద్వారానే బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. పేరుకు 11వ పిఆర్‌సి కమీషన్‌ను నియమించినా, ఛైర్మన్‌ను నియమించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కావస్తున్నా, పుస్తకాలు, దుస్తులు ఏవీ ఇప్పటికి సిద్ధం కాకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం.

మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీల ఉత్తర్వుల్లో లోపాలు సరి చేయాలని, మున్సిపల్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని, పండిట్, పిఇటి అప్‌గ్రేడ్ పోస్టులలో మిగిలిన 30% పోస్టులను కూడా పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, రూ.398/- స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని 2010 తరువాత రిటైరైన ఉపాధ్యాయులకు అర్ధజీతపు సెలవును మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

**కేంద్ర ప్రభుత్వ పాఠశాలల్లో డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి**



యుటియఫ్ ప్రాంతీయ మండలాల సమావేశం జూన్ 2న యుటియఫ్ కార్యాలయంలో జరిగింది. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయాల్లో మౌలిక వసతులు కల్పించకుండా విద్యార్థులను డిటైన్ చేయడం సరికాదని, కడప కేంద్రీయ విద్యాలయంలో 9,11 తరగతులలో డిటైన్ చేసిన 42 మంది విద్యార్థులను పై తరగతులకు అనుమతించాలని డిమాండ్ చేశారు. కేంద్రీయ విద్యాలయ యాజమాన్యం ఉదాశీనత, పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులను విద్యా సంవత్సరం ప్రారంభంలోనే నియమించకపోవడం వలన 47మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. ఫలితాలు వచ్చిన తర్వాత ఒక సబ్జెక్టులో డిటైన్ చేయడం సరికాదని తెలిపారు.

బోర్డు పరీక్షలు కాని 9,11 తరగతులలో ఫెయిల్ అయిన విద్యార్థులను డిటైన్ చేయడం ఎంతవరకు సమంజసమని కేంద్రీయ విద్యాలయ యాజమాన్యాన్ని ప్రశ్నించారు. విద్యార్థులను చదువకు దూరంచేసి, మానసిక విధానం గురించి అటు విద్యార్థులకు గాని, తల్లిదండ్రులకు గాని అవగాహన కల్పించకుండా సర్క్యులర్ జారీ చేయడం నిర్లక్ష్యం కాక మరేమిటని ప్రశ్నించారు.

కావున 2017-18 విద్యా సంవత్సరంలోని విద్యార్థులకు డిటెన్షన్ సడలించి అందరికీ ప్రమోషన్ కల్పించి న్యాయం చేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ గంగన్న, జిల్లా కార్యదర్శులు మహేష్ బాబు, మస్తానయ్య, సి.వి.రమణ, యుటియఫ్ నాయకులు హరినాథ్, వెంకట సుబ్బయ్య, రామచంద్రయ్య, రవి కుమార్, సురేష్, రుద్రమూర్తి యాదవ్, మొహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### ఫీజుల నియంత్రణ తేవాలి

యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జూన్ 3న ప్రాంతీయ మండలాల కార్యకర్త సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల మరియు కాలేజీల యాజమాన్యాలు మధ్యతరగతి ఉద్యోగులు, ప్రజల పిల్లల నుండి ఇష్టానుసారంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫీజుల పేరుతో దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాల ఫీజుల దోపిడీని అరికట్టాల్సి వుండగా అందుకు విరుద్ధంగా యాజమాన్యాల దోపిడీకి అండగా వుండడం తగదన్నారు.

ఫీజుల దోపిడీ నియంత్రించడానికి ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఫీజుల నియంత్రణ చట్టం తేవడానికి ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులతో ఐక్య ఉద్యమం నిర్మించి ఫీజుల నియంత్రణ చట్టం వచ్చేవరకు ఐక్యఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు పాలెం మహేష్‌బాబు, సి.వి.రమణ నాయకులు నాగేశ్వరరావు, హరినాథ్, చెన్నకేశవులు, ఆర్.ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

### పిఎఫ్ రుణాల చెల్లింపులో జాప్యం తగదు

**ఎమ్మిగనూరు :** ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులు, పంచాయితీరాజ్ ఉద్యోగులకు రావాల్సిన పిఎఫ్ ఋణాల చెల్లింపులో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ ఈ నెల 14న జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్, జిల్లా అధ్యక్షులు ఎల్లప్ప పిలుపునిచ్చారు. మే 10న స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలో ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు రూ.8కోట్లకు పైగా రెండు నెలలుగా చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టారని పేర్కొన్నారు. అవసరాల కోసం ఋణాలకు దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం చెల్లించ కుండా ఆందోళనకు గురిచేస్తోందన్నారు.

సిఎఫ్ఎంఎస్ లోపాలను సవరించి పూర్తిస్థాయిలో అమలుచేసిన తర్వాతనే ఈ విధానంలో జీతాలు చెల్లించాలని అప్పటిదాకా పాత పద్ధతి హెచ్ఆర్ఎంఎస్ ద్వారానే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పిఎఫ్ఆర్‌డిఏ చట్టాన్ని రద్దుచేసే వరకు ఉద్యమాలను ఆపేది లేదని స్పష్టం చేశారు. సమావేశంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు పంపాపతి, నాగేశ్వరరావు, నాయకులు నాగమణి, పెద్దారెడ్డి, సంపత్ కుమార్, రాజశేఖర్, హనీఫ్, రామాంజనేయులు, బసవరాజు, రవికుమార్, నాగరాజు, కృష్ణ, కౌలన్న, శంకరనాయక్, పౌలు, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ బదిలీలు నిలిపివేయాలి

**ఎమ్మిగనూరు :** ఉపాధ్యాయుల అక్రమ బదిలీలకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తోందని, వాటిని నిలిపివేయాలని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లప్ప డిమాండు చేశారు. యుటియఫ్ కార్యాలయంలో మే 29న తాలూకా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ అక్రమ బదిలీలను నిలిపివేయకుంటే ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉద్యమిస్తామన్నారు. విద్యాభివృద్ధిని సర్కార్ నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. విద్యారంగంలో అడహాక్‌రూల్స్ రూపొందించి నెలవారీగా పదోన్నతులు కల్పించాలన్నారు. అప్‌గ్రేడ్ అయిన పిఇటీ, పండింట్ పోస్టులను భర్తీ చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యా వ్యవస్థకు అవసరమైన నిధులను సమకూర్చాలని తెలిపారు. సమావేశంలో జిల్లా నాయకులు లక్ష్మన్న, పెద్దారెడ్డి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

### మోడల్ స్కూళ్ళ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కమీషనర్ హామీ

మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పాఠశాల విద్యాశాఖ కమీషనర్ కె.సంధ్యారాణిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ సాబ్జీ, పి.బాబురెడ్డి తెలిపారు. మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు మార్చి, ఏప్రిల్ నెలల జీతాలు, పిఆర్‌సి బకాయిలు, ఇంక్రిమెంట్లు, డిఏ అరియర్స్ చెల్లిస్తామని కమీషనర్ హామీ ఇచ్చినట్లు నాయకులు చెప్పారు. మరణించిన ఉపాధ్యాయుల అంత్యక్రియలకు రూ.15000/-లు చెల్లిస్తామని, 010 ద్వారా జతాలకు చర్యలు తీసుకుంటామని, హిందీ, పిజిటి పోస్టులు, గెస్ట్ ఫ్యాకల్టీ విధానంలో నియమిస్తామని, గ్రేడ్-2 పిడిలకు రూ.15000/-లు వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. సర్వీస్‌రూల్స్ ఆమోదం పొందిన తరువాత కమీషనర్‌ను కలిసి చర్చించిన వారిలో షేక్ సాబ్జీ, పి.బాబురెడ్డి, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు బొడ్డు నాగేశ్వరరావు, రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు, కృష్ణా జిల్లా అధ్యక్షుడు ఎస్‌పి మనోహర్ కుమార్, మోడల్ స్కూల్స్ ప్రతినిధులు ఉన్నారు.

# సమస్యలపై ప్రాతినిధ్యాలు

**విజయనగరం జిల్లా**

### అర్హులైన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు అదనపు హెచ్ఆర్ఏ చెల్లించాలి

**పార్వతీపురం** పట్టణ పరిధి నుంచి 8 కి.మీ. దూరంలో ఉన్న గ్రామాలను గుర్తించి ఆయా గ్రామాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 14.5 శాతం హెచ్ఆర్ఏ ఇవ్వాలని యుటియఫ్ నాయకులు కె.శేషగిరి, కె.శ్రీనివాసరావు కోరారు. గత పిఆర్‌సి కమీషన్ సిఫార్సు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జిఓను వెంటనే అమలు చేయాలని కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారికి వినతి పత్రం అందించారు. ఇప్పటికే ఆర్ & బి ఎస్ఇ ఆ గ్రామాలను గుర్తించి నివేదిక అందజేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎ.శివ వర్మ, జేఏవీఆర్, కె.ఈశ్వరరావు, జి.రాజారావు, జీవివి ప్రసద్ తదితరులు ఉన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

### గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి డిప్యూటీ డైరెక్టర్ హామీ



ఏజెన్సీలో ఉన్న ఐ.ఆర్.జి. వ్యవస్థను రద్దు చేయడానికి రంప చోడవరం ఐటిడిఏ డిప్యూటీ డైరెక్టర్ సరస్వతి యుటియఫ్ ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే గిరిజన సంక్షేమ హాస్టళ్ళలో ఎ.ఎన్.యం.లను నియమించాలని యుటియఫ్ ప్రతినిధి బృందం డిడిని కోరింది. అలాగే గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు సమస్యలన్నింటినీ పరిష్కరించాలని కోరారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందించారు. ఈ ప్రతినిధి బృందానికి ఏజెన్సీ సబ్ కమిటీ చైర్మన్ కె.వి.ప్రసాద్‌బాబు, కన్వీనర్ కె.ఆదిరెడ్డి, విల్సన్, ఆర్.హరనాథ్, కె.కృష్ణ, మనోహర్, యస్.రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

### పిఎఫ్ ఋణాలు, తుది చెల్లింపులకు చర్యలు

'భవిష్యనిధి ఋణాలు, తుది చెల్లింపులు పూర్తి చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి నాగార్జున సాగర్‌ను కలిసి ప్రాతినిధ్యం చేసిన మీదట, ఉపాధ్యాయుల సిపిఎంఎస్ నంబర్లు తెప్పిస్తున్నామని, వచ్చినవాటిని ఏ రోజుకారోజు క్లియర్ చేస్తున్నామని సిఇఓ చెప్పడం జరిగింది. సాధ్యమైనంత త్వరగా ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె. నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు, గౌరవాధ్యక్షులు ఎం.డి. గౌస్, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్ తదితరులు సిఇఓను కలిసిన వారిలో ఉన్నారు.

**చిత్తూరు జిల్లా**

### ఏపిజిఎల్ఐ తుది చెల్లింపులు సత్వరమే చెల్లించాలి



2017 నవంబర్ నెల నుండి జిల్లాలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన ఏపిజిఎల్ఐ తుది చెల్లింపుల నందు తీవ్రమైన జాప్యం జరుగుచున్నదని, సుమారు 9 కోట్ల రూపాయల చెల్లింపులను తక్షణమే చేపట్టాలని యుటియఫ్ జిల్లాశాఖ పక్షాన ఏపిజిఎల్ఐ ఉప సంచాలకులకు ప్రాతినిధ్యం చేయడమైనది. ఈ సందర్భంగా డిడి గారితో మాట్లాడుతూ పై సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోక పోతే ఏపిటిఎల్ఐ కార్యాలయం ముందు ఆందోళనా కార్యక్రమము చేపడతామని తెలపడమైనది. అదే విధంగా జెడ్‌పిపిఎఫ్ చెల్లింపుల విషయంగా జెడ్‌పిఏఓ గారితో ప్రాతినిధ్యం చేయగా, జెడ్‌పిపిఎఫ్ లోన్లకు సంబంధించిన మార్చినెల 31లోపు మంజూరు చేసిన చెల్లింపులు అన్నింటిని మే 28లోపు జమ చేస్తామని, జెడ్‌పిపిఎఫ్ తుది చెల్లింపుల విషయంగా కూడా సత్వరమే చెల్లిస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా ప్రాతినిధ్యం చేసిన వారిలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి జివి రమణ, రాష్ట్ర కౌన్సిలర్లు ఎం.సోమశేఖర్ నాయుడు, ఎన్.సోమచంద్రారెడ్డి, జిల్లా కోశాధికారి పి.రమేష్ నాయుడు, జిల్లా కార్యదర్శి కె.శేకర్, పి.సుధాకర్‌రెడ్డి, కె.వి.రమణ, ఎస్‌పి భాషా, రెడ్డెప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### 'ఇషా'తో చేసుకున్న ఒప్పందాన్ని బయటపెట్టాలని ఆర్‌టిఐ క్రింద దరఖాస్తు



'ఇషా' విద్యకు సంబంధించి గత సంవత్సరం ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ప్రవేశపెట్టిన, ఆ సంస్థ ప్రతినిధులతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని బయటపెట్టాలని యుటియఫ్ చిత్తూరు జిల్లాశాఖ పక్షాన జిల్లా ప్రధానకార్యదర్శి జి.వి.రమణ సమాచార హక్కు చట్టం క్రింద దరఖాస్తు చేశారు.

## అనంతపురం జిల్లా

### కెజిబివీ ఉద్యోగులకు వేసవి నిధుల నుంచి మినహాయింపు ఇవ్వాలి



వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని కెజిబివీ పాఠశాలల్లో పని చేస్తున్న ఉద్యోగులకు వేసవి విధుల నుంచి మినహాయింపు నివ్వాలని ఎస్ఎస్ఏ ఉద్యోగుల జెఏసి జిల్లా చైర్మన్ కె.విజయ్ ఆధ్వర్యంలో ఎస్ఎస్ఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

ఈ ధర్నా వద్దకు వచ్చిన యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి. రమణయ్యలు మాట్లాడుతూ ఉద్యోగులు ఎంతో కష్టపడి మంచి ఫలితాలు సాధించారు. వేసవిలో కొంతమంది తమ చిన్న పిల్లలతో రావలసి ఉంటుంది. అలాగే మే ఆఖరు నుంచి జ్ఞానధారకు హాజరు రావలసి ఉంటుంది. అందువల్ల కనీసం అప్పటివరకైనా మినహాయింపు ఇవ్వాలని కోరారు. ధర్నా శిబిరాన్ని పిఓ వై.రామ చంద్రారెడ్డి సందర్శించి సమస్యను ఎస్‌పిడి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

### విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎస్ఏ పీఓకు వినతి



జిల్లాలోని ఎస్ఎస్ఏలో పెండింగ్‌లో ఉన్న విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్‌జిలాన్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి.రమణయ్యలు డిమాండ్ చేశారు. ఎస్ఎస్ఏ పిఓ కు వినతి పత్రం అందజేశారు. ఉపాధ్యాయులను బోధనేతర పనులకు కేటాయించరాదని, క్లస్టర్ అకడమిక్ కో–ఆర్డినేటర్లను పాఠశాలలకు పంపాలని, తరల్ శిక్షణలో పాల్గొన్న టీచర్లకు సిసిఎల్ ఇవ్వాలని, పాఠశాలల గ్రాంట్లన్నీ సంవత్సరం ప్రారంభంలోనే విడుదల చేయాలని, మరుగుదొడ్ల నిధులు, పారిశుధ్య కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. ఎస్ఎస్ఏ సివిల్ వర్క్స్ నాసిరకంగా ఉంటున్నాయని అటువంటి కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని, బాలికలకు ఉచితంగా నాప్‌కిన్స్ పంపిణీ చేయాలని, కెజిబివి సిబ్బంది డిసెంబర్, జనవరి నెలల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## పశ్చిమగోదావరి జిల్లా

### కలెక్టర్ వైఖరికి నిరసనగా నిరాహారదీక్షలు

**పోడూరు :** ఉపాధ్యాయుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా వాఖ్యలు చేసిన జిల్లా కలెక్టర్ వైఖరిని నిరసిస్తూ మే 15న స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట జెఏసి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరహారదీక్ష నిర్వహించారు. శిబిరాన్ని సందర్శించిన ఎంపిపి వాణి మాట్లాడుతూ ఉపాధ్యాయులపై ఉన్నతాధికారులు కక్షసాధింపు ధోరణిలో వ్యవహరించడం తగదన్నారు. బోధనేతర పనులు అప్పగించడం, ఆన్‌లైన్, బయో మెట్రిక్ నిబంధ నలతో ఉపాధ్యాయులు ప్రతి రోజూ ఎంతో ఒత్తిడిని ఎదుర్కొంటు న్నప్పటికీ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్నారని ప్రశంసిం చారు. ఉపాధ్యాయులకు ఏ కష్టమొచ్చినా తాము అండగా నిలుస్తామని వైయస్ఆర్‌సిపి నేత పెద్దిరాజు భరోసా ఇచ్చారు. ఉపాధ్యాయ జెఏసి నాయకులు ఎంవీ రాజశేఖర్, ఆర్.గోవిందు తదితరులు మాట్లాడుతూ ఉపాధ్యాయులను తరచూ కించపరుస్తూ అనుచిత వాఖ్యలు చేస్తున్న జిల్లా కలెక్టర్‌పై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని ఆయనను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.

నిరాహారదీక్షకు సిపిఎం నాయకులు కడలి సూర్యారావు, మూడే మోజెస్ తదితరులు సంఘీభావం తెలిపారు. స్థానిక తహశీల్దార్ కె.శ్రీరమణికి ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. నిరాహార దీక్షలో యుటియఫ్ మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జెవి రమణ, ఎంవీ రాజశేఖర్, జిల్లా సహాధ్యక్షులు ఏకెవి రామభద్రం, ఆర్.గోవిందు, సిహెచ్.శిరీష కుమారి, కె.రాజశేఖర్, కెవి నరసింహారావు, పి.క్రాంతికుమార్, బి.మాణిక్యాలరావు, చెల్లబోయిన త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

**పాలకొల్లు :** పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరు జిల్లా విద్యాశాఖ సమీక్ష సమావేశంలో ఉపాధ్యాయులను, విద్యాశాఖను కించపరుస్తూ చేసిన అనుచిత వాఖ్యలకు నిరసనగా జిల్లాలోని ఉపాధ్యాయులంతా మండల కేంద్రాల వద్ద ఒక రోజు నిరాహారదీక్షలలో భాగంగా పాలకొల్లు తహశీల్దార్ వారి కార్యాలయం వద్ద పాలకొల్లు పట్టణ, రూరల్ ఉపాధ్యాయులు 100మంది దీక్షలో పాల్గొన్నారు.

యుటియఫ్ సీనియర్ నాయకులు శ్రీరామమూర్తి ఈ దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. యుటియఫ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రామచంద్రం మాట్లాడుతూ కలెక్టరు వైఖరివల్ల రోడ్లపైకి రావలసి వచ్చిందని జిల్లాలోని ఎమ్మెల్యేలకు ఎమ్మెల్సీలకు తెలియజేసినా ఏ విధమైన మార్పులేదు కావున ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని తెలియజేశారు.

యుటియఫ్ జిల్లా కార్యదర్శులు ఎం.వెంకటేశ్వరరావు, సిహెచ్. శిరీష, పూర్వ రాష్ట్ర కార్యదర్శి యస్.జయప్రభ, రాష్ట్ర కౌన్సిలర్ కె. రాజశేఖర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ యలమంచిలి, పోడూరు, పాలకొల్లు టౌన్, పాలకొల్లు రూరల్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.క్రాంతికుమార్, బి.మాణిక్యాలరావు, జె.వెంకటరమణ, ఎం.వి.రాజశేఖర్, పి.రాజశేఖర్, డి.ఏసుబాబు, కె.రాజశేఖర్, పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

1. మున్సిపల్ ఉపాధ్యాయుల అంతరజిల్లా, అంతర మున్సిపల్ మేనేజ్‌మెంట్ బదిలీలు
**జిఓ ఆర్‌టి నం.506 మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, తేది.16.05.2018.**
2. మున్సిపల్ ఉపాధ్యాయుల జిల్లాస్థాయి బదిలీలు
**జిఓ ఆర్‌టి నం.507 మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్; తేది.16.05.2018**
3. 'బడికొస్తా' కార్యక్రమంలో 8,9 తరగతి విద్యార్థినులకు సైకిళ్ళ పంపిణీ
**జిఓ ఆర్‌టి నం.113 విద్య; తేది.28.05.2018**
4. ప్రధానోపాధ్యాయుల, ఎంఇఓల పెన్షన్ ప్రతిపాదనలు డిఇఓ లే పంపించాలి
**ఆర్‌సి నం.134/ఇఎస్‌టిటి-II/2018 సిఎస్‌ఇ; తేది.18.05.2018**
5. ఉపాధ్యాయుల అంతరజిల్లా బదిలీలకు ఉత్తర్వులు
**ఆర్‌సి నం.686/ఇఎస్‌టిటి-III/2018 సిఎస్‌ఇ; తేది.16.05.2018**
6. ఎస్ఎస్ఏ, ఆర్ఎంఎస్ఏ విలీనం చేసి ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష అభియాన్‌గా మార్పు
**మెమో నం. ESE01/12/12, తేది.10.05.2018**
7. వేసవి సెలవులలో బయోమెట్రిక్ వేయాలనే ఉత్తర్వులు
**ఆర్‌సి నం.152 సిఎస్‌ఇ; తేది.21.05.2018**
8. 11వ పిఆర్‌సి ఏర్పాటు
**జిఓ ఎంఎస్ నం.72 జిఏడి; తేది.18.05.2018**
9. 11వ పిఆర్‌సి ఏర్పాటుపై రివిజన్ ఉత్తర్వులు
**జిఓ ఎంఎస్ నం.75 జిఏడి; తేది.28.05.2018**
10. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చిహ్నాల గుర్తింపు
**జిఓఎంఎస్‌నం.59 ఇఎఫ్ఎస్&టి శాఖ; తేది.30.05.2018**
11. డిడిఓల రేషనలైజేషన్
**మెమో నం.20027/1/2018 ఆర్థిక; తేది.06.05.2018**
12. బదిలీలలో రిలీవ్ కాని ఉపాధ్యాయుల రిలీవింగ్ గురించి
**ఆర్‌సి నం.1882/ఇఎస్‌టిటి-III/2017 సిఎస్‌ఇ; తేది.30.05.2018**
13. జ్ఞానధార కార్యక్రమానికి హాజరయ్యే ఉపాధ్యాయుల బయో మెట్రిక్ ద్వారా నమోదు
**ఆర్‌సి నం.152/ఐటిసెల్/2018 సిఎస్‌ఇ; తేది.28.05.2018**
14. జ్ఞానధార ప్రోగ్రామ్ నిర్వహణ - సమగ్ర ఉత్తర్వులు
**జిఓ ఆర్‌టి నం.109 విద్య; తేది.24.05.2018**
15. అంతరజిల్లా బదిలీలకు డిఎస్‌సి-2014 వారు అర్హులు
**ఆర్‌సి నం.686/ఇఎస్‌టిటి-III/2018 సిఎస్‌ఇ; తేది.23.05.2018**
16. జ్ఞానధార కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు ఇఎల్
**ఆర్‌సి నం.21/బిసి& టి/ఎస్ఇఆర్‌టి/2018 ఎస్ఇఆర్‌టి; తేది.22.05.2018**
17. 1-1-2018 నుండి 31-3-2018 వరకు పిఎఫ్ వడ్డీరేటు 7.6%
**జిఓ ఆర్‌టి నం.1204 ఆర్థిక; తేది.22.05.2018**
18. మున్సిపల్ పాఠశాలల్లో జ్ఞానధార కార్యక్రమం
**జిఓ ఆర్‌టి నం.542 మున్సిపల్; తేది.22.05.2018**
19. 2618 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో సమాంతర ఇంగ్లీష్ మీడియం ప్రారంభం
**ఆర్‌సి నం.29/ఏ & ఐ/2017 సిఎస్‌ఇ; తేది.16.05.2018**
20. ఎంఇఓల బదిలీలపై మార్గదర్శకాలు
**ఆర్‌సి నం.143/ఇఎస్‌టిటి-II/2017 సిఎస్‌ఇ; తేది.31.05.2018**

## యునైటెడ్ టీచర్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్

## నూతన పాలకవర్గ సభ్యులు

యునైటెడ్ టీచర్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, పెదంబరుపేట, రంగారెడ్డి జిల్లా నూతన పాలకవర్గ సభ్యులుగా 14-05-2018న శ్రీమతి యల్. శారదాంబ, ఉప రిజిస్ట్రారు కో ఆపరేటివ్ సొసైటీలు మంచాల రంగారెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ క్రింది వారు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడినారు.

| | | |
|---|---|---|
| అధ్యక్షులు | :: | శ్రీ ఆర్. నరసింహాచారి 9490807975 |
| కార్యదర్శి | :: | శ్రీ ఎన్. రమణయ్య శాస్త్రి 8519882302 |
| ట్రెజరర్ | :: | శ్రీ యస్. వెంకటేశ్వరరాజు 9985013122 |
| ఉపాధ్యక్షులు | :: | శ్రీ డి.మస్తాన్‌రావు |
| డైరెక్టర్లు | :: | 1. శ్రీమతి యం. సంయుక్త<br>2. శ్రీమతి ఆర్ లక్ష్మీదేవి |

సొసైటీకి సంబంధించిన వివరాల కొరకు పై కనబరచిన ఫోనునంబర్ల వారిని సంప్రదించవలసినదిగా కోరుచున్నాము.

**ఆర్.నరసింహాచారి**
అధ్యక్షులు



యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం


ఫ్యాప్టో రాష్ట్ర కార్యవర్గ సమావేశం


శ్రీకాకుళం జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం

## జిల్లా స్థాయి శిక్షణా తరగతులు



ప్రకాశం జిల్లా అద్దంకిలో



పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో




గుంటూరు జిల్లా నర్సారావుపేటలో



విశాఖ జిల్లాలో



కృష్ణా జిల్లా విజయవాడలో


ప్రకాశం జిల్లా కారంచేడు (మం), శ్రీ ఏ.ఎల్.కె.యర్. ప్రసాద్, లక్ష్మి దేవి ద్వితీయ కుమార్తె భారతి & నవీన్ వివాహ కానుకగా రాష్ట్ర కేంద్రానికి విరాళం రూ.2000/-


తూర్పుగోదావరి జిల్లా ఐక్యఉపాధ్యాయ పత్రిక కన్వీనర్ శ్రీ ఐ.ప్రసాద్‌రావు కుమార్తె యివ్వల శాంతి & అనిల్ కుమార్‌ల వివాహ సందర్భంగా అందరికీ నూతన విద్యా సంవత్సర శుభాకాంక్షలు

RNI No.25433/75 IKYA UPADHYAYA Dt. of Pub: 07/06/2018 Dt. of Posting 11,12/06/2018 No.of Pages : 36 Lience No. D/VJ/159/2018-20




కర్నూలులో

## ఫ్యాప్టో ధర్నాలు


నెల్లూరులో



గుంటూరులో


అనంతపురంలో కెజిబివి టీచర్ల పోరాటానికి మద్దతుగా


విజయనగరంలో పిఎఫ్ సమస్యలపై జెడ్‌పి సిఇఓతో ప్రాతినిధ్యం


చిత్తూరులో పిఎఫ్ సమస్యలపై డిటిఓతో ప్రాతినిధ్యం


కడపలో పిఎఫ్ సమస్యలపై డిటిఓతో ప్రాతినిధ్యం


తూ॥గో॥లో పిఎఫ్ సమస్యలపై ధర్నా




ప్రకాశంలో పిఎఫ్ సమస్యలపై ర్యాలీ



ప॥గో॥లో పిఎఫ్ సమస్యలపై ధర్నా


గుంటూరులో పిఎఫ్ సమస్యలపై ధర్నా


తూ॥గో॥ జిల్లాలో డిపార్ట్‌మెంట్ టెస్ట్ శిక్షణ


శ్రీకాకుళంలో పిఎఫ్ సమస్యలపై డిటిఓతో ప్రాతినిధ్యం

To

______________________________

______________________________

______________________________

______________________________

Published by P.BABU REDDY on behalf of A.P.United Teachers' Federation from Chennupati Bhavan, D.No.27-31-11, Palaparthivari Veedhi, Near Raghavaiah Park, Vijayawada - 520002
Printed at Prajasakti Daily Printing Press, Vijayawada. Chief Editor : T.S.L.N.Malleswara Rao